







రాష్ట్ర విద్యాపరిశోధన, శిక్షణాసంస్థ
తెలంగాణ, హైదరాబాదు.



# వెన్నెల - 3
# తెలుగు వాచకం
## ఎనిమిదో తరగతి
(ద్వితీయ భాష)

Free



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రచురణ, హైదరాబాదు

SCERT TELANGANA

తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ

# విద్యార్థులకు సూచనలు

- విద్యార్థులారా! ఎనిమిదో తరగతి ద్వితీయభాష తెలుగువాచకంలో ఎనిమిది పాఠాలు ఉన్నాయి. వాటితోపాటు సంసిద్ధతా పాఠాలు 1-6 ఉన్నాయి. ఈ సంసిద్ధతా పాఠాలు కింది తరగతిలో మీరు నేర్చుకొన్న వర్ణమాల, గుణింతాలు, ఒత్తులు ఆధారంగా పునరభ్యసనం కలిగించేలా ఉన్నాయి. వాటిని తప్పకుండా చేయాలి.
- ప్రతి పాఠం **'చదవండి - ఆలోచించి చెప్పండి'** లేదా **'బొమ్మను చూడండి - ఆలోచించి చెప్పండి'** అనే అంశంతో మొదలవుతుంది. ఈ ప్రశ్నల ఆధారంగా తరగతి గదిలో చర్చించడంలో పాల్గొనాలి.
- పాఠ్యాంశ ఉద్దేశం, పాఠ్యభాగ వివరాలు, కవి పరిచయంలోని వివరాలు చదివి అర్థం చేసుకోవాలి.
- **'విద్యార్థులకు సూచనలు'** అనే గడిలోని అంశాలను చదువండి. వాటి ప్రకారం చేయాలి. అట్లాగే పదాలకు అర్థాలు పుస్తకం చివర ఉన్న పదవిజ్ఞానం / నిఘంటువును చూసి తెలుసుకొండి.
- మీ ఉపాధ్యాయులు పాఠంలోని విషయాన్ని మూడు లేదా నాలుగు రోజులు బోధిస్తారు. ఇందుకనుగుణంగా పాఠాన్ని విభజించి రోమన్ అంకెలలో (I, II, III) సూచించారు.
- పాఠం తరువాత **'ఇవిచేయండి'** అనే పేరుతో అభ్యాసాలున్నాయి. ఇవి **'వినడం - ఆలోచించి మాట్లాడడం', 'ధారాళంగా చదువడం - అర్థం చేసుకోవడం', 'స్వీయరచన', 'సృజనాత్మకత / ప్రశంస', 'పదజాలం', 'వ్యాకరణాంశాలు', 'భాషాకార్యకలాపాలు / ప్రాజెక్టుపని'** అనేపేరుతో ఉన్నాయి. వీటిలోని ప్రశ్నలకు సమాధానాలు మీరే సొంతంగా ఆలోచించి రాయాలి. ఎట్టి పరిస్థితుల్లో గైళ్ళు, స్టడీమెటీరియళ్ళు, క్వశ్చన్ బ్యాంకులు, మీ స్నేహితుల నోటు బుక్కులలో చూసి రాయకూడదు.
- **'వినడం - ఆలోచించి మాట్లాడడం', 'ధారాళంగా చదువడం - అర్థం చేసుకోవడం'** లోని అభ్యాసాలు మీలో మాట్లాడే సామర్థ్యాన్ని, చదివి అర్థంచేసుకొనే సామర్థ్యాన్ని పెంపొందించడం కోసం ఉద్దేశించినవి. వీటిలో అపరిచిత గద్యాన్ని చదివి ప్రశ్నలకు జవాబులు రాయడంతో పాటు పాఠాన్ని చదివి అర్థం చేసుకోవడానికి అవసరమైన అభ్యాసాలుంటాయి. వీటిని మీరు చదివి ఆకళింపుచేసుకొని సొంతంగా రాయండి.
- **'స్వీయరచన', 'సృజనాత్మకత / ప్రశంస'** అనే అభ్యాసాల్లో ఆలోచించి రాసేలా ప్రశ్నలుంటాయి. అట్లే సృజనాత్మక వ్యక్తీకరణలో ఇచ్చిన అంశాలను సొంతంగా రాయడానికి ప్రయత్నం చేయండి. వీటి గురించి రాయడానికి తరగతిలో మీ ఉపాధ్యాయునితో చర్చించండి.
- **'పదజాలం', 'వ్యాకరణాంశాలు'**లలో ఇచ్చిన పదజాలం అభ్యాసాలను చేయడానికి నిఘంటువును, పుస్తకం చివర ఇచ్చిన పదవిజ్ఞానం అనే అంశాలను ఉపయోగించుకొండి. వ్యాకరణాంశాలలో ఇచ్చిన ఉదాహరణలు చదివి అర్థంచేసుకోవాలి.
- ప్రతి పాఠంలో ఇచ్చిన ప్రాజెక్టు పనులను మీరే సొంతంగా చేయండి. ఇందుకోసం పాఠశాల గ్రంథాలయానికి వెళ్ళడం, పుస్తకాలు చదువడం అలవాటు చేసుకోవాలి. ఇందుకోసం ఎట్లా చేయాలో మీ ఉపాధ్యాయుణ్ణి అడిగి తెలుసుకొండి.
- పరీక్షల్లో ప్రశ్నలు పుస్తకంలోనివి ఉన్నవి ఉన్నట్లుగా రావు. ఈ స్వభావమున్న ప్రశ్నలు వస్తాయి. కాబట్టి ప్రతి పాఠంలో ఇచ్చిన ప్రశ్నలకు మీరే సొంతంగా జవాబులు రాయడం అభ్యాసం చేస్తేనే పరీక్షల్లో బాగా రాయగలుగుతారు. అలా కాకుండా పుస్తకంలోని వాటిని బట్టీపట్టడం, చూసిరాయడం అలవాటు చేసుకుంటే ఇబ్బంది పడుతారు.
- ఈ పుస్తకం ద్వారా మీరు సాధించాల్సిన సామర్థ్యాలగురించి వివరాలు ఉన్నాయి. ఈ విద్యా సంవత్సరం పూర్తయేసరికి మీరు ఏమేమి సాధించాలో వివరాలు ఉన్నాయి. వాటిని చదువండి. ఎప్పటికప్పుడు పాఠాలు పూర్తయిన కొద్దీ వాటి ఆధారంగా మీరు ఏమేమి చేయాలో తెలుసుకొండి.
- ఒక పాఠానికి సుమారు 12 పీరియళ్ళు అవసరమవుతాయి. పాఠం ముందున్న విషయాలతోపాటు పాఠంలోని విషయాలను బోధించడానికి సుమారు 5 పీరియళ్ళు అవసరమౌతాయి. ఒక్కొక్క అభ్యాసాన్ని సుమారు 1 పీరియడ్ చొప్పున బోధిస్తారు. కాబట్టి అభ్యాసాలు బోధిస్తున్నప్పుడు జాగ్రత్తగా విని పాఠశాలలోనే అభ్యాసం చేయండి.
- మీరు మౌనంగా వింటే సరిపోదు. తప్పనిసరిగా అర్థంకాని విషయాల గురించి ఎప్పటికప్పుడు ఉపాధ్యాయులను అడుగండి, ప్రశ్నించండి. మీ భాషా సామర్థ్యాలను అభివృద్ధి పరచుకొండి.

# సేవారంగంలో తెలంగాణ మహిళలు

**1. సంగెం లక్ష్మీబాయి :**



ఘట్‌కేసర్ సమీపంలోని ఒక గ్రామంలో 1911, జూలై 27 తేదీన జన్మించిన సంగెం లక్ష్మీబాయి భారత స్వాతంత్ర్య సమర యోధురాలు. మద్రాసులో వివిధ విద్యా సంస్థలలో విద్యను అభ్యసించిన తరువాత హైదరాబాద్‌కు వచ్చి రెడ్డి మహిళా కళాశాల హాస్టల్ బాధ్యతలు చూసుకుంటూనే స్వాతంత్ర్య ఉద్యమంలో చురుగ్గా పాల్గొంది. చాలామంది మహిళలను పాల్గొనేలా ప్రేరేపించింది. సైమన్ కమిషన్‌కు వ్యతిరేకంగా పోరాటం చేసి, ఉప్పుసత్యాగ్రహంలో పాల్గొని ఒక సంవత్సరంపాటు జైలు శిక్ష అనుభవించింది. 1952లో జరిగిన మొదటి సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర శాసనసభ సభ్యురాలిగా ఎన్నికయి 1954 నుండి 56 వరకు విద్యాశాఖ మంత్రిగా పనిచేసింది. 1957 నుండి 1972 వరకు మెదక్ లోక్‌సభ సభ్యురాలిగా పనిచేసింది. జీవితాంతం మహిళల, బాలికల సంక్షేమం కోసం పాటుపడింది. సంతోష్‌నగర్ చౌరస్తాలో రెండెకరాల స్థలంలో ఉన్న తన స్వంత ఇంటిలో మహిళలు, అనాధ బాలికల కోసం ఇందిరా సేవాసదన్ (ఇప్పటి ఐ.ఎస్.సదన్)ను తన స్నేహితులతో కలిసి స్థాపించింది. తెలంగాణలో వినోభాబావే చేసిన తొలి పాదయాత్రలో పాల్గొనడమే కాకుండా చాలా సంఘాలలో వివిధ అత్యున్నత పదవులను నిర్వహించి జీవితాంతం మహిళల, బాలికల అభ్యున్నతి కోసం పాల్పడిన సంగెం లక్ష్మీబాయి 1979, జూన్ 3 తేదిన మరణించింది.

**2. సరోజినీ నాయుడు :**



సరోజినీ నాయుడు 1879 సంవత్సరం ఫిబ్రవరి 13న హైదరాబాద్‌లో జన్మించింది. 1915లో ఈమెకు మహాత్మగాంధితో పరిచయం ఏర్పడింది. 1930లో గాంధీ పిలుపునందుకొని ఉప్పుసత్యాగ్రహంలో పాల్గొని ఎరవాడ జైలులో శిక్ష అనుభవించింది. ఈమె ఆంగ్లంలో ఎన్నో కవితలు రచించి కవయిత్రిగా మంచి పేరు సంపాదించింది. అంతేగాక "భారతకోకిల" (నైటింగేల్ ఆఫ్ ఇండియా) అనే ప్రసిద్ధి పొందింది. గాంధీజీ పరిచయం అనంతరం భారతదేశం అంతటా పర్యటించి యువజన సంక్షేమం గురించి, శ్రమ సౌందర్యం గురించి, మహిళా విమోచనం గురించి ఉత్తేజపూరితమైన ఉపన్యాసాలు ఇచ్చి ప్రజలలో చైతన్యం తీసుకువచ్చింది. స్వాతంత్ర్యోద్యమ పోరాటంలో కూడా ఈమె సేవలు అజరామరం. దేశానికి స్వాతంత్ర్యం లభించిన తర్వాత దేశంలోనే మొట్టమొదటి మహిళా గవర్నరుగా ఉత్తర ప్రదేశ్‌కు నియమించారు. గవర్నరు పదవిలో ఉండగానే 1950, మార్చి 2న కన్నుమూసింది. లక్నోలో ఆమె జ్ఞాపకార్థం ఒక స్మారకచిహ్నాన్ని నిర్మించారు.

**3. సుమిత్రాదేవి :**

1918, అక్టోబరు 9వ తేదీన సుమిత్రాదేవి జన్మించింది. సుమిత్రాదేవి ఆర్యయువజన పాఠశాల, జగజ్జీవన్ పాఠశాలను స్థాపించారు. 1942లో రాష్ట్ర కాంగ్రెసు సభ్యురాలయ్యారు. 1946లో నిజాం రాష్ట్ర నిమ్నజాతి మహాసభాధ్యక్షురాలిగా ఎన్నికై దళిత సంఘంలో ఎనలేని కృషి చేశారు. హరిజనులకు ఇళ్ళు కట్టించింది. వారి దాహార్తిని తీర్చడంకోసం అనేక బావులు, చెరువులు తవ్వించింది. దళితులకు భూమితోపాటు ఎడ్లను కూడా పంచిన సమర్థ నాయకురాలు ఆమె.

"నాకెక్కువ చదువురాదు. కాని దళిత జాతుల పిల్లలకందరికీ విద్య రావాలని నా ఆకాంక్ష" అని ఎప్పుడూ అంటూ ఉండేది. సుమిత్రాదేవి నాలుగు సార్లు శాసనసభకు ఎదురులేకుండా ఎన్నికయ్యారు. ఆమె పేరు వినగానే దళితవర్గాలు "మా తల్లి సల్లగుంటే మాకు బుక్కెడు బువ్వ దొరుకుద్ది. తలదాచుకుంటానికో గుడిసే యిస్తది. దున్నుకుంటానికి చేరెడు భూమిప్పిస్తది." అంటూ చేతులు జోడిస్తారు. సుమిత్రాదేవి దళితవర్గాల పాలిటి కల్పతరువు. నారీ లోకానికి ఆదర్శప్రాయురాలు.

SCERT TELANGANA

# వెన్నెల - 3

## తెలుగు వాచకం (ద్వితీయభాష)

## ఎనిమిదో తరగతి

### సంపాదకమండలి

**ఆచార్య ఎన్.గోపి,** పూర్వ ఉపకులపతి, తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాదు.

**ఆచార్య బన్న అయిలయ్య,** అధ్యక్షులు, తెలుగుశాఖ, కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్ జిల్లా.

**డా॥ దహగాం సాంబమూర్తి,** విశ్రాంత ప్రధానాచార్యుడు, ఉపాధ్యాయ విద్యా కళాశాల, వరంగల్.

**డా॥ ఎస్. రఘు,** అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలుగుశాఖ, ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాద్.

**దేశపతి శ్రీనివాస్,** కవి, గాయకుడు, ప్రత్యేకాధికారి, ముఖ్యమంత్రి కార్యాలయం, హైదరాబాద్, తెలంగాణ.

### సమన్వయం, విషయనిపుణులు

**డా॥ ఎం.రమాదేవి**
ఉపన్యాసకులు,
భాషావిభాగం, ఎస్.సి.ఇ.ఆర్.టి.,
హైదరాబాద్, తెలంగాణ.

**సువర్ణ వినాయక్,**
ప్రధానోపాధ్యాయుడు, తెలుగు పాఠ్యపుస్తక కో-ఆర్డినేటర్,
ప్రా.పా., కన్నాల, మంథని (మం),
కరీంనగర్ జిల్లా.

**చిత్రాలు, ముఖచిత్రం :** 1) **కూరెళ్ల శ్రీనివాస్,** ప్రధానోపాధ్యాయుడు, జి.ప.ఉ.పా. కుర్మేడు, నల్లగొండ జిల్లా.
2) **కూరెళ్ల రాఘవాచారి,** డ్రాయింగ్ మాస్టర్, జి.ప.ఉ.పా., మల్కాపూర్, చౌటుప్పల్ (మం), నల్లగొండ జిల్లా.

### పాఠ్యపుస్తక ప్రచురణ సమితి

**ఎస్. జగన్నాథ రెడ్డి**
సంచాలకులు,
రాష్ట్ర విద్యాపరిశోధన, శిక్షణాసంస్థ,
తెలంగాణ, హైదరాబాద్.

**కె. కృష్ణమోహన్ రావు**
ప్రొఫెసర్, విద్యాప్రణాళిక,
పాఠ్యపుస్తక విభాగం,
రాష్ట్ర విద్యాపరిశోధన, శిక్షణాసంస్థ,
తెలంగాణ, హైదరాబాద్.

**బి. సుధాకర్**
సంచాలకులు,
ప్రభుత్వ పాఠ్యపుస్తక ముద్రణాలయం
తెలంగాణ, హైదరాబాద్.

విద్యవల్ల ఎదగాలి
వినయంతో మెలగాలి

చట్టాలను గౌరవించాలి
హక్కులను పొందాలి

"నా తెలంగాణ కోటి రత్నాల వీణ"

**తెలంగాణ ప్రభుత్వ ప్రచురణ, హైదరాబాద్**



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

© Government of Telangana, Hyderabad

*First Published 2016*
*New Impression 2017, 2018, 2019*

**All rights reserved**

No part of this publication may be reproduced, stored in a retrieval system, or transmitted, in any form or by any means without the prior permission in writing of the publisher, nor be otherwise circulated in any form of binding or cover other than that in which it is published and without a similar condition including this condition being imposed on the subsequent purchaser.

The copy right holder of this book is the Director of School Education, Hyderabad, Telangana.

This Book has been printed on 70 G.S.M. Maplitho
Title Page 200 G.S.M. White Art Card

తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

*Printed in India*
at the Telangana Govt.Text Book Press,
Mint Compound, Hyderabad,
Telangana.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

# ముందుమాట

ఆలోచించడం, వ్యక్తీకరించడం అనే ప్రధాన ఉద్దేశాలతో భాషావాచకాల రూపకల్పన జరిగింది. ప్రాథమిక స్థాయి నుండి మాతృభాషను ఎలిమెంటరీ స్థాయి నుండి ద్వితీయభాషను అభ్యసించడాన్ని త్రిభాషాసూత్రం నిర్దేశిస్తున్నది. ద్వితీయభాషగా తెలుగులో పిల్లలు చదవడం, రాయడం అనే ప్రాథమిక సామర్థ్యాలతోపాటు భాషగురించిన ప్రాథమిక అవగాహనతో ఎనిమిదో తరగతిలోకి ప్రవేశిస్తారు. ఈ తరగతి పూర్తయ్యేసరికి విద్యార్థుల్లో విన్నదాన్ని గురించి, చదివినదాన్ని గురించి ఆలోచించి ప్రతిస్పందించడం వంటి సామర్థ్యాలు వృద్ధిచెందాలి. వ్యవహారంలో ఉన్న మౌఖిక, లిఖిత భాషారూపాలను / ప్రక్రియలను అర్థంచేసుకొని సందర్భోచితంగా వినియోగించగలగాలి. తెలుగు సాహిత్యంపట్ల ఆసక్తిని పెంచుకొని, తెలుగు భాషా సౌందర్యాన్ని శైలిని, కవులను, రచయితలను అభినందించగలగాలి. పఠనం ఒక అలవాటుగా మార్చుకొని ఉన్నత వ్యక్తిత్వాన్ని, వైఖరులను పెంపొందించుకోవాలి. 2014 జూన్ 2వ తేదీన తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించింది. తెలంగాణలోని సాహిత్యం, చరిత్ర, సంస్కృతి ప్రతిబింబించేలా పాఠ్యపుస్తకాలను మార్చాల్సిన అవసరం ఏర్పడింది. వీటిని దృష్టిలో పెట్టుకొని ఈ ద్వితీయ భాషా వాచకాన్ని రూపొందించారు.

పాఠ్యపుస్తకం జ్ఞానపరిధిని విస్తృతపరచాలి. అందుకోసమే ఇందులో ప్రాచీన, ఆధునిక సాహిత్యాల నుండి పాఠ్యాంశాలను ఎంపిక చేశారు. విద్యార్థుల్లో భాషా సామర్థ్యాలు, విశ్లేషణాత్మక ధోరణి, సృజనాత్మకత విభిన్న రీతుల్లో వ్యక్తీకరణ సామర్థ్యం పెంపొందించడానికి వీలుగా నూతన పాఠ్యపుస్తకాన్ని రూపొందించారు. దేశభక్తి, ఇతిహాసకథ, నైతిక విలువలు, పర్యావరణం, స్త్రీ గౌరవం, మానవతా విలువలు, జీవన విలువలు మొదలైన ఇతివృత్తాల ఆధారంగా పాఠ్యాంశాలను ఎంపికచేశారు. పాఠ్యాంశాలు గేయం, కథ, పద్యం, లేఖ, వచనకవిత, సంభాషణ, గేయకథ మొదలైన ప్రక్రియల్లో ఉన్నాయి.

ప్రతి పాఠంలో సామర్థ్యాల సాధనకనుగుణంగా **'ఇవి చేయండి'** శీర్షికతో అభ్యాసాలున్నాయి. ఇవి ఆలోచించడం, ప్రతిస్పందించడం, అభిప్రాయాలు చెప్పడం, బహుకోణాల్లో విశ్లేషించడం, విభిన్న రీతుల్లో ఆలోచించడం, సకారణంగా వివరించడం, అన్వయించడం, సృజనాత్మకంగా, ప్రశంసాత్మకంగా వ్యక్తీకరించే స్వభావాన్ని కలిగి ఉన్నాయి. వ్యాకరణాంశాల్ని సులభంగా అర్థంచేసుకోడానికి వీలుగా ఉదాహరణలతో వివరణాత్మకంగా పొందుపరిచారు. విద్యార్థులు పాఠ్యపుస్తక పరిధిని దాటి నేర్చుకోవడంకోసం ప్రాజెక్టుపనులు చేర్చారు. పాఠంలోని విషయాన్ని అర్థంచేసుకోవడానికి సందర్భోచితంగా పదాల అర్థాలు తెలుసుకోవడానికి పాఠ్యపుస్తకం చివర **'పదవిజ్ఞానం'** పేరుతో నిఘంటువును చేర్చారు.

ఉపాధ్యాయులు సోపానక్రమం ప్రకారం పాఠ్యబోధన జరపడానికి వీలుగా పాఠంలోని విషయాలను కూర్చారు. గద్య, పద్య పాఠాలు వేర్వేరుగా ఇవ్వకుండా పాఠాల స్వభావం, నిడివి ఆధారంగా వరుస క్రమంలో అమర్చారు. భాషోపాధ్యాయులు పాఠ్యాంశం ముందున్న అంశాలతో బోధనాభ్యసన ప్రక్రియలు ప్రారంభించి తర్వాత పాఠంలోని విషయాన్ని చర్చలు, ప్రతిచర్చల ద్వారా అవగాహన కల్పించాలి. పాఠ్యాంశంలోని జాతీయాలు, పదబంధాలు, ముఖ్యమైన సందేశాత్మక వాక్యాలు, సంఘటనల గురించి లోతైన చర్చద్వారా అవగాహన కల్పించాలి. విమర్శనాత్మక దృక్పథాన్ని పెంపొందింపజేయాలి. తరువాత **'ఇవి చేయండి'**లోని అభ్యాసాలపై సాధన చేయించాలి. భాషాసామర్థ్యాల సాధనలో పాఠ్యపుస్తకం ఉపాధ్యాయుడికి ఒక సహకారి మాత్రమే. పరామర్శ గ్రంథాలను, పాఠశాల గ్రంథాలయాన్ని తాను వినియోగించుకుంటూ విద్యార్థులు వినియోగించుకునేలా భాషావాతావరణాన్ని కల్పించాలి.

ఈ వాచకం రూపకల్పనలో పాల్గొన్న సంపాదకమండలి సభ్యులు, విషయనిపుణులు, ఉపాధ్యాయులు, చిత్రకారులతోపాటు, సలహాలు, సూచనలు అందజేసిన వారందరికీ ధన్యవాదాలు. ఈ వాచకం విద్యార్థుల్లో భాషాభిరుచికి, సాహిత్యాభిలాషకు, భాషాసామర్థ్యాల సాధనకు దోహదపడి ఉత్తమ వైఖరి కల్గిన వ్యక్తులుగా ఎదగడానికి తోడ్పడుతుందని ఆశిస్తున్నాం.

తేది : 30-04-2016
స్థలం : హైదరాబాద్.

**సంచాలకులు**
రాష్ట్ర విద్యాపరిశోధన, శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాద్.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

## ఉపాధ్యాయులకు సూచనలు

- ఈ వాచకాన్ని సమర్థంగా వినియోగించడానికి **"ముందుమాట, పాఠ్యపుస్తకం ద్వారా సాధించాల్సిన సామర్థ్యాలను"** తప్పనిసరిగా చదవాలి.
- సంసిద్ధతా పాఠాలు 1-6, పిల్లలకు వర్ణమాల, గుణింతాలు, ఒత్తులు, వాక్యనిర్మాణం వంటి వాటిని పునరభ్యసనం కల్పించడానికి ఇవ్వబడ్డాయి. వాటిని తప్పకుండా విద్యార్థులతో చేయించండి.
- **'విద్యార్థులకు సూచనలను'** ముందుగా మీరు చదవండి. వాటిని మీ విద్యార్థులతో చదివించండి. వారికి అవి అర్థమైనాయో లేదో పరిశీలించండి.
- ఈ వాచకాన్ని 105 కాలాంశాలను దృష్టిలో పెట్టుకొని రూపొందించారు.
- సగటున ఒక్కొక్క పాఠానికి 12 కాలాంశాలు అవసరమవుతాయి.
- వీటిలో 'చదువండి - ఆలోచించండి, నేపథ్యం / ఉద్దేశం, కవిపరిచయం, విద్యార్థులకు సూచనల్లో ఇచ్చిన అర్థసంగ్రహణ కృత్యాల'కు కలిపి రెండు కాలాంశాలను వినియోగించుకోవాలి.
- పాఠ్యాంశ విషయంపై చర్చించి అవగాహన కల్పించడానికి పాఠంలోని విషయం నిడివిని బట్టి 2 నుండి 3 కాలాంశాల వరకు కేటాయించుకోవాలి.
- **'ఇవిచేయండి'**లో ఇచ్చిన అభ్యాసాలకు మిగతా 5 కాలాంశాలను వినియోగించాలి.
- పాఠం ప్రారంభంలో ఇచ్చిన **'చదవండి - ఆలోచించి చెప్పండి'** అనే అంశాలు ఉన్ముఖీకరణకు సంబంధించినవి. వీటిని పూర్తి తరగతి కృత్యంగా నిర్వహించాలి.
- పాఠం ఉద్దేశం / నేపథ్యం, పాఠ్యభాగ వివరాలు, కవిపరిచయంలోని అంశాలను విద్యార్థులతో చదివించి చర్చించాలి.
- **'విద్యార్థులకు సూచనలు'**లోని అర్థ సంగ్రహణ కృత్యాలను వ్యక్తిగత కృత్యాలుగా నిర్వహించాలి. ఇందుకోసం తరగతి గదిలో తప్పనిసరిగా నిఘంటువులను అందుబాటులో ఉంచాలి.
- పాఠంలోని విషయం పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించడానికి చర్చాపద్ధతి, ప్రశ్నోత్తర పద్ధతి, కథాకథనం, ప్రదర్శనా పద్ధతి, నాటకీకరణ వంటి పద్ధతులను ఆయాపాఠాల స్వభావాన్నిబట్టి ఉపయోగించాలి.
- పాఠం బోధించడమంటే విషయాన్ని వివరించడం మాత్రమే కాదు. దాంట్లోని విలువలను, కవి హృదయాన్ని, అంతరార్థాన్ని విద్యార్థులు అర్థం చేసుకొనేలా చూడాలి. ఇందుకోసం ఆలోచింపజేసే ప్రశ్నలు అడగాలి. పదబంధాలు, జాతీయాలు, ఆలోచనాత్మక, సందేశాత్మక వాక్యాలపట్ల చర్చద్వారా, ప్రశ్నించడం ద్వారా విద్యార్థులే అవగాహన పొందేలా చేయాలి. విద్యార్థుల అభిప్రాయాలను చెప్పించడం, సమకాలీన అంశాలతో అన్వయించడం, బహుకోణాల్లో విశ్లేషించడం వంటివి చేయాలి.
- **'ఇవిచేయండి'**లోని అభ్యాసాలు విద్యార్థుల భాషా సామర్థ్యాలను పెంపొందించడానికి ఉద్దేశించినవి. వీటిని విద్యార్థులే సొంతంగా చేసేలా చూడాలి.
- ఒక్కొక్క అభ్యాసానికి ఒక కాలాంశం చొప్పున కేటాయించారు. కాబట్టి ఆయా కాలాంశాలలో విద్యార్థులు వాటిని ఎలా రాయాలో అవగాహన కల్పించాలి. విద్యార్థులు రాసిన అంశాలను పరిశీలించి సరిదిద్దాలి.
- పదో తరగతి వార్షిక పరీక్షలు బోర్డు పరీక్ష కాబట్టి **విద్యార్థులు సొంతంగా రాయడాన్ని ప్రోత్సహించాలి. ఎట్టి పరిస్థితుల్లో గైడ్లు, స్టడీమెటీరియల్స్, ప్రశ్నల బ్యాంకులు వంటివి చూసి రాయడాన్ని పూర్తిగా నిరోధించాలి.** ఎందుకంటే పరీక్షల్లో పుస్తకంలోని ప్రశ్నలు ఉన్నవి ఉన్నట్లుగానే రావు. ఇలాంటి స్వభావం కలిగిన ప్రశ్నలు వస్తాయి. పాఠంలోని అభ్యాసాలను సొంతంగా రాయగల్గిన విద్యార్థులు మాత్రమే వీటికి సమాధానాలు రాయగల్గుతారు.
- **'వినడం - మాట్లాడడం'** కోసం ఇచ్చిన ప్రశ్నలను పూర్తి తరగతి కృత్యంగా నిర్వహించాలి. **'చదవడం - అర్థం చేసుకోవడాని'**కి ఉద్దేశించిన అభ్యాసాలను వ్యక్తిగత కృత్యంగా నిర్వహించాలి. పాఠం చదివి జవాబులు రాయాల్సిన ప్రశ్నలను ఇంటిపనిగా ఇవ్వాలి.
- స్వీయరచన, సృజనాత్మకత, ప్రశంస సామర్థ్యాలకు సంబంధించిన ప్రశ్నలను పాఠం బోధించేటప్పుడే ఇంటిపనిగా ఇవ్వాలి. వ్యాసరూప సమాధాన ప్రశ్నలకు జవాబులు రాయడానికి పూర్తి తరగతి గదిలో చర్చ నిర్వహించాలి. ఆ తర్వాత వ్యక్తిగతంగా రాయించాలి. వాటిని చదివించాలి. పిల్లలు రాసిన సమాధానాలు విషయం, భావాలు, వాక్యాలు, పదాలు, అక్షరదోషాల పరంగా సరిచేయాలి.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

- సృజనాత్మకతకు సంబంధించిన ప్రశ్నలకు విద్యార్థులు సమాధానాలు రాయడానికి తగిన ఉదాహరణలిచ్చి అవగాహన కల్పించాలి. జట్లలో రాయమనాలి. వీటిని ప్రదర్శింపజేసి చర్చద్వారా సరిదిద్దాలి. ఆ తరవాత వీటిని ఇంటిపనిగా ఇచ్చి వ్యక్తిగతంగా రాయమనాలి.
- ప్రాజెక్టు పనులగురించి ముందుగా సూచనలివ్వాలి. రెండు, మూడు రోజుల సమయం ఇవ్వాలి. తరవాత విద్యార్థులు రాసిన వాటిని సరిదిద్ది ప్రదర్శింపజేయాలి.
- పాఠం పూర్తి కావడమంటే **'కింది బొమ్మను చూడండి'** అనే ఉన్ముఖీకరణ అంశంతో మొదలుకొని పాఠం చివర ఇచ్చిన సూక్తివరకు అన్ని అంశాలను ప్రణాళికాబద్ధంగా నిర్వహించి అవగాహన కల్పించడం. ఇందుకనుగుణంగా ఉపాధ్యాయులు తయారుకావాలి.
- ఇందుకోసం ఉపాధ్యాయులు వార్షిక, పాఠ్య ప్రణాళికలు రూపొందించుకోవాలి.
- వార్షిక ప్రణాళికలో కింది అంశాలుంటాయి.

1) తరగతి　　2) సబ్జెక్టు　　3) అవసరమైన కాలాంశాల సంఖ్య

4) విద్యాసంవత్సరం పూర్తయ్యేసరికి సాధించాల్సిన సామర్థ్యాలు

5) మాసాలవారీగా పాఠాల విభజన

| **మాసం పేరు** | **బోధించే పాఠం** | **అవసరమైన కాలాంశాలు** | **అవసరమైన వనరులు / సామగ్రి** | **నిర్వహించాల్సిన కార్యక్రమాలు / సి.సి.ఇ.** |
|---|---|---|---|---|
| | | | | |

6) ఉపాధ్యాయుడి ప్రతిస్పందనలు　　7) ప్రధానోపాధ్యాయుని సలహాలు, సూచనలు

- ఒక పాఠాన్ని దృష్టిలో పెట్టుకుని పాఠ్యప్రణాళికను కింది విధంగా రూపొందించుకోవాలి.

1) పాఠం పేరు　　2) అవసరమైన కాలాంశాల సంఖ్య　　3) పాఠం ద్వారా సాధించాల్సిన సామర్థ్యాలు

4) కాలాంశాల వారీగా విభజన

| **కాలాంశం సంఖ్య** | **బోధనాంశం** | **బోధన వ్యూహం** | **సామగ్రి** | **మూల్యాంకనం** |
|---|---|---|---|---|
| | | | | |

5) ఉపాధ్యాయుడి తయారీ, అదనపు సమాచారసేకరణ　　6) ఉపాధ్యాయుడి ప్రతిస్పందనలు

- ప్రతికాలాంశంలో భాషాబోధనను కింది సోపానాల ప్రకారం నిర్వహించాలి. అవి–

I. **ఉపోద్ఘాతం** : పలకరింపు, ఉన్ముఖీకరణ, శీర్షికా ప్రకటన, ఉద్దేశం, కవిపరిచయం లేదా పలకరింపు, పునశ్చరణ

II. **పాఠ్యాంశబోధన చర్చ – అవగాహన** : విద్యార్థుల బాహ్య పఠనం, ఉపాధ్యాయులు ఆదర్శ పఠనం, మౌనపఠనం, అర్థసంగ్రహణం, పాఠ్యాంశ విషయంపై చర్చ – అవగాహన, సామర్థ్యాల సాధన.

III. **పిల్లల అవగాహన – పరిశీలన;**　　IV. **మూల్యాంకనం.**

- భాషాబోధనను పాఠ్యపుస్తకాలకే పరిమితం చేయరాదు. పాఠశాల గ్రంథాలయాన్ని, అంతర్జాలాన్ని (ఇంటర్నెట్), మేగజైన్‌లు, వార్తాపత్రికలు, బాలసాహిత్యం వంటివి ఉపయోగించుకునేలా చూడాలి.
- తరగతి గదిలో విద్యార్థులు స్వేచ్ఛగా మాట్లాడడం, ప్రశ్నించే వాతావరణాన్ని కల్పించాలి.
- తరగతి గదిలో భాషావాతావరణాన్ని కల్పించడానికి అవసరమైన నిఘంటువులు, కవుల జీవితచరిత్రలు, దృశ్యశ్రవణ సామగ్రి వంటివి సమకూర్చుకొని వినియోగించాలి.
- పాఠశాలలో భాషాభివృద్ధికి దోహదపడే కార్యకలాపాలు, భాషామేళాలు, భాషోత్సవాలు, బాలకవిసమ్మేళనాలు, వక్తృత్వ, వ్యాసరచన పోటీలు, వార్షికోత్సవాలు వంటివి నిర్వహించాలి.
- విద్యార్థులు రాసిన సృజనాత్మక అంశాలను సంకలనం చేసి తరగతి గదిలో ప్రదర్శించాలి.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

# వందేమాతరం

– బంకించంద్ర ఛటర్జీ

వందేమాతరం, వందేమాతరం
సుజలాం సుఫలాం మలయజ శీతలాం
సస్యశ్యామలాం మాతరం; వందేమాతరం
శుభ్రజ్యోత్స్నా పులకిత యామినీం
పుల్లకుసుమిత ద్రుమదళ శోభినీం
సుహాసినీం సుమధుర భాషిణీం
సుఖదాం వరదాం మాతరం వందేమాతరం.

# జాతీయ గీతం

– రవీంద్రనాథ్ ఠాగూర్

జనగణమన అధినాయక జయహే !
భారత భాగ్య విధాతా !
పంజాబ సింధ్ గుజరాత మరాఠా,
ద్రావిడ ఉత్కళ వంగా !
వింధ్య హిమాచల యమునా గంగా,
ఉచ్ఛల జలధి తరంగా !
తవ శుభనామే జాగే !
తవ శుభ ఆశిష మాగే !
గాహే తవ జయ గాథా !
జనగణ మంగళదాయక జయహే !
భారత భాగ్య విధాతా !
జయహే ! జయహే ! జయహే !
జయ జయ జయ జయహే !

# ప్రతిజ్ఞ

– పైడిమర్రి వేంకట సుబ్బారావు

భారతదేశం నా మాతృభూమి.
భారతీయులందరూ నా సహోదరులు.
నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను.
సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణం.
దీనికి అర్హత పొందడానికి సర్వదా నేను కృషి చేస్తాను.
నా తల్లిదండ్రుల్ని, ఉపాధ్యాయుల్ని, పెద్దలందర్ని గౌరవిస్తాను.
ప్రతివారితోను మర్యాదగా నడుచుకొంటాను.
జంతువులపట్ల దయతో ఉంటాను.
నా దేశంపట్ల, నా ప్రజలపట్ల, సేవానిరతి కలిగి ఉంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను.
వారి శ్రేయోభివృద్ధులే నా ఆనందానికి మూలం.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

# రూపకల్పనలో పాల్గొన్నవారు

**సువర్ణ వినాయక్,** ప్రధానోపాధ్యాయుడు,
ప్రా.పా., కన్నాల, మంథని, కరీంనగర్ జిల్లా.

**కొండు జనార్దన్,** యస్.ఎ. (తెలుగు),
జి.ప.ఉ.పా., పాఠశాల, మంచిర్యాల, ఆదిలాబాదు జిల్లా.

**పల్లెర్ల రామమోహన రావు,** యస్.ఎ., తెలుగు,
జి.ప.ఉ.పా., వేముల, మహబూబ్‌నగర్ జిల్లా.

**చక్రవర్తుల శ్రీనివాస్,** భాషోపాధ్యాయుడు,
జి.ప.ఉ.పా., చర్లపల్లి, పరకాల (మం), వరంగల్ జిల్లా.

**కోట సుకన్య,** ఉపాధ్యాయిని,
జి.పి.యస్., జవహర్ నగర్, ముషీరాబాద్-1, హైదరాబాద్.

**సనా ఫాతిమా,** భాషోపాధ్యాయిని,
ఎం.ఎస్.క్రియేటివ్ స్కూల్, మలక్‌పేట, హైదరాబాదు.

**రంగనాయకి,** భాషోపాధ్యాయిని,
జి.ప.ఉ.పా (ఉర్దూ మీడియం), ఇబ్రహీంపట్నం (మం),
రంగారెడ్డి జిల్లా.

**ఎల్.ఎం.ప్రసాద్,** భాషోపాధ్యాయుడు,
ప్ర.ఉ.పాఠశాల, హిమాయత్ నగర్,
సి.పి.ఎల్., అంబర్‌పేట, హైదరాబాద్.

**కందాడై రంగరాజు,** యస్.ఎ., తెలుగు,
జి.ప.ఉ.పా., రంగాపురం, రంగారెడ్డి జిల్లా.

**మహ్మద్ షరీఫ్,** యస్.ఎ., తెలుగు,
జి.ప.ఉ.పా. ముదిమాణిక్,
మెదక్ జిల్లా.

**బెజ్జారపు వినోద్ కుమార్,** స్కూల్ అసిస్టెంట్,
జెడ్.పి.హెచ్.ఎస్., గాగిల్లాపూర్ బెజ్జంకి, కరీంనగర్.

**వొజ్ఝల శరత్ బాబు,** యస్.ఎ., తెలుగు,
ప్ర.ఉ.పా., రాజ్‌భవన్ పాఠశాల, హైదరాబాదు.

**డా॥ జి.త్రివేణి,** భాషోపాధ్యాయిని,
జి.ప.ఉ.పా., చెన్నూర్, ఆదిలాబాదు.

**గాజుల రవీందర్,** యస్.ఎ., తెలుగు,
ప్ర.ఉ.పా., కార్ఖానగడ్డ, కరీంనగర్.

---

**డి.టి.పి., లే ఔటు & డిజైనింగ్ : ప్రతిమ పాతూరి,** హైదరాబాద్.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

# విద్యాసంవత్సరం పూర్తయ్యేసరికి సాధించాల్సిన సామర్థ్యాలు

## I. వినడం - ఆలోచించి మాట్లాడడం

- గేయాల్ని అభినయంతో పాడగలగాలి.
- విన్న, చదివిన అంశాలను అర్థం చేసుకోవాలి. తమ అభిప్రాయాలను వ్యక్తపరచగలగాలి.
- తమ స్పందనలను చెప్పగలగాలి. కారణాలను వివరించగలగాలి.
- పద్య భావాలు, పాఠ్యభాగ సారాంశాలు, సొంతమాటల్లో చెప్పగలగాలి.

## II. ధారాళంగా చదువడం, అర్థం చేసుకోవడం

- తారుమారైన గేయపాదాలను సరిచేయగలగాలి.
- భావాలకు తగిన పద్యపాదాలను, గేయపాదాలను గుర్తించగలగాలి. శీర్షిక సూచించగలగాలి.
- చదివిన అంశంలోని కీలకాంశాలను, కీలకపదాలను రాయగలగాలి.
- అపరిచిత గద్యం లేదా పద్యాలు చదివి ప్రశ్నలకు జవాబులు రాయగలగాలి. తప్పొప్పులను గుర్తించగలగాలి.
- పాఠంలో చుక్కగుర్తున్న పద్యాలను చదివి, అర్థం చేసుకొని భావాలు రాయగలగాలి.

## III. స్వీయరచన

- వివరిస్తూ, సమర్థిస్తూ రాయగలగాలి.
- తమ అభిప్రాయాలను రాయగలగాలి.
- పాత్రల స్వభావాలను వివరించగలగాలి.

## IV. సృజనాత్మకత / ప్రశంస

- లేఖ, సంభాషణ, సూక్తులు, చిత్రానికి వ్యాఖ్య, వ్యాసం, కథ మొదలైన సృజనాత్మక రూపాలను రాయగలగాలి.

## V. పదజాలం

- పదాలకు అర్థాలు, పర్యాయపదాలను రాయగలగాలి.
- ఇచ్చిన పదాలతో సొంతవాక్యాలు రాయగలగాలి.
- ప్రకృతికి వికృతిపదాలు, వికృతికి ప్రకృతిపదాలను రాయగలగాలి.
- దైనందిన జీవితంలో సందర్భోచితంగా సరైన పదాలను వినియోగించగలగాలి.

## VI. వ్యాకరణాంశాలు

- భాషాభాగాలు, విభక్తులు, కాలాలు, వచనాలు, లింగాలు, కర్త, కర్మ, క్రియలు వంటివి గుర్తించగలగాలి.

## ✶ ప్రాజెక్టుపనులు

- ఇవి వివిధ సామర్థ్యాల సమాహారం, వివిధ సామర్థ్యాలను సందర్భోచితంగా వినియోగించే శక్తిని పిల్లలకు కలిగిస్తాయి. కథలు, గేయాలు, కవితలు, ప్రముఖవ్యక్తుల వివరాలు, పద్యాలు మొదలయినవి సేకరించి నివేదికలు రాసి ప్రదర్శించాలి. పాఠ్యపుస్తకంలో పదజాలం ఆధారంగా బాల నిఘంటువు తయారుచేయాలి.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

# విషయసూచిక

**8వ తరగతి**


| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| | | | పాఠ్యాంశాలు | | | |
| క్ర.సం. | పాఠం పేరు | కవి/రచయిత | ఇతివృత్తం | ప్రక్రియ | మాసం | పుట |
| | సంసిద్ధతా పాఠాలు 1 – 6 | | | | జూన్ | 2 |
| 1. | భారతీయవీరులం | డా॥ దాశరథి కృష్ణమాచార్యులు | దేశభక్తి | గేయం | జూలై | 12 |
| 2. | బాల్యమిత్రులు | డా॥ ఇరివెంటి కృష్ణమూర్తి | ఇతిహాసకథ | కథ | ఆగస్టు | 21 |
| 3. | సూక్తిసుధ | శతకకవులు | నైతికవిలువలు | పద్యం | సెప్టెంబర్ | 31 |
| 4. | చెరువు | – | పర్యావరణం | లేఖ | అక్టోబర్ | 40 |
| 5. | ఆడపిల్ల | చక్రవర్తుల లక్ష్మీనరసమ్మ | స్త్రీ గౌరవం | వచనకవిత | నవంబర్ | 49 |
| 6. | వరహాలవాన | – | మానవతా విలువలు | సంభాషణ | డిసెంబర్ | 58 |
| 7. | సింహం – గాడిద | ఉత్పల సత్యనారాయణాచార్య | జీవన విలువలు | గేయకథ | జనవరి | 67 |
| 8. | రిక్షావాలా | పబ్బరాజు గోపాలరావు | నైతిక విలువలు | కథ | ఫిబ్రవరి | 75 |

పదవిజ్ఞానం - 85-88


SCERT TELANGANA

# సంసిద్ధతా పాఠం-1

## వర్ణమాల

కింది వర్ణమాల పట్టికను చూడండి. అక్షరాలను చదువండి.

### అచ్చులు

అ ఆ ఇ ఈ ఉ ఊ ఋ ౠ ఌ ౡ

ఎ ఏ ఐ ఒ ఓ ఔ ఁ ం ః

### హల్లులు

క ఖ గ ఘ ఙ

చ ౘ ఛ ౙ జ ఝ ఞ

ట ఠ డ ఢ ణ

త థ ద ధ న

ప ఫ బ భ మ

య ర ల వ శ ష స హ ళ క్ష ఱ



**ఇలా చేయండి**

- ఎరుపు రంగులోని అక్షరాలను పలుకండి.
- నీలి రంగులోని అక్షరాలను పలుకండి, ఎరుపు రంగు, గులాబి రంగు అక్షరాల తేడాలను గమనిస్తూ పలుకండి.
- వర్ణమాలతో ఏర్పడే రెండక్షరాలు, మూడక్షరాల పదాలు చెప్పండి. రాయండి.
- వర్ణమాలలోని అక్షరాల ఆధారంగా కింద తెలిపిన విధంగా పదాలు చెప్పండి. రాయండి. ఉదా: కమల జడ, వనజ పలక

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

# సంసిద్ధతా పాఠం-2

## గుణింతాల పట్టిక

| అ | ఆ | ఇ | ఈ | ఉ | ఊ | ఋ | ఎ | ఏ | ఐ | ఒ | ఓ | ఔ | అం | అః |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ✓ | ా | ి | ీ | ు | ూ | ృ | ె | ే | ై | ొ | ో | ౌ | ం | ః |
| క | కా | కి | కీ | కు | కూ | కృ | కె | కే | కై | కొ | కో | కౌ | కం | కః |
| గ | గా | గి | గీ | గు | గూ | గృ | గె | గే | గై | గొ | గో | గౌ | గం | గః |
| చ | చా | చి | చీ | చు | చూ | చృ | చె | చే | చై | చొ | చో | చౌ | చం | చః |
| జ | జా | జి | జీ | జు | జూ | జృ | జె | జే | జై | జొ | జో | జౌ | జం | జః |
| ట | టా | టి | టీ | టు | టూ | టృ | టె | టే | టై | టొ | టో | టౌ | టం | టః |
| డ | డా | డి | డీ | డు | డూ | డృ | డె | డే | డై | డొ | డో | డౌ | డం | డః |
| ణ | ణా | ణి | ణీ | ణు | ణూ | ణృ | ణె | ణే | ణై | ణొ | ణో | ణౌ | ణం | ణః |
| త | తా | తి | తీ | తు | తూ | తృ | తె | తే | తై | తొ | తో | తౌ | తం | తః |
| ద | దా | ది | దీ | దు | దూ | దృ | దె | దే | దై | దొ | దో | దౌ | దం | దః |
| న | నా | ని | నీ | ను | నూ | నృ | నె | నే | నై | నొ | నో | నౌ | నం | నః |
| ప | పా | పి | పీ | పు | పూ | పృ | పె | పే | పై | పొ | పో | పౌ | పం | పః |
| బ | బా | బి | బీ | బు | బూ | బృ | బె | బే | బై | బొ | బో | బౌ | బం | బః |
| మ | మా | మి | మీ | ము | మూ | మృ | మె | మే | మై | మొ | మో | మౌ | మం | మః |
| య | యా | యి | యీ | యు | యూ | యృ | యె | యే | యై | యొ | యో | యౌ | యం | యః |
| ర | రా | రి | రీ | రు | రూ | రృ | రె | రే | రై | రొ | రో | రౌ | రం | రః |
| ల | లా | లి | లీ | లు | లూ | లృ | లె | లే | లై | లొ | లో | లౌ | లం | లః |
| వ | వా | వి | వీ | వు | వూ | వృ | వె | వే | వై | వొ | వో | వౌ | వం | వః |
| శ | శా | శి | శీ | శు | శూ | శృ | శె | శే | శై | శొ | శో | శౌ | శం | శః |
| ష | షా | షి | షీ | షు | షూ | షృ | షె | షే | షై | షొ | షో | షౌ | షం | షః |
| స | సా | సి | సీ | సు | సూ | సృ | సె | సే | సై | సొ | సో | సౌ | సం | సః |
| హ | హా | హి | హీ | హు | హూ | హృ | హె | హే | హై | హొ | హో | హౌ | హం | హః |
| ళ | ళా | ళి | ళీ | ళు | ళూ | ళృ | ళె | ళే | ళై | ళొ | ళో | ళౌ | ళం | ళః |
| క్ష | క్షా | క్షి | క్షీ | క్షు | క్షూ | క్షృ | క్షె | క్షే | క్షై | క్షొ | క్షో | క్షౌ | క్షం | క్షః |

SCERT TELANGANA

తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

# గుణింతాల పదాలు చదువండి

పలుకండి, చదువండి.

| గుణింతం | | పదాలు | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| తలకట్టు | ✓ | క | గ | చ | జ | ట | డ | త | ద | న |
| దీర్ఘం | ా | కాయ | గాయం | చాట | జామ | టాక | డాబా | తాళం | దాణా | నావ |
| గుడి | ి | కిటికి | గిలక | చివర | జాజి | కిటికి | డింగిరి | తిండి | దివిటి | నిజం |
| గుడిదీర్ఘం | ీ | కీలు | గీత | చీర | జీడి | టీకా | డీలా | తీగ | దీపం | నీడ |
| కొమ్ము | ు | కుడుము | గుణం | చురక | రాజు | కాటుక | బడుగు | తుపాకి | దురద | నులక |
| కొమ్ముదీర్ఘం | ూ | కూడలి | గూడు | చూరు | జూలు | టూకీగా | పూడూరు | తూనీగ | దూడ | నూలు |
| ఋత్వం (వట్రు) సుడి | ృ | కృషి | గృహం | చృ | జృ | టృ | డృ | తృణం | దృఢం | నృపుడు |
| ఎత్వం | ె | కెంపు | గెల | చెంబు | జెండా | టెంక | డెందం | తెలుగు | దెస | నెల |
| ఏత్వందీర్ఘం | ే | కేక | గేదె | చేను | జేబు | టేకు | డేర | తేలు | దేశం | నేత |
| ఐత్వం | ై | కైక | గైడు | చైనా | జైలు | టైరు | డైరీ | తైలం | దైవం | నైజం |
| ఒత్వం | ొ | కొడుకు | గొడుగు | చొరవ | జొ | టొ | డొంక | తొడ | దొర | నొసలు |
| ఓత్వందీర్ఘం | ో | కోడలు | గోరు | చోటు | జోల | టోపి | డోలు | తోక | దోబి | నోము |
| ఔత్వం | ౌ | కౌముది | గౌరి | చౌక | జౌళి | టౌను | డౌటు | తౌడు | దౌడు | నౌకరు |
| సున్న (అనుస్వారం) | ం | కంఠం | గంగ | చందనం | జంతువు | టంకం | డంబం | తంగేడు | దండు | నంది |

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

## పదాలు

| ప | బ | మ | య | ర | ల | వ | శ | స | హ | ళ |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| పాప | బావ | మాయ | యాగం | రాయి | లాభం | వాత | శాపం | సారం | హాలు | భళా |
| పిడక | బిరడ | మిరప | బడాయి | రివాజు | లింగం | వింత | శిరం | సిరి | హింది | తాళి |
| పీపా | బీద | మీగడ | యీ | రీతి | లీల | వీధి | శీకాయ | సీమ | హీరా | ఖాళీ |
| పులుసు | బురద | ముదురు | యుగం | రుచి | లుంగి | ఆవు | శునకం | సురభి | హుండి | తళుకు |
| పూలు | బూజు | మూగ | యూ | రూపం | లూటీ | మావూరు | శూరుడు | సూది | హూనం | ళూ |
| పృథివి | బృందం | మృగం | యృ | రృ | లృట్ | వృషభం | శృంగం | సృజన | హృదయం | ళృ |
| పెరుగు | బెరడు | మెదడు | యె | రెండు | లెంప | వెల | శె | సెగ | హెలెన్ | ళె |
| పేలాలు | బేరం | మేక | యే | రేగడ | లేత | వేప | శేషం | సేవ | హేమం | కళేబరం |
| పైసలు | బైరాగి | మైనం | యై | రైలు | లైను | వైరం | శైలి | సైకిలు | హైందవ | ళై |
| పొలం | బొంకు | మొసలి | యొక | రొద | లొంగు | వొ | శొంఠి | సొన | హొయలు | ళొ |
| పోలిక | బోను | మోడు | యోగి | రోకలి | లోకం | వో | శోభ | సోది | హోరు | కాళోజి |
| పౌడరు | బౌబౌ | మౌనం | యౌ | రౌతు | లౌకికం | వౌ | శౌరి | సౌధం | హౌరా | ళౌ |
| పందెం | బంతి | మందం | యంత్రం | రంపం | లంక | వంద | శంఖం | సంగం | హంస | తాళం |

అ) కింది పదాలు చదువండి. వాటిలోని గుణింతాక్షరాలను చార్టులో గుర్తించండి.

| | | | |
|---|---|---|---|
| మామిడికాయ | గీతలంగి | సకినాలు | మూకుడు |
| చెరుకుగడ | తేనెటీగ | కొంగమెడ | కోతితోక |
| మైదాకు | గుడిగోపురం | సైకిలుటైరు | యాదగిరి |

ఆ) గుణింతాల పట్టిక (చార్టు) ఆధారంగా పదాలు తయారుచేయండి. వాటిని కింది పట్టికలో రాయండి.

| రెండక్షరాల పదాలు | మూడక్షరాల పదాలు | నాలుగక్షరాల పదాలు |
|---|---|---|
| | | |

ఇ) కింది వాక్యాలను చదువండి.

1) నేను రోజు బడికిపోతాను.

2) మేము అందరం కలిసి మెలిసి ఉంటాం.

3) రోజు ఆకుకూరలు, కూరగాయలు తినాలి.

4) మనం ఆటలు ఆడుదాం, పాటలు పాడుదాం.

5) ఒకరికి ఒకరం సహాయం చేసుకోవాలి.

6) అందరం ఆనందంగా బతుకాలి.

SCERT TELANGANA

# సంసిద్ధతా పాఠం-3

## హల్లులు - ఒత్తులు

చదువండి.

| హల్లు | ఒత్తు | ఒత్తు పేరు |
|---|---|---|
| క | ్క | క ఒత్తు |
| ఖ | ్ఖ | ఖ ఒత్తు |
| గ | ్గ | గ ఒత్తు |
| ఘ | ్ఘ | ఘ ఒత్తు |
| ఙ | ్ఙ | ఙ ఒత్తు |
| చ | ్చ | చ ఒత్తు |
| ఛ | ్ఛ | ఛ ఒత్తు |
| జ | ్జ | జ ఒత్తు |
| ఝ | ్ఝ | ఝ ఒత్తు |
| ఞ | ్ఞ | ఞ ఒత్తు |
| ట | ్ట | ట ఒత్తు |
| ఠ | ్ఠ | ఠ ఒత్తు |
| డ | ్డ | డ ఒత్తు |
| ఢ | ్ఢ | ఢ ఒత్తు |
| ణ | ్ణ | ణ ఒత్తు |
| త | ్త | త ఒత్తు |
| థ | ్థ | థ ఒత్తు |
| ద | ్ద | ద ఒత్తు |
| న | ్న | న ఒత్తు |
| ప | ్ప | ప ఒత్తు |
| ఫ | ్ఫ | ఫ ఒత్తు |
| బ | ్బ | బ ఒత్తు |
| భ | ్భ | భ ఒత్తు |
| మ | ్మ | మ ఒత్తు |
| య | ్య | య ఒత్తు |
| ర | ్ర | ర ఒత్తు |
| ల | ్ల | ల ఒత్తు |
| వ | ్వ | వ ఒత్తు |
| శ | ్శ | శ ఒత్తు |
| ష | ్ష | ష ఒత్తు |
| స | ్స | స ఒత్తు |
| హ | ్హ | హ ఒత్తు |
| ళ | ్ళ | ళ ఒత్తు |
| క్ష | ్క్ష | క్ష ఒత్తు |
| ఱ | ్ఱ | ఱ ఒత్తు |

SCERT TELANGANA


అ) కింది ఒత్తు పదాలు చదువండి. ఒత్తు అక్షరం కింద గీతగీయండి.

| | | | | |
|---|---|---|---|---|
| చుక్కలు | పిట్టలు | అన్నం | ఉయ్యాల | నిశ్శబ్దం |
| మొగ్గలు | గడ్డపార | కప్పులు | గుర్రం | బస్సులు |
| కచ్చడం | విత్తనం | దబ్బనం | బెల్లం | పళ్ళెం |
| సజ్జలు | అద్దం | బొమ్మలు | గవ్వలు | మల్లెమొగ్గలు |

ఆ) మీరు విన్న, మీకు తెలిసిన ఒత్తున్న పదాలను కింది పట్టికలో రాయండి.

| ్క | ్గ | ్వ | ్త | ్మ | ్న | ్ల |
|---|---|---|---|---|---|---|
| | | | | | | |
| | | | | | | |
| | | | | | | |

ఇ) కింది చిత్రాలకు పేర్లు రాయండి.



_______________ _______________ _______________ _______________

ఈ) కింది బొమ్మల ఆధారంగా వాక్యాలు రాయండి.


_______________________________________


_______________________________________



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

# సంసిద్ధతా పాఠం-4

## ఇల్లు

బొమ్మను చూడండి. దాని గురించి మాట్లాడండి.





**ఇలా చేయండి**

- బొమ్మ ఆధారంగా పదాలు రాయండి.
- బొమ్మ ఆధారంగా వాక్యాలు రాయండి.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

## సంసిద్ధతా పాఠం-5

# బడితోట

**బొమ్మను చూడండి. దాని గురించి మాట్లాడండి.**



**ఇలా చేయండి**



- బొమ్మ ఆధారంగా పదాలు రాయండి.
- బొమ్మ ఆధారంగా వాక్యాలు రాయండి.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

## సంసిద్ధతా పాఠం-6

# దుకాణం

**బొమ్మను చూడండి. దాని గురించి మాట్లాడండి.**






**ఇలా చేయండి**

- బొమ్మ ఆధారంగా పేరా రాయండి.
- బొమ్మ ఆధారంగా సంభాషణ రాయండి.

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

# 1. భారతీయ వీరులం

- డా॥ దాశరథి కృష్ణమాచార్యులు

**కింది బొమ్మను చూడండి**



**ప్రశ్నలు**

1. బొమ్మలో మీరు ఏం గమనించారు?
2. మన జెండాలో ఏయే రంగులున్నాయి?
3. ఈ దేశంలో ఎన్నో మతాలు, కులాలు, భాషలు ఉన్నప్పటికి మనమంతా ఎలా ఉండాలి?

**పాఠం ఉద్దేశం**

ప్రపంచంలోనే అత్యంత ఆదర్శవంతమైన సంస్కృతీ సంప్రదాయాలతో విలసిల్లిన పుణ్యభూమి మన భారతదేశం. వేషభాషలు వేరైనా, మత, ఆచారాలు ఏవైనా మనమంతా ఒకే తల్లిపిల్లల్లాగా కలిసి మెలసి ఉంటూ భరతమాత సేవకై పాటుపడాలని తెలుపుటయే ఈ పాఠం ఉద్దేశం.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

## పాఠ్యభాగ వివరాలు

ఈ పాఠం 'గేయ' ప్రక్రియకు చెందినది. లయబద్ధంగా పాడటానికి అనువుగా ఉండేది గేయం. ఈ గేయాన్ని డా॥ దాశరథి కృష్ణమాచార్యులు రచించాడు.

## కవి పరిచయం



***22-07-1925***

***05-11-1987***

మహాకవి దాశరథి కృష్ణమాచార్యులు మహబూబాబాద్ జిల్లాలో ఉన్న చిన్న గూడూరు గ్రామంలో జన్మించాడు. నిజాం విమోచనోద్యమంలో పాల్గొని జైలుశిక్షను అనుభవించాడు. అగ్నిధార, రుద్రవీణ, మహాంధ్రోదయం, యాత్రాస్మృతి వంటి ప్రసిద్ధ రచనలు చేశాడు. పిల్లలకోసం అనేక దేశభక్తి గేయాలు రాశాడు. 'తిమిరంతో సమరం' అనే కవితా సంపుటికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డును పొందాడు. ఎన్నో సినిమా పాటలను రాశాడు. ఆంధ్రప్రదేశ్ చివరి 'ఆస్థానకవి'గా సేవలందించాడు.

## విద్యార్థులకు సూచనలు


- పాఠంలోని బొమ్మలను చూడండి. దాని గురించి మాట్లాడండి.
- మీ టీచర్ పాడే గేయం శ్రద్ధగా వినండి. మీరూ పాడండి. మీ టీచర్ చెప్పే గేయ సారాంశాన్ని వినండి.
- బొమ్మద్వారా తెలుసుకొన్న విషయాలను మీ టీచర్ చెప్పిన సారాంశంతో పోల్చుకోండి.
- గేయాన్ని చదువండి ఇప్పటివరకు మీరు తెలుసుకొన్న విషయాలు గేయంలో ఉన్నాయో లేవో చెప్పండి.
- పాఠం చదువండి. అర్థంకాని పదాల కింద గీత గీయండి. ఆ పదాలకు అర్థాలను పదపట్టిక / నిఘంటువు చూసి లేదా టీచర్‌ను అడిగి తెలుసుకొండి.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

# I



భారతీయ వీరులం – భరతమాత బిడ్డలం
మాతృదేశ గౌరవం – కాపాడే ధీరులం
మాతృదేశ గౌరవం – కాపాడే ధీరులం
శాంతి కోరు పాపలం – సమత పెంచు బాలలం
మేము భావి పౌరులం – త్యాగధనుల వారసులం
భారతీయ......

వేష భాష లేవైనా – మతాచార మేదైనా
మనం భారతీయులం – ఒకే తల్లి పిల్లలం
ప్రపంచాన మనదేశం – ప్రతిభను నిలబెట్టుదాం
మనమంతా సైనికులం – మనం ప్రజాసేవకులం
భారతీయ.....

**ఆలోచించండి – చెప్పండి**

1. మనమంతా ఎవరం?
2. మాతృదేశ గౌరవాన్ని కాపాడడమంటే ఏమిటి?
3. త్యాగధనులని ఎవరిని అంటారు? కొన్ని ఉదాహరణలు చెప్పండి.




తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

## II

జాతి స్వేచ్ఛ నపహరించు - శత్రువు నెదిరించుదాం
విజయం సాధించుదాం - జయపతాక నెగిరేద్దాం
హిమశైల కిరీటయై - సముద్ర పాదపీఠయై
గంగ, యమున, గోదావరి - కృష్ణవేణి సహితయై
విలసిల్లే భరతమాత - మనతల్లికి జోహార్

భారతీయ.....



భారతీయ వీరులం - భరతమాత బిడ్డలం
మాతృదేశ గౌరవం - కాపాడే ధీరులం

**ఆలోచించండి - చెప్పండి**

1. 'జాతి స్వేచ్ఛను అపహరించడం' అంటే ఏమిటి?
2. దేశానికి శత్రువులంటే ఎవరు?
3. దేశాన్ని కాపాడడానికి ఎవరెవరు ఏమేం చేయవచ్చు?



SCERT TELANGANA

## సారాంశం

పిల్లలు తమ దేశభక్తిని ఇలా చాటుతున్నారు –

మేమంతా ఈ భారతదేశంలో పుట్టిన గొప్పవీరులం. మాకు జన్మనిచ్చిన ఈ భూమి మాకు అమ్మ. ఆమెకు మేము ముద్దుబిడ్డలం. మా అమ్మయొక్క గౌరవాన్ని కాపాడే ధైర్యవంతులం. మా దేశం ఎల్లప్పుడూ ప్రశాంతంగా ఉండాలని కోరుకొంటాం. ఈ దేశంలోని ప్రజల్లో సమానత్వ భావన పెంచుతాం. కాబోయే దేశపౌరులం మేము. ఈ దేశ క్షేమం కోసం ఎంతో మంది దేశభక్తులు త్యాగాలు చేశారు. వారి వారసులం మేము కనుక ఏ త్యాగాలు చేయడానికైనా మేమెప్పుడూ సిద్ధమే.

వేషం ఏదైనా, భాష ఏదైనా, మతమేదైనా, ఆచారమేదైనా మనమంతా భారతీయులం. మన కన్నతల్లి ఈ భరతమాతనే. మనమంతా ఆమె పిల్లలమే. కాబట్టి మనం మన దేశపు గొప్పదనాన్ని నిలబెట్టుదాం. దేశసైనికుల్లా, ప్రజాసేవకుల్లా ఈ దేశసేవకు అంకితమవుదాం.

మన దేశ గౌరవాన్ని, స్వాతంత్ర్యాన్ని అపహరించే శత్రువును తరిమికొడుదాం. విజయగర్వంతో దేశపతాకాన్ని ఎగురవేద్దాం. మన భరతమాతకు ఉత్తరాన ఉన్న హిమాలయాలు కిరీటం. దక్షిణాన ఉన్న సముద్రమే పాదాల కింద పీఠం. గంగ, యమున, గోదావరి, కృష్ణానదులు అలంకారాలు. వీటితో ప్రకాశించే మన తల్లికి నమస్కారాలు.

# ఇవి చేయండి

## I వినడం – ఆలోచించి మాట్లాడడం

అ) గేయాన్ని రాగంతో, అభినయిస్తూ పాడండి.

ఆ) 'నేటి బాలలే రేపటి పౌరులు' అంటే భావి పౌరులని అర్థం. మన దేశానికి ఎటువంటి భావిపౌరులు అవసరం. మాట్లాడండి.

## II ధారాళంగా చదువడం – అర్థం చేసుకోవడం

**అ) కింది గేయపంక్తులు తారుమారైనవి. వాటిని సరిచేసి రాయండి.**

మనమంతా సైనికులం – ప్రతిభను నిలబెట్టుదాం
వేషభాషలేవైనా – ప్రపంచాన మనదేశం
మనం భారతీయులం – మతాచారమేదైనా
మనం ప్రజాసేవకులం – ఒకే తల్లి పిల్లలం



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

ఆ) కింది గేయాన్ని చదువండి.

ప్రతిపదమున దేశభక్తి
ప్రవాహమై పరుగులెత్త
భావమ్మున వీరత్వము
పడగలెత్తి బుసలుగొట్ట

మాతృభూమి రక్షణకై
మాయావుల శిక్షణకై
మానధనులు లేలెండిక
ప్రాణము తృణప్రాయంబని

– మామిండ్ల రామగౌడు

పై గేయం ఆధారంగా ప్రశ్నలకు జవాబులు రాయండి.

1) ప్రతి పదమున ఏది ప్రవాహమై పరుగెత్తాలి?
2) భావములో పడగలెత్తి బుసలు కొట్టాల్సింది ఏది?
3) ఎవరి రక్షణకు ముందుకు రావాలి?
4) మానధనులు ఎవరిని శిక్షించాలి?
5) ఈ కవిత రాసింది ఎవరు?

## III స్వీయరచన

అ) కింది ప్రశ్నలకు ఐదేసి వాక్యాలలో జవాబులు రాయండి.

1) దేశభక్తులంటే ఎవరు? వారి నుండి మనం ఏం గ్రహించాలి?
2) దేశగౌరవాన్ని కాపాడడానికి మనం ఏమేం చేయవచ్చు?
3) నేటి పిల్లల్నే రేపటి పౌరులని ఎందుకంటారు?
4) శాంతి కోసం మనమేమి చేయవచ్చు?

ఆ) కింది ప్రశ్నకు పది వాక్యాల్లో జవాబు రాయండి.

1) 'వేషభాషలు, మతాలు వేరైనా మనమంతా భారతీయులం, అన్నదమ్ములం' అనే విషయాన్ని సమర్థిస్తూ రాయండి.

## IV సృజనాత్మకత / ప్రశంస

అ) విద్యార్థులు దేశభక్తిని కలిగి ఉండాలని తెలుపుతూ మీ మిత్రునికి లేఖ రాయండి.



SCERT TELANGANA

## V పదజాలం

**అ) కింది వాక్యాలలో గీత గీసిన పదాలకు అర్థాలు రాయండి.**

1) రాముడు తన ధీరత్వముతో రాక్షసులను ఎదిరించాడు. (     )

A) ధైర్యం B) పిరికితనం C) బలహీనత D) బాణం

2) కులమతాలు వేరైనా మనమంతా సమతా భావంతో మెలగాలి. (     )

A) వేరువేరు B) అసూయ C) సమానత్వం D) ఈర్ష్య

3) దొంగలు బంగారాన్ని అపహరించారు. (     )

A) కూడబెట్టారు B) ఉంచారు C) కరిగించారు D) దొంగిలించారు

4) హిమశైలాన్ని పూర్ణ, ఆనంద్‌లు అధిరోహించారు. (     )

A) బంగారం B) పర్వతం C) సముద్రం D) నది

**ఆ) కింది వాక్యాలు చదువండి. ఆ వాక్యాల్లో వేషం, భాష, సముద్రం, పీఠం, గౌరవం మొదలైన పదాలకు వికృతి పదాలను గుర్తించండి. వాటి కింద గీత గీయండి.**

1) పొట్టకూటికోసం జనాలు అనేక వేషాలు వేస్తారు. ఎన్ని వేసాలు వేసినా గుణం మాత్రం మారదు కదా!

2) భాష మనిషికి దేవుడిచ్చిన వరం. ఆ బాసను మంచి కోసం వాడాలి.

3) సముద్రం విశాలంగా భయంకరంగా కనిపించినా ఆ సంద్రమే ఎంతోమందికి బతుకుదెరువును చూపిస్తున్నది.

4) ఉన్నతపీఠం ఎక్కగానే కొంత మంది గర్వపడుతుంటారు. ఆ పీట తనకు గౌరవాన్ని తెచ్చిందని గమనించరు.

5) మంచి చేసి నలుగురిలో గౌరవం పొందాలి. పదికాలాలపాటు ఆ గారవం నిలబెట్టుకోవాలి.

## VI వ్యాకరణాంశాలు

**అ) కింది పదాల్లోని సంయుక్త ద్విత్వాక్షరాల్లోని ధ్వనులను రాయండి.**

ఉదా: ముచ్చట = చ్చ → చ్ + చ్ + అ మూడు ధ్వనులు ఉన్నాయి.

1) విద్య = ద్య → ____ + ____ + ____ __________

2) పుట్టిన = ____ → ____ + ____ + ____ __________

3) దేశభక్తి = ____ → ____ + ____ + ____ __________

4) బిడ్డలు = ____ → ____ + ____ + ____ __________

5) పిల్లలు = ____ → ____ + ____ + ____ __________



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

ఆ) కింది పేరాను చదువండి.

సుమంత్ ప్రభుత్వ పాఠశాలలో ఎనిమిదో తరగతి విద్యార్థి. అతనికి పాఠశాల అంటే చాలా ఇష్టం. ఎందుకంటే ఆ పాఠశాలలో చక్కగా పాఠాలు చెప్పే ఉపాధ్యాయులు ఉన్నారు. వాళ్ళు పిల్లలను ప్రేమగా చూసుకొంటారు. సుమంత్ అతని స్నేహితుడు రేవంత్ ప్రతిరోజు బడికి కలిసే వెళ్తారు. అక్కడ వాళ్ళిద్దరూ ఒకచోట కూర్చొని నిన్నటి పాఠాలను ఒకసారి చూసుకొంటారు.

**ఈ పేరా ఆధారంగా నామవాచకాలను, సర్వనామాలను రాయండి.**

| నామవాచకాలు | సర్వనామాలు |
|---|---|
| | |

క్రియ

★ కింది వాక్యాలను చదువండి.

- లలిత బడికి వెళ్ళింది.
- హరీశ్ క్రికెట్ ఆడుతున్నాడు.
- తాతయ్య ఊరి నుండి వచ్చాడు.
- అమ్మ వంట చేస్తుంది.
- దేశం ప్రశాంతంగా ఉండాలని కోరుకుంటాం.

పై వాక్యాలు చదివారు కదా! పై వాక్యాలలో గీతగీసిన పదాలను ఇంకోసారి జాగ్రత్తగా చదువండి. 'వెళ్ళింది, ఆడుతున్నాడు, వచ్చాడు, చేస్తుంది, కోరుకొంటాం' ఇవే కదా ఆ పదాలు. ఈ పదాలు దేనిని చెప్తున్నాయి? వేరు వేరు వ్యక్తులు చేసే పనులను చెప్తున్నాయి. ఇట్లా **పనిని తెలియజేసే పదాలను 'క్రియాపదాలు'** అంటారు.

ఇ) మీకు తెలిసిన కొన్ని క్రియాపదాలు రాసి వాటితో వాక్యాలు రాయండి.

ఉదా: వచ్చాడు ____________ ____________ ____________

____________ ____________ ____________ ____________



SCERT TELANGANA

**వాక్యాలు :**

ఉదా: నాన్న ఇంటికి <u>వచ్చాడు.</u>

1) ______________________________

2) ______________________________

3) ______________________________

4) ______________________________

5) ______________________________

6) ______________________________

7) ______________________________



## భాషాకార్యకలాపాలు / ప్రాజెక్టు పని

- తెలుగు / హిందీ / ఉర్దూ లేదా మీ మాతృభాషలో ఉండే దేశభక్తి గేయాలను సేకరించి రాయండి. తరగతి గదిలో చదివి వినిపించండి.

## నేనివి చేయగలనా?

| | | |
|---|---|---|
| 1) | గేయసారాంశాన్ని సొంతమాటల్లో చెప్పగలను. | ఔను / కాదు |
| 2) | అపరిచిత గేయాన్ని అర్థం చేసుకొని ప్రశ్నలకు జవాబులు రాయగలను. | ఔను / కాదు |
| 3) | 'భారతీయులంతా అన్నదమ్ములు' అనే విషయాన్ని సమర్థిస్తూ రాయగలను. | ఔను / కాదు |
| 4) | విద్యార్థులు దేశభక్తిని కలిగిఉండాలని తెలుపుతూ మిత్రునికి లేఖ రాయగలను. | ఔను / కాదు |




జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసీ.

(కన్నతల్లి, పుట్టినదేశం స్వర్గం కంటే గొప్పవి.)



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

# 2. బాల్యమిత్రులు

– డా॥ ఇరివెంటి కృష్ణమూర్తి

కింది బొమ్మను చూడండి



**ప్రశ్నలు**

1. బొమ్మలో ఎవరెవరు కన్పిస్తున్నారు? వాళ్ళు ఏం చేస్తున్నారు?
2. పిల్లలందరు ఎక్కడికి వెళ్తున్నారు? ఊహించి చెప్పండి.
3. అందరిలో ప్రత్యేకంగా కనపడుతున్నదెవరు?

**పాఠం ఉద్దేశం**

స్నేహం యొక్క గొప్పదనాన్ని, మంచి స్నేహంవల్ల కలిగే ప్రయోజనాన్ని తెలియజెప్పడమే ఈ పాఠం ఉద్దేశం.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

## పాఠ్యభాగ వివరాలు

ఈ పాఠం 'కథ' ప్రక్రియకు చెందినది. ఆకట్టుకొనే కథనం, సరళత, పాత్రలకు తగిన సంభాషణలతో కూడుకొని ఉన్నదే కథ. దానివల్ల మనస్సుకు ఆహ్లాదం కలుగుతుంది. ఈ పాఠం 'ఇరివెంటి రచనలు' అనే సంకలనం నుండి తీసుకోబడింది.

## రచయిత పరిచయం



*12-07-1930*

*26-04-1989*

డా॥ ఇరివెంటి కృష్ణమూర్తి మహబూబ్‌నగర్‌లో జన్మించాడు. నిజాం విమోచనోద్యమంలో పాల్గొని జైలు శిక్షను అనుభవించాడు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఆచార్యుడుగా పనిచేశాడు. కవి సమయములు, తెలుగు - ఉత్తర భారత సాహిత్యాలు, చాటువులు, వాగ్భూషణం భూషణమ్ మొదలగు రచనలు చేశాడు. కవితలు, కథానికలు రాశాడు. యువభారతిసంస్థకు అధ్యక్షుడిగా సేవలందించాడు.

## విద్యార్థులకు సూచనలు

- పాఠంలోని బొమ్మలను చూడండి. వాటి గురించి మాట్లాడండి.
- టీచర్ చెప్పే కథను వినండి. బొమ్మలద్వారా తెలుసుకొన్న విషయాలను కథతో పోల్చుకోండి.
- పాఠం చదువండి. ఇంత వరకు మీరు తెలుసుకొన్న విషయాలు పాఠంలో ఉన్నాయో లేవో చెప్పండి.
- పాఠం చదువండి. అర్థంకాని పదాల కింద గీత గీయండి.
- ఆ పదాలకు అర్థాలను పదపట్టిక / నిఘంటువు చూసి లేదా మీ టీచర్‌ను అడిగి తెలుసుకొండి.




తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

# I

ద్వారకకు రాజైన తరువాత ఆయన (కృష్ణుని) జీవితంలో జరిగిన ఒక కథను మీకు చెప్తాతాను. చెలిమి ఎంత గొప్పదో అది నిలుపుకున్న వాడు ఎంత గొప్పవాడో ఈ కథ చెపుతుంది. ఎప్పటిదో, ఈ కథ! కానీ ఇప్పటికీ సరికొత్తగా ఉన్నది. నిజమైన స్నేహం ఎలా ఉంటుందో చెప్పగలుగుతున్నది. సూర్యుడు రోజూ ఉదయిస్తాడు. కానీ మనకు రోజూ కొత్తగానే కనిపిస్తాడు. నేను చెపుతున్న ఈ పుస్తకాల్లోని కథలు కూడా ఇలాంటివే. అవి పాతవే అయినా కొత్తగానే కనిపిస్తాయి. నిజానికి అందమన్నా సత్యమన్నా ఇంతే. మళ్ళీ మళ్ళీ చూడాలని అనిపిస్తుంది. మళ్ళీ మళ్ళీ వెతకాలని అనిపిస్తుంది. "ఈ పాత కథల్లో ఏముంది?" అని పెదవి విరిచేవాళ్ళల్లో నూటికి తొంభై తొమ్మిది పాళ్ళు వీటిని శ్రద్ధగా చదువనివాళ్ళే. శ్రీకృష్ణుని చెలిమి కథ చెపుతానన్నాను కదా! ఇక చదవండి.

శ్రీకృష్ణుడు ద్వారకకు రాజు. ద్వారకలో శ్రీకృష్ణుడు ఉండే భవనం ఎంతో అందంగా ఉండేది. ఎత్తైన కోటగోడలతో సముద్రం ఒడ్డున అందంగా బంగారు శిఖరాలతో మెరుస్తున్న మేరుపర్వతంలా ఉండేది. ఆ నగరంలో అంతా చదువుకున్నవాళ్ళే. పేదవాళ్ళు ఎవరూ లేరు. అందమైన తోటలతో అద్దంలా మెరసిపోయే రహదారులతో మణులు పొదిగిన గుమ్మాలతో కళకళలాడుతూ ఉండేది. దేవతలు కూడా అప్పుడప్పుడు వచ్చి ఆ నగరాన్ని చూసి సంతోషంతో వెళ్ళిపోతు ఉండేవారు. తాముండే స్వర్గంకంటే ద్వారకా నగరమే గొప్పగా ఉందని అనుకునేవారు. శ్రీకృష్ణుని ఇంట్లో ఎప్పుడూ చదువుకున్నవాళ్ళకూ బుద్ధిమంతులకూ మర్యాదలు జరుగుతుండేవి.



ద్వారకా నగరానికి చాలా దూరంగా ఒక చిన్నపల్లెలో సుదాముడు అనే పండితుడు ఉండేవాడు. గొప్పగా చదువుకున్నవాడు. చాలా అభిమానం కలవాడు. డబ్బుగల వాళ్ళను పొగిడి సంపాదించాలని అతనికి లేదు. మాయమాటలు చెప్పి పొట్టనింపుకోవడం తాను చదువుకున్న చదువుకు అవమానం కలిగించడమే అని అనుకునేవాడు. సత్యాన్నీ, ధర్మాన్నీ, దైవాన్నీ నమ్ముకున్నాడు. ఇలాంటి వాళ్ళకు సుఖంగా జీవితం గడవడం కష్టం. ఈ రోజుల్లో కూడా కష్టమే. ఈ కష్టానికి తోడుగా ఆ సుదామునికి సంతానం ఎక్కువ. బిచ్చమెత్తుకుని వాళ్ళను పోషించడం అతనికి దినదినగండమైంది. ఆకలికి మలమలలాడుతున్న పిల్లలనూ ఇల్లాలినీ పోషించుకోలేక ఎన్నో ఇబ్బందుల పాలైనాడు.


**ఆలోచించండి - చెప్పండి**

1. మళ్ళీ మళ్ళీ చూడాలనిపించేవి, వినాలనిపించేవి ఏవి?
2. ద్వారకలోని కృష్ణభవనం ఎట్లా ఉన్నది?

SCERT TELANGANA

## II

ఒకనాడు సుదాముని ఇల్లాలికి మెరుపులా ఒక ఉపాయం తట్టింది. అతనితో ఇలా అన్నది. "స్వామీ! శ్రీకృష్ణుడూ మీరూ కలిసి చిన్నవాడు సాందీపనివద్ద చదువుకున్నారు కదా! ఇప్పుడు కృష్ణుడు రాజు. ఆయన తలచుకుంటే ఏదైనా సహాయం చేస్తాడు. ఒకసారి వెళ్ళి దర్శనం చేసుకుంటే తప్పా!" అప్పుడు సుదాముడు – "నిజమే, కాని, నేను ఈ స్థితిలో పోయి అతణ్ణి కలుసుకోవడం నాకెందుకో బాగనిపించడంలేదు. అతణ్ణి చూసి చాలాకాలమైంది. మా అంతస్తుల్లోనూ చాలా తేడాలు వచ్చేసినవి. అతడు గుర్తిస్తాడో లేదో! ఒకవేళ గుర్తించినా ఏమని అడగాలి? స్నేహితుణ్ణి అడిగి మొహమాట పెట్టటం మంచిదేనా? ఐనా సరే. నీవు చెపుతున్నావు కనుక నేను వెళతాను. ఆయన మహారాజు. నేను నిరుపేదను. కానుక ఏమీ లేకుండ ఎప్పుడూ రాజు దగ్గరికి గానీ పిల్లల దగ్గరికి గానీ గురువు దగ్గరికి గానీ పోకూడదు కదా!" అన్నాడు. అప్పుడా ఇల్లాలు ఎక్కడి నుంచో కొంచెం అటుకులు ఒక చినిగిన బట్టలో కట్టి అందించింది.





తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

సుదాముడు ద్వారకకు చేరుకున్నాడు. చిరిగిన బట్టల్లో ఉన్న అతణ్ణి చూసి ద్వారపాలకులు అడ్డగించినారు. ఒకసారి సుదాముడు వచ్చినాడని చెప్పి చూడండి అని మొరపెట్టుకున్నాడు. ఈ సంగతి ఈ నోట ఆ నోట పడి శ్రీకృష్ణుని దాకా పోయింది. భార్యలు రుక్మిణీ సత్యభామలతో ఉయ్యెల మంచంపై ముచ్చటలాడుతున్న శ్రీకృష్ణుడు సుదాముని పేరు వినగానే తటాలున మంచందిగి, జారుతున్న ఉత్తరీయాన్ని కూడా సరిచేసుకోకుండా అంతఃపురంలోని వారంతా ఆశ్చర్యంతో చూస్తుంటే తొందరగా పరుగెత్తుకుంటూ సుదాముడు నిలుచున్న సింహద్వారం వద్దకు చేరుకున్నాడు. సుదాముణ్ణి కౌగిట్లోకి చేర్చుకున్నాడు. పట్టరాని సంతోషంతో మిత్రులిద్దరి కళ్ళల్లోనూ నీళ్ళు రాలినవి. కుశలప్రశ్నలు వేసుకోవడానికి కూడా నోటమాట రాలేదెవరికి.

**ఆలోచించండి - చెప్పండి**

1. సుదాముడు శ్రీకృష్ణుని వద్దకు వెళ్ళడానికి ఎందుకు తటపటాయించాడు?
2. సుదాముని రాక గురించి తెలియగానే శ్రీకృష్ణుడు ఏమి చేశాడు?

## III

అంతఃపురంలోకి తీసుకువచ్చినాడు సుదాముణ్ణి శ్రీకృష్ణుడు. భార్యలు బంగారుచెంబులతో నీరుపోస్తుంటే తాను సుదాముని కాళ్ళు కడిగినాడు. అతిథిగా వచ్చినవాణ్ణి దేవునిలాగా గౌరవించాలన్నది మన భారతీయుల ఆచారం. రుచికరమైన భోజనాలు ఇద్దరూ కలిసి చేసినారు. తన భార్యలు వింజామరలు వీచుతూ ఉంటే శ్రీకృష్ణుడు తమ చిన్ననాటి కథలన్నీ ఒక్కొక్కటిగా జ్ఞాపకానికి తెస్తున్నాడు. వాళ్ళిద్దరూ నవ్వుకుంటున్నారు. ఏడుస్తున్నారు. గురువైన సాందీపని జ్ఞాపకాలు రాగానే లేచి నిలబడి.

"గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః
గురుస్సాక్షాత్ పరంబ్రహ్మ తస్మై శ్రీగురవే నమః"

అంటూ తాము చదువుకున్న ఆశ్రమం దిక్కుకు నమస్కారం చేసినారు. కృష్ణుడన్నాడు కదా – "సుదామా! నీకు ఒకనాటి సంగతి జ్ఞాపకముందా? మనం ఒక సాయంకాలం సమిధలు తేవడానికి అడవికి పోయినాం. మనం మన పనిలో ఉండగానే పొద్దు కుంకిపోయింది. వానకు తడిసి ఆ చీకట్లో గజగజ వణుకుతూ ఎక్కడో ఒక దిబ్బమీద మనం మతిదప్పి పడిపోయినాం. భళ్ళున తెల్లవారింది. మన గురువుగారు మనలను వెతుక్కుంటూవచ్చి మనల్ని తాకి చూసినారు. ఆ తాకిడిలో ఎంత శక్తి ఉందో! నీకూ నాకూ ఒకేసారి అనిపించింది కదూ? కళ్ళు తెరవకుండానే "అదుగోరా అమ్మ వచ్చింది" అన్నాం. చదువుకున్నంత కాలం మనకు అమ్మా నాన్నా గురువుగారే. ఇప్పటికీ ఒక పని చేయాలా చేయకూడదా అని సందేహం వచ్చినప్పుడు మన గురువుగారే మన ముందు నిలిచి మనకు సరియైన మార్గమేదో చెపుతున్నట్టూ తోస్తుంది." సుదాముడు ఇంకెన్నో ఇలాంటి కథలు చెప్పినాడు. ఒక కథ చెపుతున్నప్పుడు ఉత్సాహంతో లేచి నిలబడ్డాడు. ఎంతో ప్రయత్నంగా దాచుకున్న ఆ అటుకుల మూట కిందపడింది. కృష్ణుడు ప్రేమతో అందుకుని – "నాకు కానుక తెచ్చినావన్న మాట!" అంటూ పిడికెడు అటుకులు నోట్లో వేసుకున్నాడు. ఎంతో సంతోషపడ్డాడు. చిన్నపిల్లవాడిలా లొటికలువేసి ఆనందించినాడు. సుదాముణ్ణి సత్కరించి పంపించినాడు.

తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20



SCERT TELANGANA

**ఆలోచించండి - చెప్పండి**

1. "గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః..." అనే శ్లోకాన్ని చదువండి. దాని భావం చెప్పండి.
2. ఆనాటికాలంలో గురుశిష్య సంబంధం ఎలా ఉండేది?

సుదాముడు ఇంటికి చేరుకున్నాడు. కాని, తన పూరిల్లు తనకు కనిపించలేదు. చక్కని ఇల్లూ, సుఖ సంతోషాలతో కళకళలాడుతున్న తన ఇల్లాలూ, పిల్లలూ కనిపించినారు. ఏమి ఏర్పాటు చేసినాడో మరి శ్రీకృష్ణుడు! తానేదో అడుగబోయినాడు. అడుగలేకపోయినాడు. కాని, తాను కోరింది శ్రీకృష్ణుడు ఇవ్వనే ఇచ్చినాడు. స్నేహం అంటే అదే కదా! ఇదే కథను మహాకవి బమ్మెర పోతన్న తెలుగు మహాభాగవతంలో చక్కని పద్యాలలో వచనాలలో రాసినాడు.

# ఇవి చేయండి

## I వినడం - ఆలోచించి మాట్లాడడం

అ) మీ ఇంటికి ఎవరైనా వచ్చినప్పుడు వారికి ఎట్లా మర్యాద చేస్తారు? వారితో మీరు ఏం మాట్లాడతారో, ఎలా మాట్లాడతారో చెప్పండి.

## II ధారాళంగా చదువడం - అర్థం చేసుకోవడం

**అ) పాఠంలోని రెండో బొమ్మను చూడండి. దానికి సంబంధించిన వాక్యాలు పాఠంలో ఎక్కడ ఉన్నాయో చూడండి. వాటి కింద గీత గీయండి.**

**ఆ) కింది పేరాను చదువండి.**

తమ పనులను కూడా విడిచి ఇతరుల పనులను చేసేవారు ఉత్తములు. తమ పనులకు భంగం కలుగకుండా ఇతరుల పనులను చేసిపెట్టేవారు మధ్యములు. తమ పనికోసమై ఇతరుల పనులను చెడగొట్టేవారు మనుషుల రూపంలో ఉన్న రాక్షసులు. ఇక తమకు ఏ లాభం లేకున్నా ఇతరుల పనులను చెడగొట్టేవారికి ఏ పేరుపెట్టాలో తెలియడం లేదు.

**పై పేరా ఆధారంగా కింది వాక్యాలు తప్పొ(✗), ఒప్పొ(✓) గుర్తించండి.**

1) తమ పనులకు భంగం కలుగకుండా ఇతరుల పనులు చేసేవారు రాక్షసులు. (      )
2) తమ పనుల కోసం ఇతరుల పనులను చెడగొట్టేవారు రాక్షసులు. (      )
3) తమ పనులను పక్కనపెట్టి ఇతరుల పనులు చేసేవారు ఉత్తములు. (      )
4) తమకు ఏ లాభం లేకున్నా ఇతరుల పనిని చెడగొట్టేవాడు మధ్యములు. (      )



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

## III స్వీయరచన

**అ) కింది ప్రశ్నలకు ఐదేసి వాక్యాల్లో జవాబులు రాయండి.**

1) సుదాముడు ఎటువంటివాడు?

2) సుదామునితో శ్రీకృష్ణుడు ఎట్లా ప్రవర్తించాడు?

3) ఈ పాఠం ద్వారా స్నేహితులు ఎట్లా ఉండాలని తెలుసుకున్నారు? మీరైతే మీ స్నేహితునితో ఎట్లా ఉంటారో రాయండి.

4) కృష్ణుడు ఇచ్చిన విందువల్ల సుదాముడి మనస్సు ఆనందంతో నిండింది కదా! ఇట్లా ఏయే సందర్భాలలో మనస్సుకు ఆనందం కలుగుతుంది?

**ఆ) కింది ప్రశ్నకు పది వాక్యాలలో జవాబు రాయండి.**

1) బాల్యమిత్రులు కథను సొంతమాటల్లో రాయండి.

## IV సృజనాత్మకత / ప్రశంస

**పాఠంలోని నాలుగో పేరా చదువండి. దాని ఆధారంగా సుదాముడు, ఆయన భార్య మధ్య జరిగిన సంఘటనను సంభాషణ రూపంలో రాయండి.**

సుదాముడి భార్య :

సుదాముడు :

సుదాముడి భార్య :

సుదాముడు :

సుదాముడి భార్య :

సుదాముడు :

సుదాముడి భార్య :

సుదాముడు :

SCERT TELANGANA

## V పదజాలం

**అ) పాఠంలోని మూడు అక్షరాల, నాలుగు అక్షరాల పదాలను ఏదేసి రాయండి.**

| | మూడు అక్షరాల పదాలు | నాలుగు అక్షరాల పదాలు |
|---|---|---|
| ఉదా: | కృష్ణుడు | సుదాముడు |
| | ________ | ________ |
| | ________ | ________ |
| | ________ | ________ |
| | ________ | ________ |
| | ________ | ________ |

**ఆ) మీకు తెలిసిన తినుబండారాల పేర్లు రాయండి.**

| | | | |
|---|---|---|---|
| ఉదా: | అటుకులు | ________ | ________ |
| | లడ్డూలు | ________ | ________ |
| | ________ | ________ | ________ |
| | ________ | ________ | ________ |
| | ________ | ________ | ________ |

**ఇ) కింది పదాలనుపయోగించి సొంతవాక్యాలు రాయండి.**

1) పొట్టనింపుకోవడం : ________________________

2) మొహమాటపెట్టు : ________________________

**ఈ) కింది వాక్యాలను చదువండి.**

అందమైన తోటలతో, అద్దంలా మెరిసిపోయే రహదారులతో అందమైన గుమ్మాలతో ద్వారకానగరం కళకళలాడుతూ ఉండేది.

కళకళ, మిలమిల, చకచక ...

ఇట్లాంటి పదాలను **'ధ్వన్యనుకరణ పదాలు'** అంటారు. మీకు తెలిసిన ఇట్లాంటి ధ్వన్యనుకరణ పదాలను చెప్పండి.

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

**కింది వాక్యాల్లో సరైన పదాలు రాయండి.**

1) రాముడు ________________ బడికి నడుస్తూ వెళ్ళాడు. (గబగబ, మిలమిల)

2) బంగారునగలు ________________ మెరుస్తూ ఉన్నాయి. (కరకర, తళతళ)

3) బడి గంట ________________ మోగింది. (జలజల, గణగణ)

4) ఆకాశంలో చుక్కలు ________________ మెరుస్తున్నాయి. (మిలమిల, పటపట)

5) తోటలో పక్షులు ________________ శబ్దం చేస్తున్నాయి. (వలవల, కిలకిల)

## VI వ్యాకరణాంశాలు

**అ) పాఠాన్ని చదివి ఏవైనా పది క్రియాపదాలు రాయండి.**

ఉదా: చెప్పుతాను ________ ________ ________

________ ________ ________ ________

**★ కింది పదాలను చదువండి.**

ఆట – ఆటలు　　పాట – పాటలు　　పుస్తకం – పుస్తకాలు

బాలుడు – బాలురు　　బాలిక – బాలికలు　　చెట్టు – చెట్లు

పై వాటిలో మొదటి పదాలను 'ఏకవచనాలు' అని తరువాత పదాలను 'బహువచనాలు'. వీటి గురించి మీరు కింది తరగతిలో తెలుసుకున్నారు కదా! ఇప్పుడు ఈ కింది వాక్యాలను చదువండి.

- బాలుడు అన్నం తిన్నాడు.

  బాలురు అన్నం తిన్నారు.

- బాలిక పాట పాడింది.

  బాలికలు పాట పాడారు.

- రాణి వంట చేసింది.

  రాణులు వంట చేశారు.

**★ పై వాక్యాల్లో గీతగీసిన పదాలను గమనించండి.**

తిన్నాడు – తిన్నారు

పాడింది – పాడారు

చేసింది – చేశారు

ఈ క్రియాపదాల్లో తేడా గమనించారా? మొదటివన్నీ ఒక వ్యక్తి చేసిన పనిని; తరువాతి పదాలన్నీ ఎక్కువ మంది చేసిన పనిని చెప్తున్నాయి. పనిచేసేవారిని 'కర్త' అని అంటారు. ఈ విధంగా కర్తమీద ఆధారపడి క్రియలు కూడా మారుతాయి. **కర్త ఏకవచనంలో ఉంటే క్రియ కూడా ఏకవచనంలోనే ఉంటుంది. కర్త బహువచనంలో ఉంటే క్రియ కూడా బహువచనంలోనే ఉంటుంది.**



SCERT TELANGANA

ఆ) కింది ఖాళీలను తగిన 'కర్త' / 'క్రియ'లతో పూరించండి.

1) సుదాముడు ద్వారకానగరానికి ________________.

2) సుదాముడు కృష్ణుడు ఇద్దరూ అంతఃపురంలోకి ________________.

3) సేవకులు సేవ ________________.

4) సేవకుడు సేవ ________________.

5) పిల్లవాడు బస్సు ________________.

6) ________________ బస్సు ఎక్కారు.

7) ________________ వంట వండింది.

8) ________________ కలిసి ఆడుకొంటున్నారు.



**భాషాకార్యకలాపాలు / ప్రాజెక్టు పని**

- సృష్టిలో తీయనిది స్నేహమే! స్నేహం యొక్క గొప్పదనాన్ని తెలిపే పాటనుగాని 'లేదా' కథనుగాని సేకరించి రాయండి. దాన్ని ప్రదర్శించండి.

## నేనివి చేయగలనా?

| | | |
|---|---|---|
| 1) | బాల్యమిత్రుల కథను సొంతమాటల్లో చెప్పగలను. | ఔను / కాదు |
| 2) | కథను ధారాళంగా, తప్పులేకుండా చదవగలను. ప్రశ్నలకు సమాధానాలు రాయగలను | ఔను / కాదు |
| 3) | బాల్యమిత్రుల కథను సొంతమాటల్లో రాయగలను. | ఔను / కాదు |
| 4) | కథలో సూచించిన సన్నివేశానికి సంభాషణ రాసుకొని, నాటకీకరణ చేయగలను. | ఔను / కాదు |




మంచి మిత్రుడు మనలను చెడుపనుల నుండి తప్పిస్తాడు. మంచి చేయడాన్ని ప్రోత్సహిస్తాడు. మన రహస్యాలను దాచిపెడతాడు. దారిద్ర్యంలో సహాయం చేసి ఆదుకొంటాడు. - భర్తృహరి నీతి



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

# 3. సూక్తిసుధ

– శతక కవులు

కింది బొమ్మను చూడండి




**ప్రశ్నలు**

1. బొమ్మలో ఎవరెవరున్నారు?
2. ఉపాధ్యాయిని ఏం చెపుతుండవచ్చు? ఊహించండి.
3. మీకు తెలిసిన సూక్తులు చెప్పండి.
4. ఇట్లాంటి మరికొన్ని మంచి మాటలను పాఠం ద్వారా తెలుసుకొందాం!

**పాఠం ఉద్దేశం**

శతకాలు నైతిక విలువలను పెంపొందింప చేస్తాయి. సమాజ నడవడికను, లోకం పోకడలను తెలుపుతాయి. శతక పద్యాలలోని నైతిక విలువలను తెలుపుతూ విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దడమే ఈ పాఠం ఉద్దేశం.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

## పాఠ్యభాగ వివరాలు

ఈ పాఠం 'శతక' ప్రక్రియకు చెందినది. 'శతకం' అంటే నూరు లేదా నూటికి పైగా ఉండే పద్యాల సంకలనం. చాలవరకు శతకాల్లోని పద్యాలకు 'మకుటాలు' ఉంటాయి. ఈ పాఠంలోని పద్యాలు సుమతి, వేమన, ఆత్మబోధ శతకం, విరించి సూక్తులు అనే శతకాలలోనివి.

## కవి పరిచయం



13వ శతాబ్దం

ఈ పాఠంలోని 1, 2 పద్యాలు సుమతి శతకంలోనివి. వీటిని రాసింది బద్దెన. ఈయన వేములవాడను పాలించిన చాళుక్యరాజైన భద్రభూపాలునిగా ప్రసిద్ధుడు. ఈయన సుమతి శతకంతోపాటు 'నీతి శాస్త్రముక్తావళి' అనే గ్రంథాన్నీ రాశాడు.



17వ శతాబ్దం

ఈ పాఠంలోని 3, 4 పద్యాలు వేమన శతకంలోనివి. వీటిని రాసింది వేమన. ప్రజాకవిగా ప్రసిద్ధుడైన వేమన కడప ప్రాంతానికి చెందినవాడు. ఈయన రాసిన పద్యాలు ప్రజల నోట తరుచుగా వినిపిస్తుంటాయి.



1906-2004

ఈ పాఠంలోని ఐదో పద్యం ఆత్మబోధ శతకంలోనిది. ఈ శతకాన్ని రాసింది గంగా రాజేశ్వరరావు. ఈయన పెద్దపల్లి జిల్లా 'మంథని' గ్రామంలో జన్మించాడు. 'కవిశేఖర' అనే బిరుదును పొందాడు. రుక్మిణీ కల్యాణం, పార్వతీ విజయం, పరీక్షిచ్చరితం, గంగా రూపకం మొదలగునవి ఈయన ఇతర రచనలు.



23-12-1931
18-11-2015

ఈ పాఠంలోని ఆరో పద్యం 'విరించి సూక్తులు' అనే శతకంలోనిది. దీనిని రాసింది సంపన్ముడుంబై రంగకృష్ణమాచార్యులు. ఈయన సంగారెడ్డి జిల్లాలో జన్మించాడు. గురుభక్తి, శ్రీ రంగనాథస్తవము, రంగనాథదండకము, విరించిసూక్తులు ఈయన రచనలు.

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

## విద్యార్థులకు సూచనలు

- పాఠంలోని బొమ్మను చూడండి. దాని గురించి మాట్లాడండి.
- మీ టీచర్ చెప్పే పద్యాలను శ్రద్ధగా వినండి. భావాన్ని తెలుసుకొండి. బొమ్మల ద్వారా తెలుసుకున్న విషయాలను పద్యభావాలతో పోల్చుకోండి.
- పాఠాన్ని చదువండి. ఇంతవరకు మీరు తెలుసుకొన్న విషయాలు పాఠంలో ఉన్నాయో లేవో చెప్పండి.
- పాఠం చదువండి. అర్థంకాని పదాల కింద గీత గీయండి.
- ఆ పదాలకు అర్థాలను పదపట్టిక / నిఘంటువు చూసి లేదా మీ టీచర్‌ను అడిగి తెలుసుకొండి.

### I



✿కం॥ తనవారు లేని చోటను
జనవించుక లేనిచోట జగడము చోటన్
అనుమానమైన చోటను
మనుజునకున్ నిలువఁదగదు మహిలో సుమతీ! 1

✿కం॥ తన కోపమె తన శత్రువు
తన శాంతమె తనకు రక్ష దయ చుట్టంబౌ
తన సంతోషమె స్వర్గము
తన దుఃఖమె నరకమండ్రు తథ్యము సుమతీ! 2



#### ఆలోచించండి – చెప్పండి

1. పద్యాలను చదువండి. వాటి భావం చెప్పండి.
2. కోపంవల్ల కలిగే నష్టాలేవి?
3. ఏయే సందర్భాలలో మీరు సంతోషంగా ఉంటారు?



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA



## II

✿ఆ॥వె॥ తల్లి దండ్రి మీద దయలేని పుత్రుండు
పుట్టనేమి? వాడు గిట్టనేమి?
పుట్టలోని చెదలు పుట్టదా? గిట్టదా?
విశ్వదాభిరామ వినురవేమ! 3



✿ఆ॥వె॥ అనగ ననగ రాగ మతిశయిల్లుచు నుండు
తినగ తినగ వేము తియ్యనుండు
సాధనమున పనులు సమకూరు ధరలోన
విశ్వదాభిరామ వినురవేమ! 4

### ఆలోచించండి - చెప్పండి

1. తల్లిదండ్రుల పట్ల మన ప్రవర్తన ఎలా ఉండాలి?
2. మీ అమ్మ నాన్నల సంతోషం కొరకు మీరేం చేస్తారు?
3. 'సాధనమున పనులు సమకూరు ధరలోన' అంటే ఏమిటి?



## III

✿ఆ॥వె॥ సత్యభాషణంబు సజ్జన సంగతి
సర్వజీవులందు సమత తనదు
గురువునందు భక్తి గూర్చుట గడులెస్స
ఆత్మబోధ వినుము అమృత గంగ 5



✿కం॥ జననియును జన్మభూమియు
ఘనతరమగు స్వర్గసీమ - కంటెను జగతిన్
కనుకనె జననిని భూమిని
ఘనముగ ప్రేమించ కాంక్ష - గలుఁగు విరించీ! 6

### ఆలోచించండి - చెప్పండి

1. పద్యాలు చదువండి. వాటి భావాలు చెప్పండి.
2. జన్మభూమిని ప్రేమించమని కవి ఎందుకన్నాడు?
3. మాతృదేశానికి సేవ చేసిన కొంతమంది పేర్లు చెప్పండి.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

## భావాలు

1. ఓ బుద్ధిమంతుడా! తనవారు లేని చోట, మాట చెల్లుబడి కాని చోట, తగవులాడుకునే చోట, అనుమానమున్న చోట మనిషి ఉండకూడదు.

2. ఓ బుద్ధిమంతుడా! తన కోపమే తనను శత్రువు వలె బాధిస్తుంది. తన శాంతమే తనను రక్షిస్తుంది. దయ చుట్టం వలె సాయపడుతుంది. తన సంతోషమే స్వర్గం వలె సుఖాన్నిస్తుంది. తన దుఃఖమే తనకు నరకమై బాధిస్తుంది. ఇది నిజం.

3. ఓ వేమనా! తల్లిదండ్రుల మీద ప్రేమలేని కొడుకు పుట్టినా ఒక్కటే, చచ్చినా ఒక్కటే. పుట్టలో చెదలు పుడతాయి. చనిపోతాయి. అట్లాగే తల్లిదండ్రుల మీద ప్రేమలేని కొడుకు కూడా చెదలుతో సమానం అని భావం.

4. ఓ వేమనా! రాగాన్ని పాడగా పాడగా అది వినడానికి ఇంపుగా ఉంటుంది. తింటూ తింటూ ఉంటే వేపాకు కూడా తియ్యగానే ఉంటుంది. అట్లాగే సాధన చేసిన కొద్దీ పనులు సులభతరం అవుతాయి.

5. ఓ అమృత గంగ! నా మనసులో మాటవిను. సత్యం పలుకడం, మంచి వారితో స్నేహం చేయడం, అన్ని ప్రాణులు సమానమే అని భావించడం, విద్య చెప్పే గురువుపై భక్తి కల్గి ఉండటం అనేవి చాలా గొప్ప విషయాలు, ఇవి ఎల్లప్పుడూ పాటించాల్సినవి.

6. ఓ విరించీ! కన్నతల్లి, జన్మభూమి స్వర్గం కంటే గొప్పనైనవి. కాబట్టి జన్మనిచ్చిన తల్లిని, నేలతల్లిని ఎక్కువగా ప్రేమించాలనే కోరిక కలిగి ఉండాలి.

# ఇవి చేయండి

## I వినడం - ఆలోచించి మాట్లాడడం

అ) శతక పద్యాలు అని వేటిని అంటారు? ఈ పద్యాలను మనం ఎందుకు నేర్చుకోవాలి?

ఆ) మీకు తెలిసిన పద్యాలను రాగంతో చదువండి. వాటి భావం చెప్పండి.

## II ధారాళంగా చదువడం - అర్థం చేసుకోవడం

**అ) కింది భావాలను తెలిపే పద్యపాదాలను పాఠంలో గుర్తించి రాయండి.**

1) తన శాంతమే తనను రక్షిస్తుంది.

______________________________

తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

2) తల్లిదండ్రుల మీద ప్రేమలేని కుమారుడు.

_______________________________

3) సాధన చేస్తూ ఉంటే పనులను సులభంగా చేయవచ్చు.

_______________________________

4) అన్ని జీవులను సమానంగా చూడాలి.

_______________________________

**ఆ) కింది పద్యాన్ని చదివి ఖాళీలు పూరించండి.**

ఉపకారికి నుపకారము
విపరీతము గాదు సేయ వివరింపంగా
అపకారికి నుపకారము
నెపమెన్నక సేయువాడు నేర్పరి సుమతీ!

1) ______________ కు ఉపకారం చేయడం విపరీతం కాదు.

2) అపకారం చేసిన వారికి కూడా ______________ చేయాలి.

3) ఈ పద్యానికి మకుటం ______________.

4) ఈ పద్యం ______________ శతకం లోనిది.

## III స్వీయరచన

**అ) కింది ప్రశ్నలకు ఐదేసి వాక్యాలలో జవాబులు రాయండి.**

1) మనిషి ఎలాంటి ప్రదేశాలలో ఉండకూడదు?

2) తల్లిదండ్రులు, పెద్దవారి పట్ల మన ప్రవర్తన ఏ విధంగా ఉండాలి?

3) "కన్నతల్లి, జన్మభూమి స్వర్గం కంటే గొప్పవి" అని కవి అన్నాడు కదా! దీనిని సమర్థిస్తూ రాయండి.

4) 'తన కోపమె తన శత్రువు' అని ఎందుకంటారు?

**ఆ) కింది ప్రశ్నకు పది వాక్యాలలో జవాబు రాయండి.**

1) శతక పద్యాలలోని గొప్పదనం ఏమిటి? వీటివల్ల గలిగే మేలు ఏమిటి?



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

## IV సృజనాత్మకత / ప్రశంస

అ) ఈ పాఠంలోని పద్యాల ఆధారంగా కొన్ని సూక్తులు తయారుచేయండి. వాటిని చార్టుపై రాసి ప్రదర్శించండి.

## V పదజాలం

**అ) ఒకే అర్థం వచ్చే పదాలను పర్యాయపదాలు అంటారు. కింది వాక్యాలలో ఒకే అర్థం వచ్చే పదాల కింద గీత గీయండి.**

1) జంతువుల పట్ల దయ కలిగి ఉండాలి. కరుణ చూపించడం మనిషి కర్తవ్యం.

2) నేను చెడ్డపని చేసినందుకు మా నానమ్మకు ఆగ్రహం వచ్చింది. కోపం ఆరోగ్యానికి మంచిది కాదని డాక్టరు చెప్పాడు.

3) భూమి మీద ఎన్నో జీవరాశులున్నాయి. నేలకు వృక్షాలు అందాన్నిస్తాయి.

4) స్నేహితులతో జగడము వద్దు. కొట్లాట స్నేహాన్ని చెడగొడుతుంది.

5) అనుమానం వచ్చినప్పుడు ఉపాధ్యాయుడిని అడిగితే సందేహం తీరుతుంది.

**ఆ) కింది వాక్యాల్లో గీత గీసిన పదాలకు అర్థాలు రాయండి.**

1) విదేశాలకు వెళ్ళిన రాజు మన దేశం గురించి <u>ఘనంగా</u> చెప్పాడు. ___________

2) లత సంగీతంలో <u>సాధన</u> చేసి, అనతి కాలంలోనే ప్రావీణ్యం సంపాదించింది. ___________

3) ఏ దేశానికి వెళ్ళినా మన <u>జన్మభూమిని</u> మరువరాదు. ___________

4) స్నేహితుల మధ్య <u>తగవు</u> మంచిది కాదు. ___________

5) మనకు జన్మనిచ్చిన <u>జననిని</u> దేవతగా భావించాలి. ___________

## VI వ్యాకరణాంశాలు

**అ) కింది ఖాళీలను సరైన 'కర్త' / 'క్రియ'లతో పూరించండి.**

**( భవ్యదివ్యలు, ఊగుతున్నారు, మీనా, అమ్మాయిలు, తొక్కుతున్నది )**

1) ________________ జామపండును తెంపింది.

2) ________________ సరుకులు కొనితెచ్చారు.

3) పిల్లలు ఉయ్యాలలో ________________.

4) ________________ పాలు తాగారు.

5) సన సైకిల్ ________________.



SCERT TELANGANA

## స్త్రీలింగ, పుంలింగ, నపుంసకలింగ పదాలు

★ **కింది పదాలు చదువండి.**

| | | | | |
|---|---|---|---|---|
| సుధీర్ | రవళి | అనిల్ | వనజ | డేవిడ్ |
| అహ్మద్ | అనిత | గోపి | పుస్తకం | శివ |
| కుక్క | పిల్లి | రహీమ్ | చెట్టు | లత |
| అమీనా | సంచి | పిట్ట | జబీనా | దర్వాజా |

పై పట్టికలోని పదాలను కింద సూచించిన విధంగా రాయండి.

| **మగవారిని తెలిపే పదాలు** | **ఆడవాళ్ళను తెలిపే పదాలు** | **మనుషులకు సంబంధించని పదాలు** |
|---|---|---|
| | | |

పదాలను వేరు వేరు చేసి రాశారు కదా! ఇక్కడ సుధీర్, అనిల్, డేవిడ్... మొదలైనవి మగవారిని తెలిపే పదాలు కదా! వీటినే **'పుంలింగ పదాలు'** అని అంటారు. అట్లే రవళి, అనిత, వనజ... మొదలైనవి ఆడవాళ్ళని తెలిపే పదాలు కదా! వీటినే **'స్త్రీ లింగపదాలు'** అని అంటారు. అట్లే మనుష్యులు కాకుండా ఇతర ప్రాణులు అంటే... కుక్క, పిల్లి, చెట్టు, చిలుక మొ॥వి; ఇంకా ప్రాణంలేని పుస్తకం, కుర్చీ, హైదరాబాదు మొ॥న వస్తువులను, ప్రదేశాలను సూచించే పదాలను **'నపుంసకలింగ పదాలు'** అంటారు.

**అ) మీకు తెలిసిన పుంలింగ, స్త్రీలింగ, నపుంసకలింగ పదాలను 10 చొప్పున రాయండి.**

పుంలింగ పదాలు : ______________________

______________________

స్త్రీ లింగ పదాలు : ______________________

______________________

నపుంసకలింగ పదాలు : ______________________

______________________



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA



## భాషాకార్యకలాపాలు / ప్రాజెక్టు పని

- ఏవైనా ఐదు శతకపద్యాలు చదువండి. భావాల ఆధారంగా నీతి వాక్యాలను పట్టికగా రాయండి.

## నేనివి చేయగలనా?

| | | |
|---|---|---|
| 1) | శతక పద్యాలను రాగయుక్తంగా పాడగలను. | ఔను / కాదు |
| 2) | భావాల ఆధారంగా పద్యపాదాలను గుర్తించగలను. | ఔను / కాదు |
| 3) | శతక కవుల వల్ల సమాజానికి కలిగే మేలు గురించి రాయగలను. | ఔను / కాదు |
| 4) | పాఠంలోని పద్యాల ఆధారంగా సూక్తులు రాయగలను. | ఔను / కాదు |




"నీతి, సద్గుణాలు వజ్రాలకన్నా విలువైనవి.
అవి మనిషికి సంతృప్తినిస్తాయి.
మనీషిగా తీర్చిదిద్దుతాయి."

## చదువండి — బద్దం ఎల్లారెడ్డి — తెలుసుకోండి

రాజన్న సిరిసిల్ల జిల్లా గాలిపల్లి గ్రామంలో 1906లో జన్మించిన బద్దం ఎల్లారెడ్డి నిజాంకు వ్యతిరేకంగా తెలంగాణా సాయుధ పోరాటంలో పాల్గొన్న ఎంతో మంది ధీరులకు స్ఫూర్తిప్రదాత. 1946 జూలై 4 నాడు దొడ్డి కొమురయ్య ఆత్మత్యాగంతో కమ్యూనిస్టుల తిరుగుబాటు మొదలైనా, అసలైన సాయుధ పోరాటం 1947 సెప్టెంబరు 11న ప్రారంభమయింది. ఆ సమయంలో తెలంగాణ కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఉన్న బద్దం ఎల్లారెడ్డి తన సహనేతలు రావి నారాయణ రెడ్డి, మగ్దూం మొహియుద్దీన్‌లతో కలిసి సాయుధ పోరాటానికి పిలుపునిచ్చాడు. తెలంగాణ సాయుధ పోరాటంలో చురుగ్గా పాల్గొంటూనే వందలాది సాయుధ దళాలను ఏర్పాటు చేశాడు. ఈయన ఎన్నో నిర్బంధాలు ఎదుర్కొన్నాడు. నిజాం ప్రభుత్వం ఈయనకు సంకెళ్ళు వేసి సిరిసిల్ల రోడ్లపై నడిపించింది. నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ సాయుధ పోరాటానికి మూలస్తంభం అయిన బద్దం ఎల్లారెడ్డి 1979లో మరణించాడు.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

# 4. చెరువు

కింది బొమ్మను చూడండి



**ప్రశ్నలు**

1. పై బొమ్మలో ఎవరెవరున్నారు?
2. వాళ్ళు ఎక్కడున్నారు? ఏం చేస్తున్నారు?
3. మీ ఊరిలో కూడా ఇట్లాంటి చెరువులున్నాయా?
4. చెరువులు లేకుంటే కలిగే నష్టాలు ఏమిటి?

**పాఠం ఉద్దేశం**

తెలంగాణ చెరువులకు పుట్టినిల్లు. చెరువుతోటే ఎంతోమంది జీవితాలు ముడిపడి ఉన్నాయి. 'చెరువు మనకు ఆదెరువు' అని తెలుపడం. లేఖా రూపాన్ని పరిచయం చేయడం పాఠం ఉద్దేశం.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

## పాఠ్యభాగ వివరాలు

ఈ పాఠం 'లేఖా రచన' ప్రక్రియకు చెందినది.

## విద్యార్థులకు సూచనలు

- పాఠంలోని బొమ్మను చూడండి. దాని గురించి మాట్లాడండి.
- లేఖలోని విషయాన్ని మీ టీచర్ ద్వారా తెలుసుకోండి.
- పాఠాన్ని చదువండి. ఇంతవరకు మీరు తెలుసుకొన్న విషయాలు పాఠంలో ఉన్నాయో లేవో చెప్పండి.
- పాఠం చదువండి. అర్థంకాని పదాల కింద గీత గీయండి.
- ఆ పదాలకు అర్థాలను పదపట్టిక / నిఘంటువు చూసి లేదా మీ టీచర్‌ను అడిగి తెలుసుకొండి.

## I

వేముల,

12-01-2016

ప్రియమైన అర్చనా!

బాగున్నావా, మేమంతా బాగున్నాం. మనం పలుకరించుకోక చాలాకాలమైంది. పరీక్షలు, సంక్రాంతి సెలవులు కావడంతో ఎవరి పనుల్లో వాళ్లం మునిగిపోయాం. ఈ సంక్రాంతి సెలవులు నాకు కొత్త పాఠాలను నేర్పాయి. జ్ఞానాన్ని తరగతిగదిలో మాత్రమే నేర్చుకోలేమని, బయటి ప్రపంచం ద్వారా, అనుభవం ద్వారా దీన్ని మరింతగా పొందవచ్చని అర్థమైంది. సెలవుల్లో మా పాఠశాల నుండి విజ్ఞాన విహార యాత్రకు వెళ్ళాం. నిన్న సాయంత్రమే తిరిగి వచ్చాం. ఆ విశేషాలన్నీ ఎప్పుడెప్పుడు నీకు చెపుదామా అన్న ఆత్రుత. రాత్రి నిద్ర కూడా సరిగ్గా పట్టలేదు. ఏ విషయమైనా ఆత్మీయులతో పంచుకొంటే కలిగే తృప్తే వేరు.


మా యాత్రలో భాగంగా భద్రాచలం, వరంగల్లు, రామప్ప, యాదగిరిగుట్ట మొదలైన ప్రాంతాలను చూడడం జరిగింది. ప్రకృతి అందాలను చూసి పరవశించిపోయాం. నది, చెరువు, దేవాలయాలు, అక్కడి శిల్ప సంపద, ప్రకృతి సౌందర్యం... ఇవన్నీ చూస్తుంటే కలిగిన అనుభూతిని చెప్పడానికి మాటలు సరిపోవేమో అనిపిస్తున్నది. అన్నింటినీ వివరిస్తూపోతే



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

పెద్ద పుస్తకమే అవుతుంది. కనుక వాటన్నింటిలో నన్ను బాగా ఆకట్టుకొన్న చెరువు గురించి మాత్రమే ఇప్పుడు చెప్పదలచుకొన్నాను. రామప్ప, లక్నవరం చెరువులను చూస్తే సముద్రం గుర్తుకువచ్చింది. మా ఊరి చెరువు మనసులో మెదిలింది. చెరువు గురించిన కొన్ని విషయాలను నీతో చెప్పాలని ఆరాటం కలిగింది.



చెరువుకు మన బతుకుకు ఎంతో దగ్గరి సంబంధం ఉంది. వాన నీటిని భద్రపరచుకొనే చోటు చెరువు. 'నీరే ప్రాణాధారం' అన్నారు. కదా! నీరు లేకుంటే నిత్యజీవితంలో ఒక్క అడుగుకూడా ముందుకుపడదు. మన ఆహారం పండాలన్నా, వండాలన్నా నీరు కావలసిందే. తాగడానికి ఇతర అవసరాలకు నీరు లేకుంటే నడవదు. ఇల్లు కట్టాలంటే నీటితోడు అవసరం. అంటే కూటికీ, గూటికీ నీరుండాల్సిందే. చెరువుంటే నీటికి కరువుండదు. ఊరిలోని బావులు, బోరుబావులు నీటితో కళకళలాడుతాయి. అన్ని వృత్తులు ఆటంకం లేకుండా సాగిపోవడానికి ఊతమిచ్చేది చెరువే. అందుకే చెరువు ఊరికి ఆదెరువు.

### ఆలోచించండి - చెప్పండి

1. తరగతి గది దాటి బయట ప్రపంచం ద్వారా మనం నేర్చుకోవలసిన విషయాలు ఏమిటి?
2. విజ్ఞాన విహార యాత్రలు అంటే ఏమిటి? మీరెప్పుడైనా వెళ్ళారా? వాటి గురించి చెప్పండి.
3. ప్రకృతి అందాలు అంటే ఏమిటి?

## II

మేతకు వెళుతున్న పశువులు చెరువులోని నీళ్ళుతాగి తృప్తిగా ముందుకు కదులుతాయి. ఆకాశం నుండి అవనిమీదకు దిగిన పక్షులు చెరువునీటితో దప్పికను తీర్చుకొంటాయి. చిత్రవిచిత్ర విన్యాసాలతో కదిలే చేపలు మన చూపులను పక్కకు కదలనివ్వవు. మేళతాళాలతో ఊరేగింపుగా తెచ్చిన వినాయకుని ప్రతిమను నిమజ్జనం చేసేది చెరువులోనే; రంగు రంగుల పూలతో ఆటపాటలతో ఆనందోత్సాహాలతో జరుపుకొనే 'బతుకమ్మ పండుగ'కు ముగింపు పలికేది చెరువే.

SCERT TELANGANA

అమ్మలక్కలందరూ వచ్చి భక్తి ప్రపత్తులతో బతుకమ్మలను చెరువులో వదలుతుంటే చూడటానికి రెండుకళ్ళూ చాలవు. ఇట్లా చెరువు మనుషులకే కాదు, పశుపక్ష్యాదులకూ ప్రాణబంధువు. అందుకే చెరువులేని ఊరు, పరువులేని బతుకు దండుగ.

నా ఇల్లు, నా పొలం అంటాం. కాని చెరువు మాటకొస్తే 'మన చెరువు' అంటాం. ఎంత ఆత్మీయత. ఇది అందరిసొత్తు. మనందరం బాగుండాలని కోరుకొంటుంది చెరువు. మరి చెరువు బాగుండాలని మనందరం కోరుకోవాలి కదా! ఇది కనీస కృతజ్ఞత.

ఇక మా ఊరి విషయానికొస్తే, మా ఊరిలో పెద్ద చెరువున్నది. ఇది ఎంత పెద్దదో అంత అందమైంది. చెరువుకట్టపై పశువులు వరుసగా పోతూ క్రమశిక్షణను నేర్పే ఆ దృశ్యం మనసును కట్టిపడేస్తుంది. ఒకవైపు స్వచ్ఛమైన నీళ్ళు, మరొకవైపు పచ్చటి పంట పొలాలు, మధ్యలో కట్టపై నడుస్తుంటే వీచే చల్లని గాలి మనసుకు గిలిగింతలు పెడుతుంది. అందుకే మా చెరువంటే నాకెంతో ఇష్టం. సమయం దొరికితే చాలు, చెరువుగట్టున కాలం గడపాలని అనిపిస్తుంది. అక్కడుంటే అమ్మ ఒడిలో ఉన్నట్టే అనిపిస్తుంది.

అయితే ఈ మధ్య మా ఊరివారందరూ మా చెరువు గురించి కొన్ని నిర్ణయాలు తీసుకొన్నారు. వ్యర్థ పదార్థాలతో చెరువును కలుషితం చేయొద్దని తీర్మానించారు. చెరువు నీటి సామర్థ్యం పెంచడానికి పూడిక తీయాలని, ఆ పనిలో అందరం భాగస్వాములం కావాలని నిశ్చయించారు. మన రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'మిషన్ కాకతీయ' కార్యక్రమంలో భాగంగా మా ఊరిలో పూడికతీత పనులు వేగంగా జరుగుతున్నాయి. సమాజం కొరకు పనిచేయడంలో ఎంతో సంతృప్తి! ఇది అనుభవించి తెలుసుకోవలసిందే.

ఈసారి కురిసే వానలకు మా చెరువు అలుగు పారాలని ఆశిస్తున్నా. కమలాలతో కనులపండుగ చేయాలని కోరుకొంటున్నా. మా చెరువు అందాలను చూడడానికి నీవు తప్పక రావాలి. మా చెరువు గట్టున మనం ఎన్నో ముచ్చటలను చెప్పుకోవాలి.

అక్కడి విశేషాలేమిటి? ముఖ్యంగా మీ ఊరు, లేదా చుట్టుపక్కల ఊళ్ళలోని చెరువుల విశేషాలు తెలుపుతూ ఉత్తరం రాస్తావు కదూ! నీ లేఖకై వేయి కళ్ళతో ఎదురుచూస్తుంటా. సెలవు.

చిరునామా

| | |
|---|---|
| అర్చన | చందన |
| 2-1-66, | వేముల, |
| వాటర్ ట్యాంక్ ప్రక్కన, | అడ్డాకుల (మం), |
| దేవరకొండ, | మహబూబ్‌నగర్ జిల్లా. |
| నల్లగొండ జిల్లా. | |

### ఆలోచించండి - చెప్పండి

1. చెరువు వలన కలిగే ప్రయోజనాలు ఏమిటి?
2. మీరు చూసిన చెరువు గురించి చెప్పండి.
3. చెరువులు ఏ విధంగా కాలుష్యమవుతున్నాయి? దీనిని నివారించుటకు ఏమి చేయాలి?



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

# ఇవి చేయండి

## I వినడం - ఆలోచించి మాట్లాడడం

అ) 'చెరువు మనకు ఆదెరువు' ఎందుకు? చెప్పండి.

ఆ) 'చెరువులను కాలుష్యం బారిన పడకుండా కాపాడడం మన బాధ్యత' దీనిని సమర్థిస్తూ మాట్లాడండి.

## II ధారాళంగా చదువడం - అర్థం చేసుకోవడం

**అ) పాఠం ఆధారంగా కింది ఖాళీలు పూరించండి.**

1) ఉత్తరం రాసినది ______________________.

2) ఉత్తరం రాసిన తేది ______________________.

3) ఉత్తరం రాసిన ఊరు ______________________.

4) చందన ______________________ కు ఉత్తరం రాసింది.

5) చందన స్నేహితురాలు ______________________ గ్రామంలో ఉంటుంది.

**ఆ) కింది పేరాను చదువండి. ప్రశ్నలకు జవాబులు రాయండి.**

మా యాత్రలో భాగంగా భద్రాచలం, వరంగల్లు, రామప్ప, యాదగిరిగుట్ట మొదలైన ప్రాంతాలను చూడడం జరిగింది. ప్రకృతి అందాలను చూసి పరవశించిపోయాం. నది, చెరువు, దేవాలయాలు, అక్కడి శిల్పసంపద, ప్రకృతి సౌందర్యం... ఇవన్నీ చూస్తుంటే కలిగిన అనుభూతిని చెప్పడానికి మాటలు సరిపోవేమో అనిపిస్తున్నది. అన్నింటినీ వివరిస్తూపోతే పెద్ద గ్రంథమే అవుతుంది. కనుక వాటన్నింటిలో నన్ను బాగా ఆకట్టుకొన్న చెరువు గురించి మాత్రమే ఇప్పుడు చెప్పదలచుకొన్నాను. రామప్ప, లక్నవరం చెరువులను చూస్తే సముద్రం గుర్తుకు వచ్చింది. మా ఊరి చెరువు మనసులో మెదిలింది.

1) యాత్రలో భాగంగా వేటిని చూశారు?

______________________________________________

2) వేటిని చూడడం వల్ల కలిగిన అనుభూతిని మాటల్లో చెప్పలేమనిపించింది?

______________________________________________

3) రామప్ప, లక్నవరం చెరువులను చూస్తే సముద్రం గుర్తుకు రావడానికి కారణం ఏమిటి?

______________________________________________

4) యాత్రకు వెళ్ళిన వారు దేనిని చూసి పరవశులయ్యారు?

______________________________________________



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

## III స్వీయరచన

**అ) కింది ప్రశ్నలకు ఐదేసి వాక్యాలలో జవాబులు రాయండి.**

1) 'నీరే ప్రాణాధారం' ఎందుకు? తెల్పండి.

2) 'చెరువు బాగుంటే ఊరు బాగుంటుంది?' దీనిని వివరిస్తూ మీ సొంతమాటల్లో రాయండి.

3) 'చెరువు లేని ఊరు, పరువులేని బతుకు దండుగ' – దీనిని సమర్థించండి.

**ఆ) కింది ప్రశ్నకు పది వాక్యాల్లో జవాబు రాయండి.**

1) 'చెరువు మనకు ఆదెరువు. దీనితోని ఎంతోమంది జీవితాలు ముడిపడి ఉన్నవి.' దీన్ని సమర్థిస్తూ రాయండి.

## IV సృజనాత్మకత / ప్రశంస


అ) అందమైన చెరువు ఎట్లా ఉంటుందో ఊహించండి. ఆ అందమైన చెరువు బొమ్మ గీయండి. రంగులు వేయండి. దాని గురించి 3, 4 వాక్యాలు రాయండి.

( లేదా )

ఆ) మిషన్ కాకతీయలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చెరువుల మరమ్మత్తులను చేపట్టింది. కాబట్టి మీ గ్రామంలోని లేదా మీకు తెలిసిన చెరువులో పూడిక తీసి బాగుపరచమని కోరుతూ మండల అభివృద్ధి అధికారి (MPDO)కి లేఖ రాయండి.

## V పదజాలం

**అ) చెరువుతో సంబంధంగల పదాలను రాయండి.**




మీరు రాసిన పదాల ఆధారంగా వాక్యాలు రాయండి.

SCERT TELANGANA

ఉదా: చెరువుకు తూము ఉంటుంది. తూము ద్వారా నీళ్ళను పంట పొలాలకు వదులుతారు.

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

**ఆ) కింది పదాలలో రెండేసి పదాలు ఉపయోగించి సొంతవాక్యాలు రాయండి.**

**చెరువు, అలుగు, పంట, ప్రాణాధారం, బతుకమ్మ, నిమజ్జనం, చేపలు, కప్పలు**

ఉదా: చెరువులో చేపలు పడుతున్నారు.

1) ______________________________

2) ______________________________

3) ______________________________

4) ______________________________

5) ______________________________

## VI వ్యాకరణాంశాలు

**అ) కింది పేరాను చదివి అందులో ఉన్న పుంలింగ, స్త్రీలింగ, నపుంసకలింగ పదాలను రాయండి.**

కమల, మాధవి, రాహుల్, అజయ్‌లు ఒకే వాడలో ఉంటారు. వాళ్ళంతా 5వ తరగతి చదువుతున్నారు. ఏ ఆట ఆడినా వీళ్ళంతా ఒకటే టీమ్. వీళ్ళతో పోటీపడే టీమ్‌లో సానియా, గీత, అర్జున్, సమీర్‌లు ఉంటారు. ఒకసారి వీళ్ళంతా కలిసి గ్రౌండ్‌లో ఆటలాడుకుంటున్నారు. ఆ ఆటలో గీత కింద పడి దెబ్బ తగిలించుకుంది. తమ టీమ్ కాకపోయినా కమల, మాధవిలు గీతను జాగ్రత్తగా డాక్టర్ దగ్గరికి తీసుకెళ్ళి కట్టుకట్టించారు. డాక్టరు మందులు ఇచ్చి వేసుకోమన్నాడు. గీతను అందరూ కలిసి ఇంటిదగ్గర చేర్చారు. అందరూ చాలా బాధపడసాగారు. అది చూసి గీతా వాళ్ళ నాన్న విశ్వనాథ్ ఆటల్లో 'ఇలాంటివి మామూలే. ఏం బాధపడొద్దు' అని వాళ్ళను సమాధానపరిచాడు.

పుంలింగ పదాలు : ______________________________

స్త్రీ లింగ పదాలు : ______________________________

నపుంసకలింగ పదాలు : ______________________________



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

★ **కింది వాక్యాలు చదువండి.**

1) రాజు మార్కెట్‌కు వెళ్ళాడు.

2) రాణి మార్కెట్‌కు వెళ్ళింది.

3) ఆటో మార్కెట్‌కు వెళ్ళింది.

పై మూడు వాక్యాల్లోని గీత గీసిన పదాలను పరిశీలించండి. రాజు, రాణి, ఆటోలు ఏ లింగ పదాలు? రాజు పుంలింగం, రాణి స్త్రీ లింగం, ఆటో నపుంసక లింగం. 'రాజు' అనే పుంలింగ పదానికి వెళ్లాడు. అనే క్రియ వచ్చింది. స్త్రీలింగ పదమైన రాణికి, నపుంసకలింగమైన ఆటోకు వెళ్ళింది అనే క్రియ వచ్చింది.

పుంలింగం – రాజు ⟶ వెళ్లాడు.

స్త్రీలింగం – రాణి ⟶ వెళ్ళింది.

నపుంసక లింగం – ఆటో ⟶ వెళ్ళింది.

దీని ప్రకారం పిల్లలూ మీకేమర్థమైంది? పులింగపదాలకు వచ్చే క్రియాపదాలకు చివర 'డు' వస్తుంది.

ఉదా: వచ్చాడు, పోయాడు, తిన్నాడు.....

స్త్రీలింగ, నపుంసకలింగ పదాలకు వచ్చే క్రియలకు చివర 'ది' వస్తుంది.

ఉదా: వచ్చింది, పోయింది, తిన్నది..... మొ॥వి

→ కర్త (స్త్రీ, పుంలింగ వచనాలు) బహువచనంలో ఉంటే క్రియా పదంలో వచ్చే మార్పు మీకు తెలుసు.

ఉదా: వచ్చారు, పోయారు, తిన్నారు... మొదలైనవి.

→ అయితే కర్త నపుంసకలింగానికి చెంది బహువచనంలో ఉంటే... వచ్చాయి, పోయాయి, తిన్నాయి...గా క్రియా రూపం మారుతుంది.

ఉదా: ఆవులు గడ్డి మేస్తున్నాయి.

**ఆ) కింది పదాల ఆధారంగా వాక్యాలు రాయండి.**

| | | |
|---|---|---|
| గౌతం | బడికి | వెళ్ళింది |
| మీనా | మార్కెటుకు | వెళ్ళాడు |
| అమ్మానాన్నలు | మేతకు | వెళ్ళాయి |
| ఆవు | రోడ్డుపై | వెళ్ళారు |
| మేకలు | | |
| లారీ | | |
| ఆటోలు | | |



SCERT TELANGANA



## భాషాకార్యకలాపాలు / ప్రాజెక్టు పని

- మన రాష్ట్రంలోని ప్రసిద్ధి పొందిన చెరువుల వివరాలు సేకరించండి. కింది పట్టికలో రాసి ప్రదర్శించండి.

| చెరువు పేరు | ఊరు, జిల్లా పేరు | ప్రత్యేకతలు |
|---|---|---|
| | | |

( లేదా )

- మన రాష్ట్రం చెరువులను బాగుచేయడానికి అమలుచేస్తున్న 'మిషన్ కాకతీయ' వివరాలను సేకరించి రాయండి.

## నేనివి చేయగలనా?

| | | |
|---|---|---|
| 1) | చెరువు మనకు ఆదెరువని దానిని కాపాడడం మన బాధ్యత అని మాట్లాడగలను. | ఔను / కాదు |
| 2) | పరిచిత అంశాన్ని అర్థం చేసుకొని జవాబులు రాయగలను. | ఔను / కాదు |
| 3) | చెరువు బాగుంటే ఊరు బాగుంటుందని వివరిస్తూ రాయగలను. | ఔను / కాదు |
| 4) | చెరువు పూడికతీత గురించి అధికారికి లేఖ రాయగలను. | ఔను / కాదు |




మాట పొదుపు చేస్తే నీకు మేలు కలుగుతుంది.

ధనం పొదుపు చేస్తే నీ కుటుంబానికి మేలు కలుగుతుంది.

జలం పొదుపు చేస్తే జగతికి మేలు కలుగుతుంది.

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

# 5. ఆడపిల్ల

– చక్రవర్తుల లక్ష్మీనరసమ్మ

కింది బొమ్మలను చూడండి



**ప్రశ్నలు**

1. పై బొమ్మలోని వాళ్ళను గుర్తించండి.
2. వాళ్ళు దేనికి ప్రసిద్ధి?
3. వీరి ద్వారా ఆడపిల్లలు పొందాల్సిన స్ఫూర్తి ఏమిటి?

**పాఠం ఉద్దేశం**

స్త్రీలను చిన్నచూపు చూడవద్దని వారిని గౌరవించాలని తెలియజెప్పడమే ఈ పాఠం ఉద్దేశం.

SCERT TELANGANA

## పాఠ్యభాగ వివరాలు

ఈ పాఠం 'వచనకవిత' ప్రక్రియకు చెందినది. చక్రవర్తుల లక్ష్మీనరసమ్మ రాసిన 'కావ్యగౌతమి' అనే పుస్తకం నుండి తీసుకోబడింది.

## కవయిత్రి పరిచయం



03-01-1939

చక్రవర్తుల లక్ష్మీనరసమ్మ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో జన్మించింది. నరసమాంబ, వీరరాఘవాచార్యులు ఈమె తల్లిదండ్రులు. 'అభినవమొల్ల' బిరుదముగల ఈమె రామదాసు (పద్యకావ్యం) స్వరార్చన, భద్రగిరి ప్రశస్తి, కావ్యగౌతమి మొ॥ గ్రంథాలు రాసింది.

## విద్యార్థులకు సూచనలు

- పాఠంలోని బొమ్మను చూడండి. దాని గురించి మాట్లాడండి.
- మీ టీచర్ చెప్పే కవితను శ్రద్ధగా వినండి. దాని సారాంశం గ్రహించండి.
- బొమ్మద్వార తెలుసుకొన్న విషయాలను మీ ఉపాధ్యాయుడు చెప్పిన సారాంశంతో పోల్చుకోండి.
- కవితను చదువండి. ఇప్పటివరకు మీరు తెలుసుకొన్న విషయాలు ఈ కవితలో ఉన్నాయో లేవో చెప్పండి.
- పాఠం చదువండి అర్థంకాని పదాలకింద గీత గీయండి. ఆ పదాలకు అర్థాలను పదపట్టిక, నిఘంటువు చూసి లేదా మీ టీచర్‌ను అడిగి తెలుసుకోండి.

SCERT TELANGANA




తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

## I

ఆడపిల్లంటే
అక్కడి పిల్లంటారెందుకు?
ఆడపిల్లంటే అక్కడి పిల్లకాదు
జీవితపు సానమీద - అరిగిపోతున్నా
పరిమళాలు వెదజల్లే మంచి గంధపుచెక్క
ఆడపిల్లంటే అక్కడి పిల్లకాదు
ఆడపిల్లంటే ఒక మహావృక్షం
అణువణువు అందరికోసం అర్పించుకునే త్యాగమూర్తి


**ఆలోచించండి - చెప్పండి**

1. అణువణువు అందరికోసం అర్పించుకునే త్యాగమూర్తి ఎవరు?
2. 'ఆడపిల్లంటే ఒక మహావృక్షం' అని ఎందుకన్నారు?
3. ఆడపిల్లను ఈ పంక్తుల్లో వేటితో పోల్చారు? ఎందుకు?



SCERT TELANGANA

## II



ఆడపిల్లంటే అనురాగదీపిక
అంధకారంలో వెలుగుల జాబిల్లి
ఆడపిల్లంటే ఏడు రంగుల హరివిల్లు
తల్లిగా చెల్లిగా ఇల్లాలుగా
ఏదుగడగా ఎన్నో ప్రేమలు పంచుతుంది
అన్ని రంగులకు మూలమైన
తెల్లదనం మనస్సులో నింపుతుంది

ఆడపిల్లంటే అగ్నిశిఖ
అవినీతిని కాలరాసే ఆదిశక్తి
ఆడపిల్లంటే అమృతభాండం
చేజార్చుకున్నావో అధోగతిపాలు
ఆడపిల్లంటే ఆరాధ్యదేవత!
ఆమెను పూజించు దేవతలు దిగివచ్చి దీవిస్తారు

### ఆలోచించండి - చెప్పండి

1. 'ఆడపిల్లను అనురాగదీపిక' అని ఎందుకన్నారు?
2. ఆడపిల్లను ఏడు రంగుల హరివిల్లుతో ఎందుకుపోల్చారు?
3. 'ఆడపిల్లలను పూజించాలి' ఎందుకు?

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

## భావాలు

ఆడపిల్లంటే పుట్టినింట్లో ఉండకుండా, ఎప్పటికైనా పరాయి ఇంటికి వెళ్లేది అనుకోకూడదు. ఆమె ఎన్ని బాధలకు లోనైనా సానమీద అరుగదీసిన గంధపు చెక్కలా తనలోని మంచితనపు సువాసనలను పంచుతుంది.

ఆడపిల్లంటే కేవలం పరాయింటికి వెళ్లేది కాదు, అక్కడికి వెళ్లినా కూడా ఆమె ఒక మహావృక్షంమే. వృక్షం తరతమ భేదం లేకుండా తనకంటూ ఏదీ చూసుకోకుండా ఇతరులకు నీడనిచ్చి, సేదదీర్చి సహాయం చేస్తుంది. ఆ విధంగానే ఆడపిల్ల తాను పుట్టినింటిని, మెట్టినింటిని అభివృద్ధి చేస్తూ తన జీవితాన్ని కుటుంబం కోసం త్యాగం చేసే త్యాగమూర్తి. చీకటిలో వెన్నెలలు విరజిమ్మే హాయినిచ్చే చంద్రుని వంటిది. ఆనందాన్ని పంచే ఏడురంగుల ఇంద్రధనుస్సు వంటిది. తల్లిగా చెల్లిగా ఇల్లాలుగా రక్షకురాలిగా ఉంటుంది. (ఏడుగడ అంటే గురువు, తల్లి, తండ్రి, పురుషుడు, విద్య, దైవం, దాత అని ఏడు రకాలు) స్వచ్ఛమైన మనస్సుతో ప్రేమను పంచుతుంది. ఆడపిల్లంటే ఒక మండుతున్న అగ్నిజ్వాల, చెడుని తొలగించే ఆదిశక్తి. ఆడపిల్లంటే అమృతభాండం (అమృతం - మరణం లేకుండా చేసేది) వంటిది. ఆమెను ఆదరిస్తే ఉత్తమస్థితులను పొందుతాం. లేదంటే పతనమౌతాం.

ఆమె గౌరవించదగింది. ఆమెను గౌరవిస్తే దేవతలు సంతోషపడి శుభాలు కలిగేటట్లు ఆశీర్వదిస్తారు.

# ఇవి చేయండి

## I వినడం - ఆలోచించి మాట్లాడడం

అ) 'ఆడపిల్లలకు చదువు అవసరం' - ఎందుకో చెప్పండి.

## II ధారాళంగా చదవడం - అర్థం చేసుకోవడం

**అ) పాఠంలో ఆడపిల్లను రకరకాల వాటితో పోల్చారు! వాటి ఆధారంగా జతపరచండి.**

| | | |
|---|---|---|
| 1) జీవితపు సాన | (          ) | అ) ఆరాధ్య దేవత |
| 2) అర్పణ | (          ) | ఆ) వెలుగుల జాబిల్లి |
| 3) అంధకారం | (          ) | ఇ) త్యాగమూర్తి |
| 4) ఆడపిల్ల | (          ) | ఈ) మంచిగంధపు చెక్క |



SCERT TELANGANA

ఆ) కింది వచన కవిత చదువండి. ప్రశ్నలకు సరైన జవాబులు రాయండి.

ఆమె

సహనానికి సహజత్వాన్ని అద్దిన శాంతమూర్తి

సహకారానికి పరాకాష్ఠగా నిల్చిన ధాత్రి.

ఆమె

అణువులా అణిగి ఉండే అణుశక్తి

బద్దలైందో ఆటంబాంబై విస్ఫోటనం చెందే ఆదిశక్తి.

ఆమె

ప్రేమను పంచితే కరిగిపోయే కర్పూరం

ద్వేషించావో నిన్ను నిలువునా చీల్చే త్రిశూలం

1) అణువులా అణిగి ఉండేది ఎవరు?

2) కర్పూరం యొక్క ప్రత్యేకత ఏమిటి?

3) ధాత్రి అంటే ఏమిటి?

4) పై కవితలో కవి స్త్రీని వేటితో పోల్చాడు?

## III స్వీయరచన

అ) కింది ప్రశ్నలకు ఐదేసి వాక్యాలలో జవాబులు రాయండి.

1) 'ఆడపిల్ల సానమీద అరుగదీసిన గంధపుచెక్కలా తాను కరిగిపోతూ కూడా ఇతరులకు సువాసనలు వెదజల్లే మంచిని పంచుతుంది" సమర్థిస్తూ రాయండి.

2) 'ఆడపిల్లంటే అక్కడి పిల్లకాదు' అని రచయిత్రి అనడంలో ఉద్దేశ్యం ఏమిటి?

3) 'త్యాగానికి ప్రతీక స్త్రీ' ఎట్లాగో తెలుపండి.

4) 'స్త్రీని తక్కువగా చూడకూడదు' ఎందుకో రాయండి.

ఆ) కింది ప్రశ్నకు పది వాక్యాల్లో జవాబు రాయండి.

1) పాఠం ఆధారంగా స్త్రీల గొప్పదనాన్ని వివరించండి.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

## IV సృజనాత్మకత / ప్రశంస

అ) 'స్త్రీల చదువు - సమాజానికి వెలుగు' అనే అంశంపై వ్యాసం రాయండి.

## V పదజాలం

**అ) కింది పదాల వరుసను చదువండి. వాటిలో వేరుగా ఉన్న పదాన్ని గుర్తించండి.**

| | | | | |
|---|---|---|---|---|
| 1) | అత్త | అక్క | వదిన | మిత్రుడు |
| 2) | నాన్న | చిన్నాన్న | సోదరి | పెద్దనాన్న |
| 3) | మహిళ | పురుషుడు | స్త్రీ | వనిత |
| 4) | తోబుట్టువు | అత్త | సోదరి | అక్క |

**ఆ) కింది ఇవ్వబడిన పదాలకు పట్టికలోని పదాల సహాయంతో పర్యాయపదాలు రాయండి.**

| | | | |
|---|---|---|---|
| సౌరభం | చీకటి | చందమామ | ఇంద్రచాపం |
| నిశీధి | సువాసన | వేల్పుదొరవిల్లు | హిమకరుడు |
| సుగంధం | చంద్రుడు | ఇంద్రధనుస్సు | తమస్సు |

1) పరిమళం = _________ _________ _________

2) అంధకారం = _________ _________ _________

3) జాబిల్లి = _________ _________ _________

4) హరివిల్లు = _________ _________ _________

## VI వ్యాకరణాంశాలు

**అ) గీతగీసిన పదాల ఆధారంగా సరైన క్రియా పదాలతో ఖాళీలను పూరించండి.**

1) <u>వికాస్</u> పుస్తకం ____________________

2) <u>పిల్లలు</u> ఆటలు ____________________

3) <u>కీర్తి</u> చెరువుకు ____________________

4) <u>జయవిజయలు</u> సినిమాకు ____________________



SCERT TELANGANA

5) కోతి కొమ్మను పట్టుకొని ______________________

6) కోతులు కొమ్మలను పట్టుకొని ______________________

## కర్త, కర్మ, క్రియ

★ **కింది వాక్యాలను పరిశీలించండి.**

1) రాజు చెట్టు ఎక్కాడు - మొదటి వాక్యం

2) రవి అన్నం తిన్నాడు - రెండో వాక్యం

3) రాహుల్ పాట పాడాడు - మూడో వాక్యం

పై వాక్యాల్లో పనులు చేసినవారు ఎవరు? రాజు, రవి, రాహుల్‌లు కదా! ఇట్లా పనులు చేసిన వారిని **'కర్త'**లు అంటారని మీకు తెలుసు.

ప్రతి వాక్యం చివర పనిని తెలిపే 'ఎక్కాడు, తిన్నాడు, పాడాడు' అనే పదాలు ఉన్నాయి. వీటిని **'క్రియలు'** అని అంటారు.

రాజు దేనిని ఎక్కాడు - చెట్టును

రవి ఏం తిన్నాడు - అన్నాన్ని

రాహుల్ ఏమి పాడాడు - పాటను

ఇక్కడ దేనిని, ఏం, ఏమి అనే ప్రశ్నలకు జవాబులుగా వచ్చిన... 'చెట్టు, అన్నం, పాట' మొదలైన పదాలను ఏమంటారో తెలుసా? వాటిని **'కర్మ'** పదాలు అంటారు. అంటే వాక్యములో కర్త, కర్మ, క్రియలు ఉంటాయి అని అర్థం.

| రాజు | చెట్టు | ఎక్కాడు |
|---|---|---|
| ↑ | ↑ | ↑ |
| కర్త | కర్మ | క్రియ |

గమనిక : అప్పుడప్పుడు కర్త గాని, క్రియ గాని లేని వాక్యాలు కూడా కనిపిస్తాయి.

ఆ) **5 వాక్యాలు రాయండి. ప్రతి వాక్యంలో కర్త, కర్మ, క్రియను గుర్తించి రాయండి.**

| ఉదా: | నేను | సినిమాను | చూసాను. |
|---|---|---|---|
| | కర్త | కర్మ | క్రియ |

| | | కర్త | కర్మ | క్రియ |
|---|---|---|---|---|
| 1) | ______________ | ______ | ______ | ______ |
| 2) | ______________ | ______ | ______ | ______ |
| 3) | ______________ | ______ | ______ | ______ |
| 4) | ______________ | ______ | ______ | ______ |
| 5) | ______________ | ______ | ______ | ______ |



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA



## భాషాకార్యకలాపాలు / ప్రాజెక్టు పని

- వివిధ రంగాలలో స్త్రీలు సాధించిన ప్రగతిని / ఆ స్త్రీల యొక్క చిత్రపటాలు / వారి జీవిత విశేషాలు సేకరించి తరగతి గదిలో ప్రదర్శించండి. వారి గురించి చర్చించండి.

## నేనివి చేయగలనా?

| | | |
|---|---|---|
| 1) | ఆడపిల్లలకు చదువు అవసరం అనే అంశాన్ని గురించి మాట్లాడగలను. | ఔను / కాదు |
| 2) | అపరిచిత కవితను చదివి ప్రశ్నలకు జవాబులు రాయగలను. | ఔను / కాదు |
| 3) | స్త్రీల గొప్పదనాన్ని గూర్చి వివరించి రాయగలను. | ఔను / కాదు |
| 4) | 'స్త్రీల చదువు-సమాజానికి వెలుగు' అనే అంశంపై వ్యాసం రాయగలను. | ఔను / కాదు |

## సూక్తి

'యత్ర నార్యస్తు పూజ్యంతే
రమంతే తత్ర దేవతాః'
(ఎక్కడ స్త్రీలు పూజింపబడుతారో అక్కడ
దేవతలు ఆనందంగా ఉంటారు.)

## చదువండి — కె.వి.రంగారెడ్డి — తెలుసుకోండి



1890 డిసెంబర్ 12 రోజున రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలంలోని పెద్ద మంగళారం గ్రామంలో జన్మించిన కె.వి.రంగారెడ్డి నిరంతర చైతన్యశీలి, మేధావి. ఈయన రజాకార్లకు వ్యతిరేకంగా సాయుధ పోరాటంలో పాల్గొన్నాడు. హైదరాబాద్ రాజ్యాన్ని స్వతంత్ర భారతదేశంలో కలుపడానికి ఎనలేని కృషి చేశాడు. హైదరాబాద్ సిద్దియంబర్ బజార్‌లో ఈయన ఉపన్యాసమిస్తూ 'బానిసగా బతకడం కంటే చచ్చిపోవడం మేలు' అని ఇచ్చిన నినాదం చాలా మందికి ప్రేరణను కలిగించింది. స్వాతంత్ర్యానంతరం ఆంధ్రులతో జరిగిన 'పెద్ద మనుషుల ఒప్పందం'లో సభ్యుడిగా ఉన్నాడు. 1959లో నీలం సంజీవరెడ్డి మంత్రివర్గంలో ఉపముఖ్యమంత్రిగా పనిచేసాడు. ఎ.వి.కాలేజిని స్థాపించాడు. ఐ.ఎస్.సదన్ స్థాపించడంలో ఎంతో కృషిచేశాడు. ఈయన 1970 జూలై 24 రోజున మరణించాడు.

1978 ఆగస్ట్ 15న హైదరాబాద్‌ను విభజించి ఈయన పేరుమీద కె.వి.రంగారెడ్డి జిల్లా ఏర్పాటుచేశారు.




తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

# 6. వరహాల వాన

కింది బొమ్మను చూడండి




**ప్రశ్నలు**

1. బొమ్మలో ఎవరెవరున్నారు?
2. పెద్దపులి దగ్గర ఏమున్నది?
3. పెద్దపులి దగ్గర ఉన్న బంగారు కడియాన్ని చూసి బాటసారి ఏమనుకుంటున్నాడు?
4. బంగారు కడియం కోసం వెళ్తే ఏం జరుగుతుంది? దీన్నిబట్టి మీరేంగ్రహించారు?

**పాఠం ఉద్దేశం**

దురాశ ఎప్పటికీ మంచిది కాదు. అది దుఃఖానికి మూలమని తెలియజెప్పడమే ఈ పాఠం ఉద్దేశం



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

## పాఠ్యభాగ వివరాలు

ఈ పాఠం 'సంభాషణ' ప్రక్రియకు చెందినది. ఏదైనా ఒక విషయం గురించి ఒకరి కంటే ఎక్కువ పాత్రలు మాట్లాడుకుంటే అది సంభాషణ అవుతుంది.

## విద్యార్థులకు సూచనలు

- పాఠంలోని బొమ్మను చూడండి. దాని గురించి మాట్లాడండి.
- మీ టీచర్ చెప్పే కథ వినండి. బొమ్మల ద్వారా తెలుసుకొన్న విషయాలను కథతో పోల్చుకోండి.
- పాఠాన్ని చదువండి. ఇంత వరకు మీరు తెలుసుకొన్న విషయాలు పాఠంలో ఉన్నాయో లేవో చెప్పండి.
- పాఠం చదువండి. అర్థంకాని పదాల కింద గీత గీయండి.
- ఆ పదాలకు అర్థాలను పదపట్టిక / నిఘంటువు చూసి లేదా మీ టీచర్‌ను అడిగి తెలుసుకొండి.

### I

తాత : సిద్దూ వీళ్ళంతా ఎక్కడికెళ్తున్నారు?

సిద్ధు : తాతా! మన ఊరికి ఒక సాధువు వచ్చాడట. అతను చాలా మహిమలు గలవాడట. అతన్ని చూడటానికి వెళ్తున్నారు.

తాత : అయితే మనమూ వెళ్దామా?

సిద్ధు : వెళ్దాం... వెళ్దాం...

xxx

జనం : దండాలు సామీ!

సాధువు : ఆc దండాలు. మీకేంకావాలి?

జనం : మీరు చాలా మహిమలుగలవారని విన్నాం.

రాజన్న : మమ్ములను ధనవంతులను చెయ్యండి సామీ!

సాధువు : ఎందుకు?




SCERT TELANGANA

| | | |
|---|---|---|
| రంగన్న | : | 'డబ్బుకు లోకం దాసోహం' అంటారు కదా! |
| సాయన్న | : | 'ధనముంటే కొండమీది కోతైనా దిగి వస్తుంది'. |
| జిలానీ | : | 'పైసామే పరమాత్మ హై' సాబ్. |
| లలిత | : | "ధనం మూలం మిదం జగత్" కదా! స్వామి. |
| తాత | : | సామీ! మాకు ధనం వద్దు. చాలా కాలం నుంచి వానల్లేవ్. పంటల్లేక ఆకలితో మాడుతున్నాం. కనుక వానలు కురిపించండి. |
| జనం | : | తాతా నువ్వాగు. మాకు వానలొద్దు. ధనమే కావాలి. |
| సాధువు | : | మీకు వానలు కావాలో – ధనం కావాలో ఆలోచించుకోండి. |
| జనం | : | మాకు ధనమే కావాలి. ధనమే కావాలి. |
| తాత | : | సామీ! నీటికంటే విలువైంది లేదు. నీళ్ళుంటే ధనం సంపాదించుకోవచ్చు. వానలు కురిపించండి. |
| జనం | : | నువ్వు మాట్లాడకు. మాకు ధనమే కావాలి. |
| సాధువు | : | అంతేనంటారా? |
| జనం | : | అంతే... అంతే... |
| సాధువు | : | తథాస్తు. రేపు ఉదయం బంగారు వరహాలవాన కురుస్తుంది. వెళ్ళండి. |
| భర్త | : | వరహాలవాన పడ్తుందంటావా? |
| భార్య | : | అనుమానమే వద్దు. ఆ స్వామిజీ చాలా మహిమలున్నవాడు. తప్పకుండా పడుతూంది. |
| భర్త | : | అంతేనంటావా? |
| భర్త | : | అంతే... తొందరగా పడుకుందాం. ఉదయం తొందరగా లేవాలి కదా! |

### ఆలోచించండి – చెప్పండి

1. 'డబ్బుకు లోకం దాసోహం' అంటే మీకేమర్థమయ్యింది?
2. అందరూ ధనం కావాలని కోరుకుంటే తాత మాత్రం వానలు కురిపించుమని ఎందుకు కోరుకున్నాడు?
3. మహిమలు గల సాధువు మీకు కన్పిస్తే మీరేమి కోరుకుంటారు?





తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

## II

పిల్లలు : వానమ్మ వాన – బంగారు వాన
భలే భలే వాన – వరహాల వాన

భార్య : వామ్మో! ఎంత బంగారం. ఎంత బంగారం.

భర్త : పిల్లలూ! ఇట్లా రండి. బిందెల్లోని చెంబుల్లోని నీళ్ళు పారబోసి వరహాలతో నింపండి.

భార్య : ఇంక మనకు కరువే లేదు. కావల్సినవన్నీ కొనుక్కోవచ్చు.

భర్త : మాటలాపి గుమ్ములు, గరిసెలు, సంచుల్లోని ధాన్యం బయటపారబోసి అన్నిట్లో నింపండి. తరతరాలు తిన్నా తరగొద్దు.

భార్య : అబ్బ! నా కెంత సంతోషంగా ఉందో. ఎక్కడ చూసినా బంగారమే బంగారం.

భర్త : మన జాతకమే మారిపోతుంది. హాయిగా కాలుమీద కాలేసుకుని బ్రతకొచ్చు.

×××

రాజన్న : అబ్బబ్బ! ఈ వాన ఆగేటట్లు లేదు.

రంగన్న : గంట గంటకు ఎండ పెరుగుతోంది.

సాయన్న : ఈ వరహాలవానతో బావులు, చెరువులు, వీధులు అన్నీ నిండిపోతున్నాయి. తాగుదామంటే చుక్కనీరు లేదు. ఎట్లా బ్రతుకుతాం.

జిలానీ : అబ్ క్యా కరేంగే.... కైసే జియేంగే హమ్.

లలిత : గొంతు తడారిపోతుంది. నాలుక పిడుచకట్టుకుపోయింది.

జనం : తాతా! ఈ వరహాల వాన ఇట్లాగే కురిస్తే అందరం చస్తాం.



SCERT TELANGANA

తాత : అప్పుడు నేను వాన కురిపించమంటే మీరే వద్దంటిరి. తినటానికి తిండి, తాగటానికి నీళ్ళులేకపోయె. ఇప్పుడెట్లా! ఏం చేద్దాం.

జనం : అజ్ఞానులం. మీరే ఏదో ఒకటి చెయ్యాలి.

తాత : అందరం కలిసి స్వామీజీ దగ్గరకే వెళదాం. ఆయన తప్పకుండా మనకు సాయం చేస్తాడు.

×××

జనం : ఆరోజు బుద్ధి గడ్డితిని అత్యాశకు బోయి ధనం కావాలన్నాం. ఇంక ఈ వరహాల వానను ఆపండి స్వామి.

సాధువు : ఆ రోజు మీరే కావాలన్నారు.

జనం : ఆ రోజు వరహాలవాన వల్ల కలిగే అనర్థాన్ని తెలుసుకోలేకపోయాం. మమ్ములను మన్నించి, వానలు కురిపించండి. కష్టపడి పని చేస్తాం. పంటలు పండించుకుంటాం. సుఖంగా బతుకుతాం.

సాధువు : "దురాశ దుఃఖానికి మూలం". పనికిరాని కోరికలు కోరుకోవద్దు. వర్షాలు కురుస్తాయి. వెళ్ళండి.

జనం : దండాలు సామీ దండాలు! వస్తాం.

**ఆలోచించండి - చెప్పండి**

1. కాలుమీద కాలేసుకుని బ్రతకడమంటే ఏమిటి?
2. తాత మాటల్లో నిజముందని వాళ్ళెప్పుడు గ్రహించారు?
3. ఈ పాఠం ద్వారా మీరేమి గ్రహించారు?

# ఇవి చేయండి

## I వినడం - ఆలోచించి మాట్లాడడం

అ) 'కష్టపడి పనిచేయడంలో ఆనందం ఉంది' దీనిని సమర్థించండి.

## II ధారాళంగా చదువడం - అర్థం చేసుకోవడం

**అ) పాఠం చదువండి. పాఠంలో వచ్చిన సామెతలను రాయండి.**

1)

2)

3)

4)



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

ఆ) కింది పేరా చదువండి. ప్రశ్నలకు జవాబులు రాయండి.

ఒకసారి సాధువు జనంతో ఇలా అన్నాడు. మీ ఊరి చివర తవ్వండి. మీ తాతలు దాచిన బంగారం దొరుకుతుందన్నాడు. జనమంతా ఊరు చివర నేలనంతా తవ్వడం మొదలుపెట్టారు. కాని ఏమీ దొరకలేదు. సాధువు జనం తవ్విన చోట చూశాడు. ఇంకా తవ్వాలి అన్నాడు. జనం ఇంకా తవ్వారు. ఇంకా ఇంకా తవ్వారు. అప్పుడది చెరువులా తయారయింది. ఇక ఆపండి. బంగారం దొరికింది అన్నాడు సాధువు. జనం సాధువును వింతగా చూశారు. మీరు చెరువును తయారుచేశారు. చెరువు నీటితో బంగారంలాంటి పంట పండుతుంది అన్నాడు సాధువు.

1) సాధువు జనాన్ని ఏం చేయమన్నాడు?

______________________________

2) జనం నేలను తవ్వడం వల్ల ఏం ఏర్పడింది?

______________________________

3) సాధువును జనం వింతగా ఎందుకు చూశారు?

______________________________

4) చెరువును తవ్వించడానికి సాధువు జనానికి ఏమని చెప్పాడు?

______________________________

## III స్వీయరచన

అ) కింది ప్రశ్నలకు ఐదేసి వాక్యాలలో జవాబులు రాయండి.

1) 'ధనముంటే కొండమీద కోతైనా దిగి వస్తుంది' దీనిని బట్టి మీకేమర్థమయ్యిందో రాయండి.

2) అందరూ ధనం కావాలని కోరినా తాత మాత్రం వర్షం కావాలని ఎందుకు కోరాడు?

3) వరహాలవాన వల్ల జరిగిన అనర్థాన్ని రాయండి.

4) ఈ పాఠం వల్ల మీరేం గ్రహించారో రాయండి.

ఆ) కింది ప్రశ్నకు పది వాక్యాల్లో జవాబు రాయండి.

1) 'దురాశ దుఃఖానికి మూలం' ఎట్లాగో వివరించండి.

## IV సృజనాత్మకత / ప్రశంస

అ) వరహాల వాన పాఠాన్ని కథ రూపంలో చెప్పండి.

తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20



SCERT TELANGANA

## V పదజాలం

**అ) కింది వాక్యాలలో గీత గీసిన పదాలకు అర్థాన్ని రాయండి.**

1) ఎంతవారైనా ధనానికి దాసోహం కాక తప్పదు. ( )

ఎ) భయపడు బి) లొంగిపోవు సి) సిద్ధపడు డి) పారిపోవు

2) అజ్ఞాని ఎవరి మాట వినడు. ( )

ఎ) తెలివైనవాడు బి) ధనమున్నవాడు సి) బలమున్నవాడు డి) తెలివిలేనివాడు

3) ఇతరులకు సాయం చేయలేని జీవితం వ్యర్థం. ( )

ఎ) సహాయం బి) సంతోషం సి) అపాయం డి) న్యాయం

4) దురాశగలవారు ఎప్పటికీ నిజమైన ఆనందాన్ని పొందలేరు. ( )

ఎ) కోపం బి) ఆవేశం సి) అత్యాశ డి) నిరాశ

**ఆ) కింది పదాలను సొంతవాక్యాలలో ఉపయోగించి రాయండి.**

ఉదా: జాతకం : లాటరీ టిక్కెట్లతో ఎవరి జాతకం మారదు.

1) మూలం : ______

2) బుద్ధి : ______

3) సంతోషం : ______

4) బతుకు : ______

## VI వ్యాకరణాంశాలు

**అ) కింది పట్టిక ఆధారంగా వాక్యాలు తయారుచేయండి.**

| కర్త | కర్మ | క్రియ |
|---|---|---|
| రవి | నాట్యం | పడింది |
| ప్రజలు | ముగ్గులు | వెళ్ళారు |
| రజియా | తోటను | చూశాడు |
| పిల్లి | ఎలుకవెంట | పాడుచేశాయి |
| కోతులు | జాతరకు కలిసి | వేసింది |



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

## విభక్తి ప్రత్యయాలు

★ **కింది వాక్యాలను పరిశీలించండి.**

అ) పాలు, సేమ్యా తో పాయసం చేస్తారు. (తెలుగు)

దూద్ ఔర్ సేమ్యా సే ఖీర్ బనాతే. (ఉర్దూ)

ఆ) జయ కొరకు విజయ్ బొమ్మలు తెచ్చాడు. (తెలుగు)

జయా కే లియే విజయ్ ఖిలోనే లాయె. (ఉర్దూ)

ఇ) లలిత కు హరిత చాక్లెట్ ఇచ్చింది. (తెలుగు)

లలితా కో హరితానే చాక్లెట్ దియా. (ఉర్దూ)

పై వాక్యాలలో గీతగీసిన అక్షరాలను, పదాలను గమనించారు కదా! అవి లేకుంటే వాక్యాలు పూర్తి అర్థాన్ని ఇవ్వడం లేదు కదా! ఇట్లా **వాక్యంలో పదాల మధ్య సంబంధాన్ని కలిగించే పదాలను 'విభక్తి ప్రత్యయాలు' అని అంటారు.**

**ఆ) కింది వాక్యాలను చదువండి. విభక్తి ప్రత్యయాలు గుర్తించి, వాటి కింద గీత గీయండి.**

1) నిఖిల్ వాళ్ల పెద్దమ్మతో కలిసి ఊరికి వెళ్ళాడు.

2) కోడి కూతతో ప్రజలు మేల్కొంటారు.

3) మహిళలను పేరంటానికి పిలిచి తాంబూలాలను ఇస్తారు.

4) ముగ్గులలో గొబ్బిళ్ళు పెడుతారు.

5) గాడిద సింహం కోసం మాంసం తెచ్చింది.

6) సునీత రాధకు పుస్తకం ఇచ్చింది.

SCERT TELANGANA



## భాషాకార్యకలాపాలు / ప్రాజెక్టు పని

- వాన నీటి ఉపయోగాలను, సంరక్షణ విధానాలను తెలుసుకొని పట్టిక రూపంలో రాయండి.

| వాననీటి ఉపయోగాలు | వాన నీటి సంరక్షణ విధానాలు / పద్ధతులు |
|---|---|
| ఉదా : అడవుల పెంపకం | ఉదా : ఆనకట్టలు నిర్మించడం |
| | |
| | |
| | |

## నేనివి చేయగలనా?

| | | |
|---|---|---|
| 1) | కష్టపడి పనిచేయడంలో ఆనందం ఉన్నదని సమర్థిస్తూ మాట్లాడగలను. | ఔను / కాదు |
| 2) | పాఠంలోని సామెతలను, అపరిచిత పేరా చదివి ప్రశ్నలకు జవాబులు రాయగలను. | ఔను / కాదు |
| 3) | దురాశ దుఃఖానికి మూలమని వివరిస్తూ రాయగలను. | ఔను / కాదు |
| 4) | వరహాలవాన పాఠాన్ని 'కథ' రూపంలో రాయగలను. | ఔను / కాదు |




నీటిని రక్షించు.

ప్రకృతిని ప్రేమించు.

భవితకు భరోసాను కల్పించు.

## చదువండి — ఉప్పుల మల్సూర్ — తెలుసుకోండి



సూర్యాపేట జిల్లా మోతె మండలం సిరికొండ గ్రామంలో 1928లో జన్మించిన ఉప్పుల మల్సూర్ అతి సామాన్య జీవితం గడిపిన రాజకీయ నాయకుడు. నమ్మిన సిద్ధాంతాన్ని జీవితాంతం ఆచరించాడు. నిజాం సైన్యానికి వ్యతిరేకంగా జరిగిన తెలంగాణా సాయుధపోరాటంలో ఆయుధం చేతబూని ఉత్సాహంగా పాల్గొన్నాడు. స్వాతంత్ర్యానంతరం నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన మల్సూర్ తనకు నెలనెలా వచ్చే జీతాన్ని కూడా పార్టీకే ఇచ్చేవాడు. స్వయంగా తను చెప్పులు కుట్టగా వచ్చిన డబ్బులతోనే జీవితం గడిపేవాడు. మల్సూర్ భార్య కూడా కూలీపనికి వెళ్ళి భర్తకు చేదోడుగా ఉండేది. దళిత ఆణిముత్యంగా పేరుగాంచిన ఉప్పుల మల్సూర్ 1999 జనవరి 13న మరణించాడు. ఆయన మరణానంతరం వారి పిల్లలు తమ సొంత ఇంటిని మల్సూర్ జ్ఞాపకార్థం పాఠశాలకు ఇచ్చారు.




తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

# 7. సింహం - గాడిద

- ఉత్పల సత్యనారాయణాచార్య

కింది బొమ్మను చూడండి



ప్రశ్నలు

1. పై బొమ్మలో ఏమేమి ఉన్నాయి?
2. మొదటి బొమ్మను చూస్తే, మీకేమనిపిస్తుంది?
3. రెండవ బొమ్మను చూస్తే, మీకేమనిపిస్తుంది?
4. రెండు బొమ్మల ఆధారంగా మీరు ఏమి గ్రహించారు?

పాఠం ఉద్దేశం

దుష్టుడైన బలవంతునితో స్నేహం ప్రమాదకరమని, పనికిరాదని చెప్పటమే ఈ పాఠం ఉద్దేశం.




తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

## పాఠ్యభాగ వివరాలు

ఈ పాఠం 'గేయకథ' ప్రక్రియకు చెందినది. ఏదైనా కథను లయాత్మకమైన గేయరూపంలో చెప్తే అది గేయకథ అవుతుంది. ఈ గేయకథను ఉత్పల సత్యనారాయణాచార్య రాశాడు.

## కవి పరిచయం



04-07-1928

23-10-2007

ఉత్పల సత్యనారాయణాచార్య ఖమ్మం జిల్లా 'చింతకాని'లో జన్మించాడు. జాతీయోద్యమంలో పాల్గొన్నాడు. మాతృభూమి, జైహింద్, తెలుగుదేశం పత్రికల్లో పనిచేశాడు. జ్యోత్స్న, ఈ జంట నగరాలు హేమంత శిశిరాలు, స్వప్నాల దుప్పటి, ఉత్పలమాల మొదలైన రచనలు చేశాడు. రవీంద్రుని రచనలను అనువదించాడు.

ప్రస్తుత పాఠ్యభాగం బాలల అకాడమీ వారు ప్రచురించిన 'బడాయిమేక' అనే కథాగేయ సంకలనంలోనిది.

## విద్యార్థులకు సూచనలు

- పాఠంలోని బొమ్మను చూడండి. దాని గురించి మాట్లాడండి.
- మీ టీచర్ చెప్పే కథ వినండి. బొమ్మల ద్వారా తెలుసుకొన్న విషయాలను టీచర్ చెప్పిన కథతో పోల్చుకోండి.
- పాఠాన్ని చదువండి. ఇంత వరకు మీరు తెలుసుకొన్న విషయాలు పాఠంలో ఉన్నాయో లేవో చెప్పండి.
- పాఠం చదువండి. అర్థంకాని పదాల కింద గీత గీయండి.
- ఆ పదాలకు అర్థాలను పదపట్టిక / నిఘంటువు చూసి లేదా మీ టీచర్‌ను అడిగి తెలుసుకొండి.

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

## I

సింహముతో నొక గాడిద
స్నేహంబును గోరి వచ్చె
అందులకా సింహమెంతో
ఆదరమున ఒప్పుకొనెను

ఆహారము సేకరింప
అపుడా జంతువులు రెండు
ఒకరికొకరు సాయపడగ
ఒప్పందము చేసికొనెను

కావలసిన జంతువులను
గాడిద కొనిరావలయును
సింహమప్పుడవ్వానిని
సంహరించి పంచవలయు


**ఆలోచించండి - చెప్పండి**

1. గాడిదతో స్నేహాన్ని సింహం ఎందుకు ఒప్పుకుంది?
2. ఒప్పందం ఏఏ సందర్భాలలో చేసుకుంటారు?
3. గాడిద స్నేహాన్ని సింహం ఎట్లా ఉపయోగించుకున్నది?

## II

ఈ తీరుగ ఆ రెండును
ఇష్టమైన జంతువులను
పట్టి చంపి మాంసమంత
పదిలపరచె ఒక్కచోట

అంత కొంతసేపటిలో
ఆ సింహము మాంసమంత
మూడు భాగములుగ చేసి
గాడిదతో ఇట్టు లనెను



"మృగరాజును నేనగుటను
మేర తప్పకుండ నాకు
కానుకగా మొదటి పాలు
గౌరవించి ఒసగవలయు

నేను కూడ నీ తోడుగ
నిలిచియుండి వేటాడితి
కావున ఈ రెండవదియు
రావలయును నాకు సరిగ

మంచి చెడుగు లాకళించి
మారు మాట లాడకుండ
ఈ మూడవ పాలు కూడ
ఇచ్చి వేయ వలయు నాకు

నిజము చెప్ప చుంటి నిపుడు
నీ వింతట ఒప్పుకొనుము
లేకుండిన బ్రతుక వీవు
లేచి పొమ్ము ఎటకైనను"

అని సింహము బొబ్బరించి
ఆ గాడిద నంపివేసె
దుష్టుడైన బలవంతుని
తోడి చెలిమి కూడదు కద!

**ఆలోచించండి - చెప్పండి**

1. పదిలపరచడమంటే ఏమిటి?
2. మొదటి భాగం సింహానికే ఎందుకివ్వాలన్నది?

**III**

**ఆలోచించండి - చెప్పండి**

1. సింహం అన్ని భాగాలు తనవే అని చెప్పటం బట్టి మీకేమర్థమైంది?
2. దుష్టునితో చెలిమి చేస్తే ఏమౌతుంది?





తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

## గేయ సారాంశం

అనగనగా ఒక గాడిద ఉన్నది. అది సింహంతో స్నేహం చేయాలని వచ్చింది. సింహం సరే అన్నది. సంతోషంగా గాడిదతో స్నేహం చేసింది. ఒకరికొకరు సాయం చేసుకుంటూ ఆహారాన్ని సేకరించుకుందామని ఒప్పందం చేసుకున్నాయి.

జంతువులను గాడిద తీసుకువస్తే, సింహం వాటిని చంపుతుంది. ఆ జంతువుల మాంసమంతా ఒక దగ్గర భద్రపరిచాయి. సింహం మొత్తం మాంసాన్నంతా మూడు భాగాలు చేసి గాడిదతో ఇలా అన్నది.

“నేను అడవికి రాజును కావటం చేత మొదటి భాగాన్ని నాకు ఇవ్వాలి. నీ వెంట ఉండి వేటాడినందుకు రెండో భాగం కూడా నాకే ఇవ్వాలి. మంచి చెడులు ఆలోచించి ఎదురు మాట్లాడకుండా మూడో భాగం కూడా నాకే ఇవ్వాలి. నీవు ఇందుకు ఒప్పుకోకపోతే బతుకవు. ఎక్కడికైనా వెళ్ళిపో” అని సింహం గాడిదను బెదిరించి పంపివేసింది.

దుష్టుడైన బలవంతునితో స్నేహం ప్రమాదకరం అని తెలిసింది కదా! కావున దుష్టులతో స్నేహం చేయకూడదు.

# ఇవి చేయండి

## I వినడం - ఆలోచించి మాట్లాడడం

అ) ఈ గేయకథను అభినయంతో పాడండి.

ఆ) ఈ కథను సొంతమాటల్లో చెప్పండి.

## II ధారాళంగా చదువడం - అర్థం చేసుకోవడం

**అ) పాఠం చదువండి. కింది వాక్యాల భావానికి సరిపోయే గేయ పాదాలను పాఠంలో గుర్తించండి. రాయండి.**

1) మొదటి భాగం నాకు ఇవ్వాలి.

____________________

2) మాంసమంత ఒకచోట భద్రపరిచాయి.

____________________

3) సింహం గర్జించి గాడిదను వెళ్ళగొట్టింది.

____________________

4) మంచి చెడులను అర్థం చేసుకొని తిరిగి మాట్లాడకు.

____________________

తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20



SCERT TELANGANA

అ) కింది పేరా చదువండి. పేరా ఆధారంగా ఇచ్చిన వాక్యాలు తప్పు (✗), ఒప్పు (✓) లతో గుర్తించండి.

కాకి, తాబేలు మంచి స్నేహితులు. ఒక రోజు పులి చేతికి తాబేలు దొరికింది. అది చూసిన కాకి దుఃఖించింది. మిత్రుణ్ణి ఎలా కాపాడాలని బాగా ఆలోచించింది. పులి ఎంత ప్రయత్నించిన తాబేలు పెంకును కొరకలేకపోయింది. కాకి వెంటనే పులితో "ఓ పులి తాబేలును నీటిలో నానబెట్టు, అప్పుడు అది మెత్తబడుతుంది. హాయిగా తినవచ్చు" అంది. పులి వెంటనే చెరువులో నానబెట్టింది. తాబేలు తప్పించుకుంది. పులి తన తెలివి తక్కువతనానికి సిగ్గుపడింది. కాకి తన స్నేహితుణ్ణి రక్షించినందుకు సంతోషించింది.

1) తాబేలును నీటిలో నానబెడితే మెత్తబడుతుంది. ( )
2) తాబేలును కాపాడినందుకు కాకి సంతోషించింది. ( )
3) తాబేలు పులికి దొరికినందుకు కాకి దుఃఖించింది. ( )
4) కాకి, తాబేలు, పులి మంచి స్నేహితులు. ( )
5) కాకి తెలివైనది. పులి తెలివి తక్కువది. ( )
6) కాకి ఉపాయం చేత తాబేలును రక్షించింది. ( )

## III స్వీయరచన

అ) కింది ప్రశ్నలకు ఐదేసి వాక్యాల్లో జవాబులు రాయండి.

1) దుష్టుల స్వభావం ఎలా ఉంటుంది?
2) దుష్టుడైన వానితో స్నేహం ఎందుకు చేయరాదు?
3) 'సింహం - గాడిద' కథ ద్వారా మీరు ఏమి గ్రహించారు?
4) మీరు మీ స్నేహితులతో ఎలా ఉంటారో రాయండి.

ఆ) కింది ప్రశ్నకు పది వాక్యాలలో జవాబు రాయండి.

1) సింహం స్వభావం ఎటువంటిది? ఇలాంటి దానితో ఎందుకు స్నేహం చేయకూడదు?

## IV సృజనాత్మకత / ప్రశంస

అ) 'సింహం - గాడిద' గేయకథను సంభాషణ రూపంలో రాయండి.

## V పదజాలం

అ) కింది వాక్యాలల్లో గీత గీసిన పదాలకు అర్థాలు రాయండి. వాటితో సొంతవాక్యాలు రాయండి.

ఉదా: మంచి వారితో చెలిమి చేయాలి.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

చెలిమి = స్నేహం

కష్టసుఖాలలో స్నేహం తోడుంటుంది.

1) దుష్టునితో స్నేహం చేయరాదు.

2) సింహం గాడిదను సంహరిస్తానని బెదిరించింది.

3) వాస్తవం చెప్పిన వారిని అందరూ నమ్ముతారు.

4) మంచి చెడులను ఆకళింపు చేసుకోవాలి.

**ఆ) కింది వాక్యాల్లో ప్రకృతి, వికృతి పదాలున్నాయి. వాటిని గుర్తించి, పట్టికలో రాయండి.**

1) సింహం అడవికి రాజు. సింగం మాంసం తింటుంది.

2) మెకం అడవిలో ఉంటుంది. మృగం ఆహారం కోసం వేటాడుతుంది.

3) గౌరవం ఇవ్వనిదే గారవం లభించదు.

4) నిజం చెప్పటం గొప్ప విషయం. నిక్కమైన మాట మనిషి విలువ పెంచుతుంది.

| ప్రకృతి | వికృతి |
|---|---|
| | |
| | |
| | |
| | |

## VI వ్యాకరణాంశాలు

**అ) కింది ఖాళీలను సరైన క్రియాపదాలతో పూరించండి.**

1) వినోద్ పడవలో ఎక్కి నదిని ______________

2) జహంగీర్ తామరపూలను ______________

3) శాంతి తలదువ్వి బొట్టు ______________

4) గోవింద్ గోల్కొండకోట చూడటానికి ______________

5) అమల పుస్తకంలో ______________

SCERT TELANGANA

ఆ) ఏకవచనం, బహువచనం ఆధారంగా ఖాళీలను సరైన క్రియాపదాలతో పూరించండి.

1) సింహం అడవిలో నివసిస్తుంది.

సింహాలు అడవిలో ______________________.

2) బాలిక తోటలో పూలను ______________________.

బాలికలు తోటలో పూలను ఏరుతున్నారు.

3) నెమలి నాట్యం చేస్తున్నది.

నెమళ్ళు నాట్యం ______________________.

4) అమ్మానాన్నలు కొత్తబట్టలు తెచ్చారు.

అమ్మ కొత్త బట్టలు ______________________.

నాన్న కొత్త బట్టలు ______________________.



**భాషాకార్యకలాపాలు / ప్రాజెక్టు పని**

- మీ పాఠశాల గ్రంథాలయం కథల పుస్తకాలలో మిత్రులకు సాయం చేయాలని చెప్పే కథలను సేకరించి తరగతి గదిలో ప్రదర్శించండి.

## నేనివి చేయగలనా?

| | | |
|---|---|---|
| 1) | గేయకథను రాగంతో పాడగలను. కథను చెప్పగలను. | ఔను / కాదు |
| 2) | అపరిచిత పేరా ఆధారంగా తప్పు, ఒప్పులను గుర్తించగలను. | ఔను / కాదు |
| 3) | సింహం స్వభావం గురించి సొంత మాటల్లో రాయగలను. | ఔను / కాదు |
| 4) | పాఠాన్ని నాటకీకరణ చేయగలను. | ఔను / కాదు |




చెడ్డవారితో స్నేహం ప్రమాదకరం.

మంచివారితో స్నేహం మధురఫలం.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

# 8. రిక్షావాలా!

- పబ్బరాజు గోపాలరావు

కింది బొమ్మను చూడండి



## ప్రశ్నలు

1. పై బొమ్మలో ఎవరెవరు ఉన్నారు?
2. బంగారు గొడ్డలి ఎవరి వద్ద ఉన్నది? ఆమె ఏమంటున్నది?
3. పేదవాడు ఏమంటున్నాడు?
4. ఈ కథ ద్వారా మీరేం తెలుసుకొన్నారు?

## పాఠం ఉద్దేశం

జీవితంలో ఎన్ని కష్టనష్టాలు ఎదురైనా నీతినిజాయితీలను విడవకుండా జీవించాలని తెలియజేయటమే ఈ పాఠం ఉద్దేశం.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

## పాఠ్యభాగ వివరాలు

ఇది 'కథా ప్రక్రియ'కు చెందినది. పబ్బరాజు గోపాలరావు రాసిన ఈ కథ 'మెతుకు కథలు' అనే కథాసంకలనం నుండి తీసుకోబడింది.

## రచయిత పరిచయం



పబ్బరాజు గోపాలరావు 1928లో ఖమ్మం జిల్లా మామిళ్ళగూడెంలో జన్మించాడు. ఈయన రాసిన 'రిక్షావాలా కథ' 'లచ్చినవ్వింది' అనే కథా సంకలనంలోనిది. ఇది 1959లో ప్రచురితమైంది. ఖమ్మంలో 'ఖమ్మం మెట్టు మిత్రమండలి' అనే సాహిత్య సంస్థ ద్వారా అనేక సాహిత్య కార్యక్రమాల్లో పాల్గొన్నాడు.

## విద్యార్థులకు సూచనలు

- పాఠంలోని బొమ్మలను చూడండి. దాని గురించి మాట్లాడండి.
- మీ టీచర్ చెప్పే ఈ కథను వినండి. బొమ్మ ద్వారా తెలుసుకొన్న విషయాలను పాఠంతో పోల్చుకోండి.
- పాఠాన్ని చదువండి. ఇంతవరకు మీరు తెలుసుకొన్న విషయాలు పాఠంలో ఉన్నాయో లేదో చెప్పండి.
- పాఠం చదవండి. అర్థంకాని పదాల కింద గీత గీయండి.
- గీత గీసిన పదాలకు అర్థాలను పదపట్టిక / నిఘంటువు చూసి లేదా మీ టీచర్‌ను అడిగి తెలుసుకొండి.

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

## I

అవి జ్యేష్ఠమాసపు రోజులు. ఎండ విపరీతంగా ఉంది. ఎండతో పాటు వడగాడ్పు కూడా ప్రచండంగా వీస్తున్నది. శ్రమజీవులకు పనిచేయనిదే కడుపు నిండదు.

ఉదయం ఎనిమిది గంటలకు పట్టణం చివరన శిథిలావస్థలోనున్న పూరిగుడిసె నుండి తన జీవనోపాధియైన రిక్షాను తీసుకొని పట్టణప్రాంగణంలోకి బయలుదేరాడు రంగడు. రోజులాగే తను తిరుగుతున్న బజార్లు, చౌరస్తాలు, బస్సు స్టాండులు కలయతిరిగాడు. ఒక్క బాడుగా దొరికిన పాపానపోలేదు.


మధ్యాహ్నం పన్నెండు గంటలైంది. సూర్యుడు ఆకాశమధ్యానికి చేరుకొని ఎండను మరింత తీవ్రపరుస్తున్నాడు. వడగాడ్పు మరీ విజృంభించింది. ప్రొద్దుట నుండి రంగడు నోరు కదిపిన పాపాన పోలేదు. ఎండకు తోడు ఆకలి మంట కూడా ఆకాశాన్నంటుకొంటున్నది. తిన్నగా ఒక మూలాన రిక్షానాపి, నడివీధిలో నీటికుళాయి వద్దకు వెళ్ళి, పొట్టనిండా ఇన్ని నీళ్ళు త్రాగి, "తనలాంటి వాళ్ళకి పనిదొరకని రోజున అన్నానికి బదులు ఈ నీళ్ళే ఆహారం" అనుకుంటూ రిక్షా వద్దకు వచ్చి, రిక్షానీడన జాగిలపడి, ముప్ఫై సంవత్సరాలుగా, అంగుళం మేర జరగని, ఆశాజ్యోతి స్ఫురించని తన జీవితాన్ని గురించి ఆలోచిస్తున్నాడు. ఆకలిమూలంగా ప్రేవులు, 'గుర్రు, గుర్రు' మంటూ పిల్ల కూతలు కూస్తున్నై. 'అసలు శ్రమజీవుల జీవితమే సముద్రంలో బుడగలాంటిది. బుడగల్లాంటి శ్రామికుల్లో తనూ ఒకడు.'

రంగడిలా అనుకూంటుండగనే "ఒరేయ్ రిక్షా!... ఇలారా...! అన్న అధికారపూర్వక స్వరం స్ఫుటించింది.

రంగడు పోయే ప్రాణాలను ఎగతోడుకొని "వస్తున్నా బాబూ!" అంటూ ముందుకు పరుగెత్తాడు.

అపర విఘ్నేశ్వరుడిలా వున్న ఓ వ్యాపారి "చౌరస్తా కెళ్ళాలి బాడుగెంత?" అన్నాడు.

"ఇంత ఇవ్వమని అడుగుదామా! అక్కర్లేదని వెడతాడేమో! పొద్దుటి నుండి ఒక్క బాడుగేనా దొరకలేదు. ఇది కూడా చేజారిపోతుందేమోనని" 'తమదయ' అన్నాడు రంగడు.



SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

వ్యాపారి రిక్షా ఎక్కి కూర్చున్నాడు. రిక్షా శరవేగంతో ముందుకు పోతున్నది. మూడు నాలుగు ఫర్లాంగుల దూరం పోయే వరకు ఇలాంటి విఘ్నేశ్వరులను మోసి మోసి వృద్ధాప్యానికి వచ్చిన రిక్షా యిరుసు కాస్తా విరిగి నేలకూలింది.

అదృష్టవశాత్తూ వ్యాపారస్తునికి గాని, రంగడికిగాని గాయాలేమీ తగల్లేదు. కాని నడివీధిలో నలుగురి ఎదుటా క్రిందపడి భంగపడ్డందుకు వ్యాపారస్తుని అభిమానం హద్దులు దాటి, కోపోద్రిక్తుడై రంగడిమీద చేయి చేసుకున్నాడు. చొక్కా కూడా సరిగాలేని రంగడి వీపు మీద పాదరక్షతో నాలుగయిదు దెబ్బలు కొట్టినా కోపోపశమనం జరక్క, నోటికి వచ్చినట్లు తిట్టుకుంటూ వెళ్లిపోయాడు.

ప్రొద్దుటి నుంచి ఒక్క బాడుగ దొరక్క, తిండికిలేక, సాయంత్రం దొరికిన ఒక్క బాడుగ డబ్బులురాక, చావుదెబ్బలు తిన్నాడు. జీవనాధారమైన రిక్షా విరిగింది. సాయంత్రం ఆరుగంటల వరకల్లా రిక్షాతో సహా కిరాయి పైకం ఇవ్వకపోతే 'సేట్జీ' గుమాస్తాను ఇంటికి పంపుతాడు. తను సేట్జీకి ఇప్పుడేం సమాధానం చెపుతాడు?'

రంగడు తన దీనావస్థను పలు విధాలుగా ఊహించుకుంటూ ఇంటికి బయలుదేరాడు.

రంగడికి తల్లిదండ్రులు లేరు. ఒక్క చెల్లెలు మాత్రం ఉంది. అన్న రాకకు ఎదురుచూస్తున్న రామికి ఇంటి ముందర రిక్షా చప్పుడు కాగానే గుడిసె బయటకి వచ్చింది. విరిగిపోయి రిక్షాను లాక్కుంటూ, అతి దీనంగా, నీరసంగా సమీపిస్తున్న అన్నను చూడగానే ఏదో సంఘటన జరిగి ఉంటుందని అందుకే అంత నీరసంగా వస్తున్నాడనుకుంది.

రంగడు రిక్షానలా విడిచేసి, భారంగా గుడిసెలోకి ప్రవేశించి కుక్కిమంచంలో మేనువాల్చాడు.

"మంచి నీళ్ళివ్వనా అన్నా!" అంటూ రామి మందలించింది.

రంగడు సమాధానం ఇవ్వలేదు.

రామి తనలోతాను 'పేదాళ్ళకు రోజూ ఏదో ఒక కష్టాలు' అంటూ నిట్టూర్చింది.

రామి కనులనుండి రాలుతున్న అశ్రువుల్ని చూచి రంగడికి అంతలోనే భాతృప్రేమ పెల్లుబికింది.

"కన్నీరెందుకు చెల్లీ? మనబోటి వాండ్రకు బ్రతుకంతా ఇట్లాంటివి బోలుడు వస్తూంటాయి. గొప్పవాళ్ళంతా తినడానికి బ్రతుకుతుంటే, మనం బ్రతకడానికి తింటూంటాం. విచారపడి చేసేదేమిటి? నీతి – నిజాయితీ జీవితాలకి భవితవ్యం. ఎల్లకాలం కష్టాలు కాపురముండవు. కాని అనుకున్నంత త్వరలో మాత్రం పరిష్కారం కావు."

భవిష్యత్తులోని భయంకర దృశ్యం లోలోపల కనిపిస్తూన్నా అనుభవించక తప్పదని చెల్లెలిని ఎలాగో ఓదార్చాడు రంగడు.

**ఆలోచించండి - చెప్పండి**

1. ఎండాకాలం వాతావరణం ఎలా ఉంటుంది?
2. జీవనోపాధి అంటే ఏమిటి? దీనికోసం ఎవరెవరు ఏం చేస్తున్నారు?
3. రిక్షాకార్మికుల దీనావస్థలేమిటి? ఎలా ఉంటాయి?

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

## II


రాత్రి సుమారు పదిగంటలకు "ఓయ్ రంగన్నా! ఆరు గంటలకల్లా రిక్షా కిరాయి వప్పజెప్పాల్సిన వాడివి ఇంతవరకు రాకపోవడం మూలంగా సేట్‌జీ కోపగించి, నిన్నూ, రిక్షాను తీసుకురమ్మన్నాడు. పద... ఆలస్యం చేయకు" అన్న సేట్జీ గుమాస్తా కేక వినపడింది.

రంగడు ఉలిక్కిపడి లేచి, జరిగిన యావత్తు సంగతినీ, ఆ వచ్చిన వ్యక్తితో చెప్పి, ఉదయమే సేట్‌జీతో తప్పక మాట్లాడుతాను. ఈ రాత్రికి క్షమించమని బ్రతిమాలాడు.

గుమాస్తా సానుభూతిని ప్రకటిస్తూ "రంగా! సేటు విషయం నీకు తెలియంది కాదు. వాడంత కంకుష్టకుడు కాబట్టే అంతటి వాడయ్యాడు. ఇప్పుడు నిన్ను తీసికెళ్ళకపోతే నేటి నీ అవస్తే, రేపు నాకూ పడుతుంది" అన్నాడు.

తనకోసం, తోటివారిని కష్టాల్లో ఇరికించే మనస్తత్వం కాదు రంగడిది. అందుకే ఆ గుమాస్తా సహాయంతో విరిగిన బండిని తీసుకొని సేట్జీ ఇల్లు చేరుకున్నాడు.

రిక్షా ఇరగొట్టినందుకు యాభై రూపాయలు చెల్లించి, విడిపించుకుంటా"నన్నాడు రంగడు. సేట్జీ 'సరే' నంటూ గుడిసె గిర్వీ వ్రాయించుకొని అణాబిళ్ళ అంటించి, రంగడి సంతకం చేయించుకొని రిక్షాను బాగుచేయించి, యెప్పటిలాగే రోజు కిరాయికిచ్చాడు.



రంగడు బాకీ తీర్చాలనే పట్టుదలతో రాత్రింబవళ్ళు కష్టించడం ప్రారంభించాడు. కాని ఎంత కష్టించినా రిక్షా కిరాయిపోను చెల్లెలికీ, తనకీ పొట్టగడవడమే కష్టమయేది. అయినా పట్టుదల రంగడిలో వీసమెత్తయినా బీరుపోలేదు.

నెలరోజులు దాటాయి. రాత్రి పన్నెండు గంటలకు లేచి, రిక్షా తీసుకొని రైల్‌స్టేషన్‌కు బయలుదేరాడు. బండి వచ్చింది. ప్రయాణీకులంతా కలకలంతో బయటికి వస్తున్నారు. 'రిక్షా...! రిక్షా...! అంటూ ఓ మనిషిని సమీపించాడు రంగడు.

ఆ వ్యాపారస్తుడు రంగడి రిక్షా ఎక్కుతూ 'చౌరస్తాకు తీసికెళ్ళు' అన్నాడు.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

అతను చౌరస్తావద్ద దిగి రంగడిచేతిలో నాలుగణాల బిళ్ళపెట్టి వెళ్ళిపోయాడు.

రంగడు ఇంటికి చేరుకొని రిక్షా మూలకు చేరుస్తుండగా రిక్షాలోంచి ఒక బరువుగల సంచి క్రిందపడింది. "మిణుకు మిణుకు" మంటున్న దీపాన్ని పెద్దది చేసి, సంచిని చేతిలో పట్టుకొని లోనికెళ్ళి తెరచిచూచాడు. సంచినిండా ముత్యాలున్నాయి.

చౌరస్తాలో రిక్షాదిగి వెళ్ళిన వ్యక్తి ముత్యాల వర్తకుడనీ, అతనే సంచి మరిచిపోయి ఉంటాడనీ, రంగడు నిశ్చయించుకున్నాడు. తను ఇప్పుడు అక్కడికెళ్ళి, పాపమా వర్తకుడికి అందజేతామన్నా, ఇంతటి మహాపట్నంలో అతనెక్కడ? తనెక్కడ...? రోజులాగే రంగడు రిక్షాతీసుకొని, ఉదయం ఎనిమిది గంటలకు పత్రికా కార్యాలయానికి వెళ్ళి "ఎవరో ముత్యాల వ్యాపారి రాత్రి తన రిక్షాలో సంచీ మరిచిపోయాడనీ, ఆయన వచ్చి గుర్తులు చెబితే ఇవ్వగలననీ" ప్రకటన వేయించాడు. రిక్షావాని నిజాయితీకి పత్రికాధిపతులు అచ్చెరువు పడ్డారు.

ప్రకటన చూచుకొని వ్యాపారి సంతోషంతో రంగడి ఇంటికి వచ్చాడు. రంగడు జరిగిన సంగతి వ్యాపారికి చెప్పి, ముత్యాల సంచి చేతికందించాడు. సంచీ అందుకుంటూ, కృతజ్ఞతతో రంగడి ముఖాన్ని పరిశీలించి చూచాడు. "ఇంకెవరూ?... తనానాడు చేయి చేసుకున్న రిక్షావాడే" వ్యాపారస్తుడు సిగ్గుతో తలవంచుకున్నాడు. రంగడు కారణమడిగాడు.

వ్యాపారస్తుడు సంఘటనను వివరించి చేతులు పట్టుకొని క్షమాపణ వేడుకున్నాడు. వెంటనే జేబులోంచి వేయి రూపాయిల కట్టను తీసి రంగడికి ఇస్తూ తన వ్యాపారంలో భాగస్వామిగా చేర్చుకున్నాడు. రంగడు కృతజ్ఞతాసూచకంగా చేతులు మోడ్చి వ్యాపారస్తునికి నమస్కరించాడు.

ఇంటి గిర్వీ క్రింది చెల్లించవలసిన రూపాయలు వడ్డీతో సహా చెల్లిస్తూ ఇంటిని విడిపించుకున్నాడు. వెంటనే చెల్లెలికో సంబంధాన్ని కుదిర్చి పెళ్ళి వైభవంగా జరిపాడు. రంగడి జీవితరథం నవనవోన్మేషంతో కాంతిపుంజాలను విరజిమ్ముతూ సుఖమయమైన పథంలో ప్రయాణిస్తోంది. అందుకే నీతి, నిజాయితీ మనిషికి పెట్టని ఆభరణాలంటారు.

**ఆలోచించండి - చెప్పండి**

1. వ్యాపారస్తుడు ఎందుకు సిగ్గుపడ్డాడు?
2. పత్రికలవల్ల రంగనికి జరిగిన మేలేంటి?
3. రంగడి నిజాయితీ వల్ల అతనికి కలిగిన ప్రయోజనం ఏమిటి?

# ఇవి చేయండి

## I వినడం - ఆలోచించి మాట్లాడడం

అ) నిజాయితీ కలిగి ఉండడం అంటే ఏమిటి? కొన్ని ఉదాహరణలు చెప్పండి.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

## II ధారాళంగా చదువడం - అర్థం చేసుకోవడం

**అ) కింది అంశాలు పాఠంలో ఏ పేరాలో ఉన్నవో ఆ పేరా సంఖ్య పట్టికలో రాయండి.**

| అంశం | పేరా సంఖ్య |
|---|---|
| ఎండాకాలంలోని వాతావరణ వివరాలు | |
| వ్యాపారి రంగడిని కొట్టడం | |
| రంగడు తన చెల్లిని ఓదార్చడం | |
| రంగడు తన గుడిసెను కుదువ పెట్టడం | |
| వ్యాపారి రంగడికి కృతజ్ఞతలు చెప్పడం | |

**ఆ) పాఠం ఆధారంగా ఏం జరిగిందో ఖాళీల్లో రాయండి.**

1) రంగడు ఆకలి మంటను తీర్చుకోడానికి ________________.
2) రంగడు "తమ దయ" అనడానికి కారణం. ________________
3) రిక్షా ఇరుసు విరిగిపోవడానికి కారణం. ________________
4) రంగడిలో భాతృప్రేమ పెల్లుబుకడానికి కారణం. ________________
5) రంగడు తన పూరిగుడిసెను కుదువపెట్టడానికి కారణం. ________________
6) రంగడు వ్యాపారిపట్ల కృతజ్ఞత చూపడానికి కారణం. ________________

## III స్వీయరచన

**అ) కింది ప్రశ్నలకు ఐదేసి వాక్యాల్లో జవాబులు రాయండి.**

1) 'నీతి-నిజాయితీ మనిషికి పెట్టని ఆభరణాలు' ఎందుకు?
2) 'పేదోళ్ళకు రోజూ ఏదో ఒక కష్టాలు' అని రంగని చెల్లి ఎందుకు అనుకున్నది?
3) పాఠం ఆధారంగా రంగడి స్వభావం గురించి రాయండి.
4) 'గొప్ప వాళ్ళంతా తినటానికి బ్రతుకుతుంటే పేదవారు బ్రతకటానికి తింటారు.' దీని గురించి మీ అభిప్రాయం తెలుపండి.



SCERT TELANGANA

**ఆ) కింది ప్రశ్నలలో ఒక దానికి పది వాక్యాల్లో జవాబు రాయండి.**

1) రంగడి జీవితములో జరిగిన కష్టాలను వివరించి, వాటి నుండి అతను ఎలా బయటపడ్డాడో సొంతమాటల్లో రాయండి.

( లేదా )

'ఎన్ని కష్టాలు వచ్చినా, నీతి నిజాయితీని వదలకూడదు.' దీనిని సమర్థిస్తూ రాయండి.

## IV సృజనాత్మకత / ప్రశంస

అ) 'నీతి, నిజాయితీ వల్ల ఎవరైనా ఉన్నత స్థితికి చేరుకోవచ్చు' అనే భావం వచ్చేలా మీ సొంతమాటల్లో ఒక కథను రాయండి.

## V పదజాలం

**అ) కింది పదాలతో సొంతవాక్యాలు రాయండి.**

1) ప్రచండం : ______________________

2) అభిమానం : ______________________

3) పరిష్కారం : ______________________

4) వర్తకుడు : ______________________

**ఆ) కింది పట్టిక నుండి ప్రకృతి, వికృతులను వేరుచేసి రాయండి.**

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| రాత్రి | దీపం | సంతోషం | ముఖం | ఆశ్చర్యము | ఆహారం | సముద్రం | ఆశ |
| మొగము | అచ్చెరువు | ఓగిరం | రాతిరి | సంద్రం | దివ్వె | ఆస | సంతసం |

**ఇ) కింది పదాల గురించి ఒక్క వాక్యంలో వివరించండి.**

1) జీవనోపాధి : ______________________

2) పూరిగుడిసె : ______________________

3) శిథిలావస్థ : ______________________

4) కోపోపశమనం : ______________________

5) పొట్టగడవడం : ______________________

SCERT TELANGANA

ఈ) కింది పదాలు ఎవరికి / దేనికి సంబంధించినవి.

1) విపరీతమైన ఎండ : ____________________

2) శిథిలావస్థ : ____________________

3) విఘ్నేశ్వరుడిలా : ____________________

4) కంకుష్టకుడు : ____________________

5) వృద్ధాప్యం : ____________________

## VI వ్యాకరణాంశాలు

అ) కింది వాక్యాల్లోని కర్త, కర్మ, క్రియలను గుర్తించి పట్టికలో రాయండి.

1) రాజశేఖర్ కథను చదివాడు.

2) హసీనా వంట చేసింది.

3) షరీఫ్ కవితలు రాశాడు.

4) కరీం టోపీ కొన్నాడు.

5) వినీత్ సైకిల్ తొక్కాడు.

6) వినోద్ పండుగ జరుపుకొన్నాడు.

| కర్త | కర్మ | క్రియ |
|---|---|---|
| 1) | | |
| 2) | | |
| 3) | | |
| 4) | | |
| 5) | | |
| 6) | | |

SCERT TELANGANA

**ఆ) కింది వాక్యాల్లో లోపించిన విభక్తి ప్రత్యయాలను గుర్తించి రాయండి.**

**( కొరకు, లో, కు, వలన, కంటె, కై )**

1) సునీల్ పాటలు పాడటం ______________ నేర్పరి.

2) ఫాతిమా సన ______________ చిన్నది.

3) అనిత ______________ ఆకలి వేసింది.

4) గోపాల్ ______________ వాళ్ళ నాన్న బొమ్మలు తెచ్చాడు.

5) కుండ ______________ చల్లటి నీళ్ళున్నాయి.



**భాషాకార్యకలాపాలు / ప్రాజెక్టు పని**

- పేదవారి సహాయార్థం ప్రభుత్వం అమలు పరుస్తున్న పథకాల వివరాలను సేకరించి, నివేదిక తయారుచేయండి.

## నేనివి చేయగలనా?

| | | |
|---|---|---|
| 1) | నిజాయితి కలిగి ఉండడం గురించి ఉదాహరణతో మాట్లాడగలను. | ఔను / కాదు |
| 2) | పాఠంలో సూచించిన కీలకాంశాలు గుర్తించగలను. | ఔను / కాదు |
| 3) | ఎన్ని కష్టాలు వచ్చినా నీతినిజాయితీలను వదలకూడదు అనే అంశాన్ని గురించి సమర్థిస్తూ రాయగలను. | ఔను / కాదు |
| 4) | నీతినిజాయితీల ప్రాధాన్యతను వివరిస్తూ కథ రాయగలను. | ఔను / కాదు |




సత్ప్రవర్తన వల్లనే దుఃఖం నశిస్తుంది.

సుఖం వృద్ధి చెందుతుంది.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

# పదవిజ్ఞానం

## అర్థాలు

**అ**

అగ్నిశిఖ = నిప్పు, మంట
అజ్ఞాని = తెలివిలేనివాడు, తెలియనివాడు
అతి = ఎక్కువ
అతిశయము = ఆధిక్యము, ఎక్కువ
అంధకారం = చీకటి
అధోగతి = పతనంకావడం, తక్కువస్థితి
అనురాగం = ప్రేమ
అపహరించు = దొంగలించు
అర్పించుకోవడం = అప్పగించుకోవడం
అలుగు = చెరువు నిండినప్పుడు ఎక్కువైన నీళ్ళు బయటకు వెళ్ళే రాతికట్ట
అవని = భూమి
అశ్రువులు = కన్నీళ్ళు

**ఆ**

ఆకళించు = గ్రహించు
ఆచారము = సంప్రదాయం, ఆచరించేది
ఆత్మపరిశీలన = తనను తాను తెలుసుకొనుట
ఆత్రుత = కుతూహలం, తొందరపాటు
ఆదరము = గౌరవం
ఆదెరువు = ఆధారం
ఆభరణాలు = నగలు
ఆరాటం = తపన, తహతహ
ఆరాధ్యదేవత = పూజింపబడే దేవత

**ఇ**

ఇంచుక = కొద్దిగ
ఇల్లాలు = గృహిణి, భార్య

**ఉ**

ఉపదేశం = మంచిమాట
ఉపవాసం = ఆహారం తీసుకోకపోవడం
ఉపశమనం = ఊరట
ఉపాధి = ఉద్యోగం, వృత్తి

**ఊ**

ఊతం = పట్టు

**ఒ**

ఒప్పందం = అంగీకారం
ఒసగు = ఇచ్చు

**క**

కల్ల = అబద్ధం
కాంక్ష = కోరిక
కుశల ప్రశ్నలు = క్షేమసమాచారాలు
కూడదు = తగదు

**గ**

గత్యంతరం = వేరే దారి
గరిసె = ధాన్యం ఉంచే గది
గిట్టుట = చనిపోవుట
గిరవీ = తాకట్టు (అప్పు)
గిలిగింతలు = చక్కిలిగింత
గుమ్మి = ధాన్యం నిల్వచేసే గాదె
గూడు = గుడిసె, పక్షుల గృహం

**ఘ**

ఘనం = గొప్పది, గట్టిది



SCERT TELANGANA

** జ**

జ్ఞానం = తెలివి, వివేకం

**చ**

చెదుగు = చెడు

చెరుపు = కీడు, ఆపద

చెలిమి = స్నేహం

**జ**

జగడం = కొట్లాట, కలహం

జగతి = ప్రపంచం

జనని = తల్లి

జన్మభూమి = పుట్టిన ప్రదేశం

**త**

తథ్యము = సత్యము

త్యాగం = వదులుకోవడం

తీరు = విధం

తృణం = గడ్డి

తృప్తి = తనివి

**ద**

దయ = జాలి

దాసోహం = లొంగిపోవు, నేను దాసుడను

దురాశ = అత్యాశ

దృశ్యం = చూడదగినది, కనిపించేది

ద్వేషం = శత్రుత్వం

**న**

నమ్రత = విధేయత

నవోన్మేషం = కొత్త వికాసం

నిట్టూర్పు = దీర్ఘశ్వాస

నిమజ్జనం = అనుపుట, మునగడం

**ప**

పదిలం = జాగ్రత్త

పరవశం = మైమరపు, ఒళ్ళు తెలియకపోవడం

పరిమళం = సువాసన

పవిత్రం = పరిశుభ్రం

పైకం = డబ్బు

ప్రచండం = అత్యధికం

ప్రతీక = గుర్తు

ప్రవృత్తి = స్వభావం, నడవడిక

ప్రమిద = దీపం వెలిగించే పాత్ర

ప్రాంగణం = ఆవరణ

పాలు = భాగం

పునరుజ్జీవం = మళ్ళీ జన్మించుట

పునరుత్థానం = మళ్ళీలేవడం

**బ**

బాడుగ = కిరాయి

బొబ్బరించు = కేకపెట్టు, మొత్తుకోవడం

**భ**

భవితవ్యం = భవిష్యత్తు, జరగబోయేది

**మ**

మందలించు = పరామర్శించు

మనుజుడు = మనిషి

మహి = భూమి

మార్గం = దారి, తోవ

మాసం = నెల

మితిమీరి = ఎక్కువ, హద్దుదాటి

ముగింపు = చివర, సమాప్తం

మూలం = ఆధారం, చెట్టువేరు

మేర = హద్దు

మొరపెట్టుట = బాధను చెప్పుకోవడం

**వ**

వధ = చంపు

వర్తకుడు = వ్యాపారి

విజయం = గెలుపు

విపరీతం = ఎక్కువ, తారుమారు



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2019-20

SCERT TELANGANA

శ

శత్రువు = పగవాడు
శిఖరం = కొన

స

సత్కారం = సన్మానం
సందేశం = సమాచారం
సమత = సమానత్వం
సంబరం = సంతోషం, ఆనందం
సంహరించు = చంపు
స్వర్గసీమ = దేవలోకం
సాన = గంధం తీసే రాయి
సాయం = సహాయం
సామరస్యం = కలిసిమెలిసి
సామర్థ్యం = నేర్పు, యోగ్యత
సేకరించు = కూడబెట్టు
సౌందర్యం = అందం

హ

హిమశైలం = మంచుపర్వతం

## పర్యాయపదాలు

అంధకారం – చీకటి, నిశీథి, తమస్సు
ఆకాశం – అంబరం, గగనం, నింగి
ఆశ – కాంక్ష, కోరిక
ఇల్లాలు – పత్ని, భార్య, అర్థాంగి
కడుపు – పొట్ట, కుక్షి, ఉదరం
కష్టం – బాధ, తిప్పలు
కోపం – ఆగ్రహం, క్రోధం
గాడిద – ఖరము, గార్దభము
గురువు – ఉపాధ్యాయుడు, ఆచార్యుడు, అధ్యాపకుడు
గెలుపు – విజయం, జయం
జనం – ప్రజలు, లోకులు
నీరు – జలం, ఉదకం, సలిలం
పండితుడు – విద్వాంసుడు, బుధుడు
పండుగ – పర్వము, వేడుక
పతాకము – జండా, కేతనం
పుత్రుడు – కొడుకు, కుమారుడు, తనయుడు
పరిమళం – సుగంధం, సువాసన, సౌరభం
బంగారం – సువర్ణం, కనకం, హేమం
భవనం – ఇల్లు, గృహం, సదనం
మనుజుడు – మనుష్యుడు, మానవుడు, నరుడు
మహి – భూమి, ధరణి, ధర
మాత – అమ్మ, జనని, తల్లి
రాత్రి – నిశ, రేయి, రజని
రాజు – ప్రభువు, భూపాలుడు, నరపతి
దయ – కనికరం, కరుణ, కృప
శత్రువు – వైరి, అరి
సముద్రం – సాగరం, అబ్ధి, జలధి
సింహం – కేసరి, మృగరాజు
సేవకుడు – పరిచారకుడు, బంటు
స్నేహం – మైత్రి, నేస్తం, సోపతి
స్వర్గం – దివి, నాకం
హరివిల్లు – ఇంద్రధనుస్సు, సింగిడి

SCERT TELANGANA

## ప్రకృతి - వికృతి

అగ్ని - అగ్గి
ఆకాశం - ఆకసం
ఆశ - ఆస
ఆశ్చర్యము - అచ్చెరువు
ఆహారం - ఓగిరం
దీపం - దివ్వె
నీతి - నియతి
పక్షి - పక్కి
ప్రేమ - పేర్మి
భాండం - బాన
ముఖం - మొగము, మోము
మృగం - మెకం
యాత్ర - జాతర
రాత్రి - రాతిరి
శక్తి - సత్తి
శిఖ - సిగ
సంతోషం - సంతసం
సముద్రం - సంద్రం

## చదువండి జె.వి.నర్సింగ్‌రావు తెలుసుకొండి



న్యాయవాది, గాంధేయవాది, నిస్వార్థ సేవాపరాయణుడైన జె.వి.నరసింగరావు మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం ధర్మారావుపేటలో 1914 అక్టోబరు 14న జన్మించాడు. ప్రాథమిక, ఉన్నత విద్యలను అభ్యసించిన తరువాత ఎల్.ఎల్.బి. పట్టా పొంది న్యాయవాదిగా జీవితాన్ని ప్రారంభించాడు.

నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా నిజామాంధ్ర మహాసభ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నాడు. హైదరాబాదు రాష్ట్ర కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడిగా ఉన్నాడు. ఆంధ్ర - తెలంగాణ విలీన సమయంలో తెలంగాణ హక్కులను కాపాడడం కోసం జరిగిన 'పెద్దమనుషుల ఒప్పందం'పై సంతకాలు పెట్టిన తెలంగాణ ప్రముఖులలో ఈయన ఒకరు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ బోర్డు ఛైర్మన్‌గా పనిచేశాడు. అప్పటి ప్రభుత్వంలో విద్యుత్‌శాఖ, నీటిపారుదల శాఖ మంత్రిగా పనిచేశాడు. రాష్ట్రంలోని మారుమూల గ్రామాలకు విద్యుత్ సరఫరా చేయించాడు. విద్యుచ్ఛక్తి విలాసాల కోసం కాదని అది బతుకుదెరువుకోసమని, దానిని ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి ఉపయోగించాలని చెప్పాడు. వేలాది ఎకరాల బీడు భూములకు నీరు అందించాడు. అనేక ప్రాజెక్టుల నిర్మాణానికి కృషి చేశాడు. 1972లో రాష్ట్ర ఉపముఖ్యమంత్రిగా పనిచేశాడు.

అనేక విద్యా సంస్థలను నెలకొల్పి ప్రజలకు విద్యనందించిన విద్యాప్రదాత, మానవ సంబంధాలను మెరుగుపరచిన వ్యక్తి జె.వి.నరసింగరావు. ప్రజలందరిచేత ప్రేమగా, అభిమానంతో జె.వి.సాబ్‌గా పిలిపించుకొన్న జోగినపల్లి వెంకటనరసింగరావు 1972 సెప్టెంబరు 3న మరణించాడు. ఆయన శతజయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఆ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు జె.వి.సాబ్ చేసిన సేవలను కొనియాడారు. "తెలంగాణ ముద్దుబిడ్డ - జె.వి.నరసింగరావు' పుస్తకాన్ని ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. తెలంగాణ ప్రజానీకం చిరకాలం గుర్తుంచుకోవలసిన జనహృదయనేత జె.వి.నరసింగరావు.

SCERT TELANGANA